





# వెన్నెల - 5


# తెలుగు వాచకం


## పదో తరగతి

(ద్వితీయ భాష)

**Free**







రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ


SCERT TELANGANA

# విద్యార్థులకు సూచనలు

- ❋ విద్యార్థులారా! పదోతరగతి ద్వితీయభాష తెలుగువాచకంలో ఎనిమిది పాఠాలు, నాలుగు ఉపవాచక పాఠాలు ఉన్నాయి.
- ❋ ప్రతి పాఠం **'చదవండి – ఆలోచించి చెప్పండి'** లేదా **'బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి'** అనే అంశంతో మొదలవుతుంది. ఈ ప్రశ్నల ఆధారంగా తరగతి గదిలో చర్చించడంలో పాల్గొనాలి.
- ❋ పాఠ్యాంశ ఉద్దేశం, పాఠ్యభాగ వివరాలు, కవి పరిచయంలోని వివరాలు చదివి అర్థం చేసుకోవాలి.
- ❋ **'విద్యార్థులకు సూచనలు'** అనే గడిలోని అంశాలను చదువండి. వాటి ప్రకారం చేయాలి. అట్లాగే పదాలకు అర్థాలు పుస్తకం చివర ఉన్న పదవిజ్ఞానం / నిఘంటువును చూసి తెలుసుకొండి.
- ❋ మీ ఉపాధ్యాయులు పాఠంలోని విషయాన్ని మూడు లేదా నాలుగు రోజులు బోధిస్తారు. ఇందుకనుగుణంగా పాఠాన్ని విభజించి రోమన్ అంకెలలో (I, II, III) సూచించారు.
- ❋ పాఠం తరువాత **'ఇవిచేయండి'** అనే పేరుతో అభ్యాసాలున్నాయి. ఇవి **'అవగాహన – ప్రతిస్పందన', 'వ్యక్తీకరణ – సృజనాత్మకత', 'భాషాంశాలు', 'భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టుపని'** అనేపేరుతో ఉన్నాయి. వీటిలోని ప్రశ్నలకు సమాధానాలు మీరే సొంతంగా ఆలోచించి రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైళ్ళు, స్టడీమెటీరియళ్ళు, క్వశ్చన్ బ్యాంకులు, మీ స్నేహితుల నోటు బుక్కులలో చూసి రాయకూడదు.
- ❋ **'అవగాహన–ప్రతిస్పందన'**లోని అభ్యాసాలు మీలో మాట్లాడే సామర్థ్యాన్ని, చదివి అర్థంచేసుకొనే సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం ఉద్దేశించినవి. వీటిలో అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయడంతో పాటు పాఠాన్ని చదివి అర్థం చేసుకోవడానికి అవసరమైన అభ్యాసాలుంటాయి. వీటిని మీరు చదివి ఆకళింపుచేసుకొని సొంతంగా రాయండి.
- ❋ **'వ్యక్తీకరణ సృజనాత్మకత'** అనే అభ్యాసంలో ఆలోచించి రాసేలా ప్రశ్నలుంటాయి. అట్లే సృజనాత్మక వ్యక్తీకరణలో ఇచ్చిన అంశాలను సొంతంగా రాయడానికి ప్రయత్నం చేయండి. వీటి గురించి రాయడానికి తరగతిలో మీ ఉపాధ్యాయునితో చర్చించండి.
- ❋ **'భాషాంశాల'**లో ఇచ్చిన పదజాలం అభ్యాసాలను చేయడానికి నిఘంటువును, పుస్తకం చివర ఇచ్చిన పదవిజ్ఞానం అనే అంశాలను ఉపయోగించుకొండి. వ్యాకరణాంశాలలో ఇచ్చిన ఉదాహరణలు చదివి అర్థంచేసుకోవాలి.
- ❋ ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రాజెక్టు పనులను మీరే సొంతంగా చేయండి. ఇందుకోసం పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళడం, పుస్తకాలు చదువడం అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయున్ని అడిగి తెలుసుకొండి.
- ❋ పాఠశాల స్థాయిలో 10వ తరగతి చివరిది. దీనికి బోర్డు పరీక్ష నిర్వహిస్తారు. బోర్డు పరీక్షలోని ప్రశ్న పత్రంలోని ప్రశ్నలు పుస్తకంలోని ఉన్నవి ఉన్నట్లుగా రావు. ఈ స్వభావమున్న ప్రశ్నలు వస్తాయి. కాబట్టి ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రశ్నలకు మీరే సొంతంగా జవాబులు రాయడం అభ్యాసం చేస్తేనే పరీక్షల్లో బాగా రాయగలుగుతారు. అలా కాకుండా పుస్తకంలోని వాటిని బట్టీపట్టడం, చూసిరాయడం అలవాటు చేసుకుంటే ఇబ్బంది పడుతారు.
- ❋ ఈ పుస్తకం ద్వారా మీరు సాధించాల్సిన సామర్థ్యాలగురించి వివరాలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం పూర్తయేసరికి మీరు ఏమేమి సాధించగలగాలో వివరాలు ఉన్నాయి. వాటిని చదువండి. ఎప్పటికప్పుడు పాఠాలు పూర్తయిన కొద్దీ వాటి ఆధారంగా మీరు ఏమేమి చేయగలరో మీ గురించి మీరు తెలుసుకొండి.
- ❋ ఒక పాఠానికి సుమారు 12 పీరియళ్ళు అవసరమవుతాయి. పాఠం ముందున్న విషయాలతోపాటు పాఠంలోని విషయాలను బోధించడానికి సుమారు 5 పీరియళ్ళు అవసరమౌతాయి. ఒక్కొక్క అభ్యాసాన్ని సుమారు 1 పీరియడ్ చొప్పున బోధిస్తారు. కాబట్టి అభ్యాసాలు బోధిస్తున్నప్పుడు జాగ్రత్తగా విని పాఠశాలలోనే అభ్యాసం చేయండి.
- ❋ మీరు మౌనంగా వింటే సరిపోదు. తప్పనిసరిగా అర్థంకాని విషయాల గురించి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడుగండి, ప్రశ్నించండి. మీ భాషా సామర్థ్యాలను అభివృద్ధి పరచుకొండి.

# తెలుగువారిలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు

**1. కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ :**



(1895–1976)

తెలుగులో జ్ఞానపీఠ అవార్డుపొందిన ప్రథమవ్యక్తి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. ఈయన కృష్ణాజిల్లా నందమూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతమ్మ. ఈయనకు బందరు హైస్కూలులో చెళ్లపిళ్ళ వేంకటశాస్త్రి తెలుగు ఉపాధ్యాయులుగా ఉన్నాడు. ఈయన కొంతకాలం బందరు హైస్కూల్లోనే ఉపాధ్యాయునిగా కూడా పనిచేశాడు. సంస్కృత, ఆంగ్ల భాషలపై పట్టుసాధించాడు. ఉద్యోగం చేస్తూనే మద్రాసు విశ్వవిద్యాలయం నుండి M.A.పట్టాపొందాడు. ఈయన నేషనల్, హిందూ, ఎ.సి.కళాశాలల్లో ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగా, శాసనమండలి సభ్యులుగా పనిచేశాడు. ఈయన కావ్యం, గేయం, నవల, కథ, వ్యాసం, నాటకం, విమర్శ, శతకం వంటి విభిన్న ప్రక్రియల్లో రచనలు చేపట్టాడు. లెక్కకు మించి గ్రంథాలకు పీఠికలు రాశాడు. ఈయనను కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటుతో సన్మానించింది. ఈయన రాష్ట్ర ప్రభుత్వ ఆస్థానకవిగా ఉన్నాడు. ఈయన రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి ఆంధ్రపౌరుషం, ఆంధ్రప్రశస్తి, శ్రీమద్రామాయణ కల్పవృక్షం, వేయిపడగలు, విశ్వనాథ మధ్యాక్కరలు, కిన్నెరసానిపాటలు మొదలయినవి. వీటిలో శ్రీమద్రామాయణ కల్పవృక్షానికి 1971లో జ్ఞానపీఠ పురస్కారం లభించింది. ఈయనకు తెలుగుభాష అన్నా, తెలుగుతనం అన్నా వల్లమాలిన అభిమానం.

**2. నిరంతర కవి సి.నారాయణరెడ్డి :**



(1931–2017)

"ఊపిరాడడంలేదు ఉక్కపోస్తుంది ఎ.సి.గదిలో, కారణం తెలుస్తుంది కవితరాయలేదివాళ" అని కవిత్వం రాయనిదే ఉండలేని సింగిరెడ్డి నారాయణరెడ్డి సి.నా.రె.గా సాహిత్యాభిమానులకు పరిచితుడు. ఈయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని హనుమాజీపేట గ్రామంలో జన్మించారు. కరీంనగర్, హైదరాబాదులలో విద్యాభ్యాసం చేశాడు. 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు – ప్రయోగములు' అనే అంశంపై ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందాడు. నిజాం కళాశాలలో, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేశాడు. అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాలకు ఉపాధ్యక్షులుగా, ప్రభుత్వ సాంస్కృతిక భాషా వ్యవహారాలు సలహాదారునిగా పదవులధిష్ఠించాడు. రాజ్యసభ సభ్యునిగా కూడా పనిచేశాడు. ఈయన రాసిన "మంటలూ – మానవుడూ" కావ్యానికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 1988లో విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ అవార్డు లభించింది. వీరు నవ్వనిపువ్వు, కర్పూర వసంతరాయలు, ప్రపంచపదులు, తెలుగుగజళ్లు, విశ్వనాథ నాయకుడు, ఋతుచక్రం మొదలైన కావ్యాలు రచించాడు. వివిధ సంస్థలు బిరుదులతో సత్కరించాయి. 1992లో వీరిని భారత ప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించింది.

**3. డా॥ రావూరి భరద్వాజ :**

ఈయన అవిభక్త హైదరాబాద్ సంస్థానపు పరిటాల జాగీర్‌లోని మోగులూరు గ్రామంలో జన్మించాడు. తండ్రిపేరు కోటయ్య, తల్లిపేరు మల్లికాంబ. పెరిగింది గుంటూరు జిల్లాలోని తాడికొండ గ్రామంలో. పొట్టకూటి కోసం వ్యవసాయ కూలీగా, పశువుల కాపరిగా, రంపంలాగే పనివాడిగా, పేపరు బాయ్‌గా పనిచేశాడు. ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ఆయన కలంపట్టి రచయితగా మారాడు. ఆయన చదువుకున్నది అంతంత మాత్రమే. ఆయన తన బలహీనతలన్నింటినీ సవరించుకొని తనదైన సొంత శైలిలో రచనలు చేపట్టాడు. పిల్లలకు, పెద్దలకు పాపులర్ సైన్స్‌పుస్తకాలు, అనేక కథలు, నవలలు రాశాడు. 17వ ఏట నుండే రచనలు ప్రారంభించాడు. ఈయన రాగిణి, దైవరాజకీయాలు, జీవన సమరం, పాకుడురాళ్ళు మొదలయినవి రచించాడు. ఈయన రచనలు అనేకం ఇంగ్లీషు, హిందీ, తమిళం, కన్నడం, మళయాళం భాషల్లోకి అనువాదమయ్యాయి. మూడు విశ్వవిద్యాలయాలు వీరికి గౌరవ డాక్టరేట్ పట్టాలు ఇచ్చి సత్కరించాయి. 2012 సంవత్సరానికి "పాకుడు రాళ్ళు" నవలకు జ్ఞానపీఠ పురస్కారం లభించింది.



(1927–2013)

SCERT TELANGANA

# వెన్నెల - 5

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## పదో తరగతి

### సంపాదకమండలి

**ఆచార్య ఎన్.గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**దేశపతి శ్రీనివాస్,** కవి, గాయకుడు, ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

### సమన్వయం, విషయనిపుణులు

**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకురాలు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తక కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
కరీంనగర్ జిల్లా.

**చిత్రాలు, ముఖచిత్రం :** 1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **కూరెళ్ల రాఘవాచారి,** డ్రాయింగ్ మాస్టర్, జి.ప.ఉ.పా., మల్కాపూర్, చౌటుప్పల్ (మం), నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2016*
*New Impresson - 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ముందుమాట

పాఠశాల విద్యలో పదోతరగతి చివరిది. ఆలోచించడం, వ్యక్తీకరించడం అనే ప్రధాన ఉద్దేశాలతో భాషావాచకాల రూపకల్పన జరిగింది. ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషను ఎలిమెంటరీ స్థాయి నుండి ద్వితీయభాషను అభ్యసించడాన్ని త్రిభాషాసూత్రం నిర్దేశిస్తున్నది. ద్వితీయభాషగా తెలుగులో పిల్లలు చదవడం, రాయడం అనే ప్రాథమిక సామర్థ్యాలతోపాటు భాషగురించిన ప్రాథమిక అవగాహనతో పదవతరగతిలోకి ప్రవేశిస్తారు. ఈ తరగతి పూర్తయ్యేసరికి పిల్లల్లో విన్నదాన్ని గురించి, చదివినదాన్ని గురించి ఆలోచించి ప్రతిస్పందించడం విశ్లేషించడం వంటి సామర్థ్యాలు వృద్ధిచెందాలి. వ్యవహారంలో ఉన్న మౌఖిక, లిఖిత భాషారూపాలను / ప్రక్రియలను అర్థంచేసుకొని సందర్భోచితంగా వినియోగించగలగాలి. తెలుగు సాహిత్యంపట్ల ఆసక్తిని పెంచుకొని, తెలుగు భాషా సౌందర్యాన్ని శైలిని, కవులను, రచయితలను ప్రశంసించగలగాలి. పఠనం ఒక అలవాటుగా మార్చుకొని ఉన్నత వ్యక్తిత్వాన్ని, వైఖరులను పెంపొందించుకోవాలి. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణలోని సాహిత్యం, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించేలా పాఠ్యపుస్తకాలను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ద్వితీయ భాషా వాచకాన్ని రూపొందించారు.

పాఠ్యపుస్తకం జ్ఞానపరిధిని విస్తృతపరచాలి. అందుకోసమే ఇందులో ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపిక చేశారు. తొమ్మిదవ తరగతి వరకు పిల్లలు పొందిన భాషా సామర్థ్యాలు, విశ్లేషణాత్మక ధోరణి, సృజనాత్మకతలతోపాటు విభిన్న రీతుల్లో వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందించడానికి వీలుగా నూతన పాఠ్యపుస్తకాన్ని రూపొందించారు. పఠనాభిలాష, సాహిత్యాభిరుచి, ధార్మిక నైతిక విలువలు, సమైక్య జీవనం, ప్రకృతి చిత్రణ, తెలంగాణ దార్శనికత, జీవకారుణ్యం, కళలు, సామాజిక స్పృహ మొదలైన ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలను ఎంపికచేశారు. పద్యాలు, గేయం, ఆత్మకథ, వ్యాసం, ఇతిహాసం, కథ, అనువాద కథ మొదలైన ప్రక్రియల్లో పాఠ్యాంశాలు ఉన్నాయి. 'స్ఫూర్తిప్రదాతలు' పేరుతో తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖులను ఉపవాచకంలో పరిచయం చేశారు.

ప్రతి పాఠంలో సామర్థ్యాల సాధనకనుగుణంగా **'ఇవి చేయండి'** శీర్షికతో అభ్యాసాలున్నాయి. ఇవి ఆలోచించడం, ప్రతిస్పందించడం, అభిప్రాయాలు చెప్పడం, బహుకోణాల్లో విశ్లేషించడం, విభిన్న రీతుల్లో ఆలోచించడం, సకారణంగా వివరించడం, అన్వయించడం, సృజనాత్మకంగా, ప్రశంసాత్మకంగా వ్యక్తీకరించే స్వభావాన్ని కలిగి ఉన్నాయి. వ్యాకరణాంశాల్ని సులభంగా అర్థంచేసుకోడానికి వీలుగా ఉదాహరణలతో వివరణాత్మకంగా పొందుపరిచారు. పిల్లలు పాఠ్యపుస్తక పరిధిని దాటి నేర్చుకోవడంకోసం ప్రాజెక్టుపనులు చేర్చారు. పాఠంలోని విషయాన్ని అర్థంచేసుకోవడానికి సందర్భోచితంగా పదాల అర్థాలు తెలుసుకోవడానికి పాఠ్యపుస్తకం చివర **'పదవిజ్ఞానం'** పేరుతో నిఘంటువును చేర్చారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన జరపడానికి వీలుగా పాఠంలోని విషయాలను కూర్చారు. గద్య, పద్య పాఠాలు వేర్వేరుగా ఇవ్వకుండా పాఠాల స్వభావం, నిడివి ఆధారంగా వరుస క్రమంలో అమర్చారు. భాషోపాధ్యాయులు పాఠ్యాంశం ముందున్న అంశాలతో బోధనాభ్యసన ప్రక్రియలు ప్రారంభించి తర్వాత పాఠంలోని విషయాన్ని చర్చలు, ప్రతిచర్చల ద్వారా అవగాహన కల్పించాలి. పాఠ్యాంశంలోని జాతీయాలు, పదబంధాలు, ముఖ్యమైన సందేశాత్మక వాక్యాలు, సంఘటనల గురించి లోతైన చర్చద్వారా అవగాహన కల్పించాలి. విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందింపజేయాలి. తరువాత **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలపై సాధన చేయించాలి. భాషాసామర్థ్యాల సాధనలో పాఠ్యపుస్తకం ఉపాధ్యాయుడికి ఒక సహకారి మాత్రమే. పరామర్శ గ్రంథాలను, పాఠశాల గ్రంథాలయాన్ని తాను వినియోగించుకుంటూ పిల్లలు వినియోగించుకునేలా భాషావాతావరణాన్ని కల్పించాలి.

ఈ వాచకం రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులు, విషయనిపుణులు, ఉపాధ్యాయులు, చిత్రకారులతోపాటు, సలహాలు, సూచనలు అందజేసిన వారందరికీ ధన్యవాదాలు. ఈ వాచకం పిల్లల్లో భాషాభిరుచికి, సాహిత్యాభిలాషకు, భాషాసామర్థ్యాల సాధనకు దోహదపడి ఉత్తమ వైఖరులు కల్గిన వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 30-04-2016

స్థలం : హైదరాబాద్.

**సంచాలకులు**

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదవాలి.
- **'విద్యార్థులకు సూచనలను'** ముందుగా మీరు చదవండి. వాటిని మీ పిల్లలతో చదివించండి. వారికి అవి అర్థమైనాయో లేదో పరిశీలించండి.
- ఈ వాచకాన్ని 105 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. వీటిలో 96 కాలాంశాలు పాఠ్యాంశాల బోధనకు, మిగతా కాలాంశాలను ఉపవాచకంలోని అంశాలను చర్చించడానికి వినియోగించాలి.
- సగటున ఒక్కొక్క పాఠానికి 12 కాలాంశాలు అవసరమవుతాయి.
- వీటిలో 'చదువండి – ఆలోచించండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు కాలాంశాలను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 కాలాంశాల వరకు కేటాయించుకోవాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా 5 కాలాంశాలను వినియోగించాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'చదవండి – ఆలోచించి చెప్పండి'** అనే అంశాలు ఉన్ముఖీకరణకు సంబంధించినవి. వీటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను పిల్లలతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని అర్థ సంగ్రహణ కృత్యాలను వ్యక్తిగత కృత్యాలుగా నిర్వహించాలి. ఇందుకోసం తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల పిల్లలకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- పాఠం బోధించడమంటే విషయాన్ని వివరించడం మాత్రమే కాదు. దాంట్లోని విలువలను, కవి హృదయాన్ని, అంతరార్థాన్ని పిల్లలు అర్థం చేసుకొనేలా చూడాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. పదబంధాలు, జాతీయాలు, ఆలోచనాత్మక, సందేశాత్మక వాక్యాలపట్ల చర్చద్వారా, ప్రశ్నించడం ద్వారా పిల్లలే అవగాహన పొందేలా చేయాలి. పిల్లల అభిప్రాయాలను చెప్పించడం, సమకాలీన అంశాలతో అన్వయించడం, బహుకోణాల్లో విశ్లేషించడం వంటివి చేయాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు పిల్లల భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని పిల్లలే సొంతంగా చేసేలా చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి ఒక కాలాంశం చొప్పున కేటాయించారు. కాబట్టి ఆయా కాలాంశాలలో పిల్లలు వాటిని ఎలా రాయాలో అవగాహన కల్పించాలి. పిల్లలు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- పదో తరగతి వార్షిక పరీక్షలు బోర్డు పరీక్ష కాబట్టి **పిల్లలు సొంతంగా రాయడాన్ని ప్రోత్సహించాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీమెటీరియళ్ళు, ప్రశ్నల బ్యాంకులు వంటివి చూసి రాయడాన్ని పూర్తిగా నిరోధించాలి.** ఎందుకంటే బోర్డు పరీక్షలో పుస్తకంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగానే రావు. ఇలాంటి స్వభావం కలిగిన ప్రశ్నలు వస్తాయి. పాఠంలోని అభ్యాసాలను సొంతంగా రాయగల్గిన పిల్లలు మాత్రమే వీటికి సమాధానాలు రాయగల్గుతారు.
- **'అవగాహన – ప్రతిస్పందన'** అభ్యాసంలో ఇచ్చిన **'వినడం – మాట్లాడడం'** కోసం ఇచ్చిన ప్రశ్నలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. **'చదవడం – అర్థం చేసుకోవడాని'**కి ఉద్దేశించిన అభ్యాసాలను వ్యక్తిగత కృత్యంగా నిర్వహించాలి. పాఠం చదివి జవాబులు రాయాల్సిన ప్రశ్నలను ఇంటిపనిగా ఇవ్వాలి.
- **'వ్యక్తీకరణ – సృజనాత్మకత'** అభ్యాసంలోని ప్రశ్నలు స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలకు సంబంధించినవి. వీటిలో లఘుసమాధాన ప్రశ్నలను పాఠం బోధించేటప్పుడే ఇంటిపనిగా ఇవ్వాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయడానికి పూర్తి తరగతి గదిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా రాయించాలి. వాటిని చదివించాలి. పిల్లలు రాసిన సమాధానాలు విషయం, భావాలు, వాక్యాలు, పదాలు, అక్షరదోషాల పరంగా సరిచేయాలి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలకు పిల్లలు సమాధానాలు రాయడానికి తగిన ఉదాహరణలిచ్చి అవగాహన కల్పించాలి. జట్లలో రాయమనాలి. వీటిని ప్రదర్శింపజేసి చర్చద్వారా సరిదిద్దాలి. ఆ తరవాత వీటిని ఇంటిపనిగా ఇచ్చి వ్యక్తిగతంగా రాయమనాలి.
- ప్రాజెక్టు పనులగురించి ముందుగా సూచనలివ్వాలి. రెండు, మూడు రోజుల సమయం ఇవ్వాలి. తరవాత పిల్లలు రాసిన వాటిని సరిదిద్ది ప్రదర్శింపజేయాలి.
- పాఠం పూర్తి కావడమంటే **"చదవండి – ఆలోచించి చెప్పండి"** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠం చివర ఇచ్చిన సూక్తివరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించడం. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి　　2) సబ్జెక్టు　　3) అవసరమైన కాలాంశాల సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

  5) మాసవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు　　7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు　　2) అవసరమైన కాలాంశాల సంఖ్య　　3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) కాలాంశాల వారీగా విభజన

| కాలాంశం సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ　　6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతికాలాంశంలో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి–

  I. **ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ

  II. **పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన** : విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయులు ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ – అవగాహన, సామర్థ్యాల సాధన.

  III. **పిల్లల అవగాహన – పరిశీలన;**　　IV. **మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), మేగజైన్‌లు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- తరగతి గదిలో పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవితచరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- పిల్లలు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

## రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
ప్రా.పా., కన్నాల, మంథని, కరీంనగర్ జిల్లా.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పాఠశాల, హిమాయత్ నగర్,
సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**డా॥ జి.త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా., చెన్నూర్, ఆదిలాబాదు.

**ఎస్.జ్యోతి,** భాషోపాధ్యాయిని,
ప్ర.ఉ.పాఠశాల, టి.డి.సింగ్, బాబానగర్, హైదరాబాదు.

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., కార్ఖానగడ్డ, కరీంనగర్.

**సనా ఫాతిమా,** భాషోపాధ్యాయిని,
ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్, మలక్‌పేట, హైదరాబాదు.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**కందాడై రంగరాజు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., రంగాపురం, రంగారెడ్డి జిల్లా.

**వొజ్ఝల శరత్ బాబు,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్ పాఠశాల, హైదరాబాదు.

**ఎస్.మీనాకుమారి,** భాషోపాధ్యాయిని,
బి.సి.బి.హెచ్.ఎస్., బహదూర్‌పుర, హైదరాబాదు.

**కె.కె.వెంకటశర్మ,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., మొఘల్‌పుర-1, హైదరాబాదు

**నందిగామ కిశోర్‌కుమార్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., ఇప్పటూరు, నవాబుపేట (మం),
మహబూబ్‌నగర్ జిల్లా.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



SCERT TELANGANA

# విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

దీంట్లో వినడం - మాట్లాడడం; ధారాళంగా చదివి, అర్థంచేసుకొని, వ్యక్తీకరించడం అనే సామర్థ్యాలుంటాయి. వీటిలో పిల్లలు కింది అంశాలను చేయగలగాలి.

- విన్న, చదివిన అంశాలను అర్థం చేసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తపరచగలగాలి.
- సమర్థిస్తూ లేదా విభేదిస్తూ మాట్లాడగలగాలి, కారణాలను వివరించగలగాలి.
- పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలు, సొంతమాటల్లో చెప్పగలగాలి.
- భావాలకు తగిన పద్యపాదాలను, గేయపాదాలను గుర్తించగలగాలి.
- చదివిన అంశంలోని కీలకాంశాలను, కీలకపదాలను రాయగలగాలి.
- అపరిచిత గద్యం లేదా పద్యాలు చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి. ప్రశ్నలు కూడా తయారుచేయగలగాలి.
- పాఠంలో చుక్కగుర్తున్న పద్యాలను చదివి, అర్థం చేసుకొని భావాలు రాయగలగాలి.

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

దీంట్లో స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలుంటాయి. వీటిలో పిల్లలు కిందివి చేయగలగాలి.

- కారణాలు రాయగలగాలి. వివరిస్తూ రాయగలగాలి.
- అభిప్రాయాలను రాయగలగాలి. నచ్చినవి, నచ్చనివి రాయగలగాలి.
- కవులు, రచయితల గురించి సొంతమాటల్లో రాయగలగాలి.
- రచయిత అభిప్రాయాన్ని గ్రహించి వివరించగలగాలి.
- సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాయగలగాలి.
- పద్య భావాలను, గేయ సారాంశాలను సొంతమాటల్లో రాయగలగాలి.
- వ్యాసం, ఇంటర్వ్యూ కోసం ప్రశ్నల తయారీ, పోస్టరు, ఊహాత్మకంగా కథ రాయడం, నినాదాలు, ఆహ్వానపత్రిక, గేయాన్ని పొడిగించడం. లేఖ రాయడం, సంభాషణ రాయడం వంటివి చేయగలగాలి.

**III. భాషాంశాలు**

ఇది పదజాలం, వ్యాకరణాంశాలకు సంబంధించినది. కింది తరగతుల్లో నేర్చుకున్నవాటితోపాటు పిల్లలు కిందివి చేయగలగాలి.

- పదాలకు అర్థాలు, నానార్థాలను, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయ పదాలను రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగాలి.
- ప్రకృతికి వికృతిపదాలు, వికృతికి ప్రకృతిపదాలు రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలను వినియోగించగలగాలి.
- భాషాభాగాలు, విభక్తులు, క్రియలు, సామాన్య సంశ్లిష్ట వాక్యాలు, కాలాలు వంటివి గుర్తించగలగాలి.
- సంధి పదాలను గుర్తించగలగాలి. వాటిని విడదీయడం, కలుపడం చేయగలగాలి.
- ద్విగు, ద్వంద్వ సమాసాలను గుర్తించగలగాలి. వాటి విగ్రహవాక్యాలు రాయగలగాలి.

**IV. ప్రాజెక్టుపనులు**

- ఇవి వివిధ సామర్థ్యాల సమాహారం. వివిధ సామర్థ్యాలను సందర్భోచితంగా వినియోగించే శక్తిని పిల్లలకు కలిగిస్తాయి. కథలు, గేయాలు, కవితలు, ప్రముఖవ్యక్తుల వివరాలు, పద్యాలు మొదలయినవి సేకరించి నివేదికలు రాసి ప్రదర్శించాలి. పాఠ్యపుస్తకంలో పదజాలం ఆధారంగా బాల నిఘంటువు తయారుచేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విషయసూచిక

## పాఠ్యాంశాలు


| క్ర.సం. | పాఠం పేరు | కవి/రచయిత | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | భాగవత రత్నాలు | బమ్మెర పోతన | వ్యక్తిత్వ వికాసం | పురాణం (పద్యం) | జూన్ | 2 |
| 2. | పరిష్కారం | డా॥ ఎ.పి.జె.అబ్దుల్‌కలాం | సమైక్యజీవనం | ఆత్మకథ | జూలై | 10 |
| 3. | వర్షాలు | డా॥ వానమామలై వరదాచార్యులు | ప్రకృతిచిత్రణ | గేయం | ఆగస్టు | 22 |
| 4. | బకాసురుడి విందు | పోల్కంపల్లి శాంతాదేవి | సామాజిక చైతన్యం | కథ | సెప్టెంబరు | 30 |
| 5. | శతకసుధ | శతక కవులు | నైతిక విలువలు | పద్యం | అక్టోబరు | 43 |
| 6. | మాట్లాడే నాగలి | పొన్‌కున్నం వర్కీయ్ | జీవకారుణ్యం | అనువాద కథ | నవంబరు | 53 |
| 7. | శుభోదయం | మామిడిపల్లి సాంబశివశర్మ | తెలంగాణ-దార్శనికత | పద్యం | డిసెంబరు | 65 |
| 8. | షెహనాయ్ షెహన్‌షా | డా॥ సామల సదాశివ | కళాభిరుచి | వ్యాసం | జనవరి | 73 |


## ఉపవాచకం - స్ఫూర్తిప్రదాతలు


| | | | |
|---|---|---|---|
| 1. | పి.వి.నరసింహారావు | ఆగస్టు | 83 |
| 2. | మఖ్దూం మొహియుద్దీన్ | అక్టోబరు | 85 |
| 3. | అరిగె రామస్వామి | నవంబరు | 87 |
| 4. | డా॥ కొత్తపల్లి జయశంకర్ | జనవరి | 89 |

పదవిజ్ఞానం - 91-96




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

# 1. భాగవత రత్నాలు

– బమ్మెర పోతన

## కింది పద్యం, భావం చదువండి – ఆలోచించి చెప్పండి

1. పలికెడిది భాగవతమట
పలికించు విభుండు రామభద్రుండట నే
బలికిన భవహరమగునట
పలికెద వేఱొండుగాథ బలుకగ నేలా

"నేను చెప్పబోయేది పరమపవిత్రమైన భాగవతము, నాచేత చెప్పించే విభుడు సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రప్రభువు. భాగవతగాథను చెప్తే సంసారబంధం నశిస్తుంది. అందుచేత నేనీ భాగవతాన్నే చెప్తాను. వేరొకగాథ చెప్పడమెందుకు?" అంటూ పోతన తాను రాసిన భాగవతంలో చెప్పుకున్నాడు.

## ప్రశ్నలు

*1. పై పద్యం దేన్ని గురించి తెలుపుతుంది?*

*2. పై పద్యం ఎవరు రాశారు?*

*3. ఆయన రాసిన గ్రంథం ఏది?*

## పాఠం ఉద్దేశం

*భాగవత పద్యాలలో ఉన్న విలువలను పరిచయం చేయడం, తద్వారా వ్యక్తిత్వవికాసాన్ని కలిగించడం ఈ పాఠ్యభాగ ఉద్దేశం.*



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

భాగవతం పురాణ ప్రక్రియకు చెందినది. పురాణం అంటే పాతదైనా కొత్తగా కనిపించేది. పురాణాలు 18. వాటిలో భాగవతం ఒకటి. ప్రస్తుత పాఠంలోని పద్యాలు బమ్మెర పోతన రాసిన 'శ్రీమహాభాగవతం' లోనివి.

## కవి పరిచయం



15వ శతాబ్దం

పోతన జనగామ జిల్లా బమ్మెర గ్రామంలో జన్మించాడు. లక్కమాంబ, కేసన ఆయన తల్లిదండ్రులు. సహజ పండితుడని ప్రసిద్ధిపొందాడు. తెలుగు నుడికారంతో, శబ్దాలంకార ప్రయోగంతో ఆకర్షణీయంగా రాయడం ఇతని ప్రత్యేకత. పోతన భోగినీ దండకం, వీరభద్ర విజయం, నారాయణ శతకం, శ్రీమహాభాగవతం రచించాడు.

## విద్యార్థులకు సూచనలు


- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచరు పద్యాలను చదివే విధానాన్ని శ్రద్ధగా గమనించండి.. మీరూ చదువండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచరును అడిగి తెలుసుకొండి.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## I



✿క. చదువని వాడజ్ఞుండగుఁ
జదివిన సదసద్వివేక చతురత గలుగున్
జదువగ వలయును జనులకుఁ
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ! 1



క. బలయుతులకు దుర్బలులకు
బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వడు ప్రాణులకును
బలమెవ్వం డట్టి విభుడు బలమసురేంద్రా! 2

**ఆలోచించండి - చెప్పండి**

1. చదువుకుంటే ఏమి కలుగుతుంది?
2. ఈ రెండు పద్యాల ద్వారా మీరేం తెలుసుకొన్నారు?



## II

✿క. పరహితము సేయునెవ్వడు
పరమహితుండగును భూత పంచకమునకున్
బరహితమె పరమ ధర్మము
పరహితునకు నెదురులేదు పర్వేందుముఖీ! 3

✿ఆ. బ్రతుకవచ్చుగాక బహు బంధనములైన
వచ్చుగాక లేమి వచ్చుగాక
జీవధనములైన జెడుగాక పడుగాక
మాట దిరుగలేరు మానధనులు 4



**ఆలోచించండి - చెప్పండి**

1. ఇతరులకు మేలు చేసేవారు అందరికీ ఎందుకు హితులౌతారు?
2. మానధనులంటే ఎవరు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III

✿ఆ. అన్నమైనఁ దక్రమైన దోయంబైన
శాకమైనఁ దనకు జరుగుకొలది
నతిథిజనుల కడ్డమాడక మిడరేని
లేమ! వారు కలిగిలేనివారు 5





క. అతిథి జనంబుల భక్తిన్
సతతముఁ బూజించి యుచిత సత్కారము లు
న్నతి నడుపు సజ్జనులు శా
శ్వతకీర్తులు ధరణిఁ బడయ జాలుదు రనఘా! 6

**ఆలోచించండి - చెప్పండి**

1. అతిథులు అంటే ఎవరు?
2. శాశ్వత కీర్తిని పొందడమంటే ఏమిటి?

### తాత్పర్యాలు

1. కుమారా! చదువుకోనివాడు జ్ఞానహీనుడగును. చదువుకుంటే మంచిచెడులను తెలుసుకొనే నేర్పు వస్తుంది, కాబట్టి ప్రజలు తప్పకుండా చదువుకోవాలి. నాయనా! నిన్ను శ్రేష్ఠులైన గురువుల దగ్గర చదివిస్తాను. చదువుకో.
2. ఓ రాక్షసేంద్రా! లోకంలోని బలవంతులకు, బలహీనులకు, నీకు, బ్రహ్మాది దేవతలకు, సమస్త ప్రాణులకూ ఎవ్వడు బలమో ఆ ఈశ్వరుడే నాకూ బలం.
3. పున్నమి చంద్రునివంటి ముఖము కలదానా! ఇతరులకు మేలుచేసేవాడు పంచభూతాలకు, జీవరాశులకు పరమ హితుడవుతాడు. పరహితమే గొప్పధర్మం. పరహితులకు ఎక్కడా ఎదురుండదు.
4. బాగా బ్రతికినా ఎన్ని కష్టాలకు గురైనా పేదరికం వచ్చినా ప్రాణానికి, ధనానికి చేటువచ్చినా చివరికి మరణమే సంభవించినా, అభిమానధనులు మాట తప్పలేరు.

SCERT TELANGANA

5. అన్నమైనా మజ్జిగైనా నీళ్ళైనా చివరకు కూరలైనా తమకు ఉన్నంతలో అతిథులకు లేదనకుండా పెట్టాలి. అట్లా పెట్టనివాళ్ళు ధనవంతులైనా వారు దరిద్రులే.

6. ఓ పుణ్యాత్ముడా! అతిథులను ఎల్లప్పుడూ భక్తితో పూజించి, తగినరీతిగా సత్కరించి గౌరవించే సజ్జనులే ఈ భూమిమీద శాశ్వత కీర్తిని పొందుతారు.

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలోని చుక్క గుర్తు (✿) గల పద్యాలను కంఠస్థం చేయండి. వాటి భావాలను సొంతమాటల్లో చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పేరా చదువండి.**

మిత్రుడు చెడుపనులు చేయకుండా చూస్తాడు. మంచిపనులను చేయడాన్ని ప్రోత్సహిస్తాడు. సద్గుణాలను పెంపొందిస్తాడు. ఆపదలో ఉన్నవాళ్ళను ఆదుకొంటాడు, వాళ్ళకు సహాయం చేస్తాడు. ఇలాంటి ఉత్తమ లక్షణాలు కలిగినవాడే ఉత్తమ మిత్రుడు అని భావించాలి.

పై పేరా ఆధారంగా కింద ఇచ్చిన వాక్యాల్లో సరైనవాటిని గుర్తించి ( ✓ ) గుర్తు పెట్టండి.

1) ఆపదలో ఉన్నవాళ్ళను మిత్రుడు ఆదుకోవాలి. (   )
   ఆపదలో ఉన్నవాళ్ళను మిత్రుడు అణగదొక్కాలి. (   )

2) మిత్రుడు చెడుపనులను ప్రోత్సహిస్తాడు. (   )
   మిత్రుడు మంచిపనులు చేయడాన్ని ప్రోత్సహిస్తాడు. (   )

3) మిత్రుడు సద్గుణాలను పెంపొందిస్తాడు. (   )
   మిత్రుడు దుర్గుణాలను పెంపొందిస్తాడు. (   )

4) పై పేరా ఉత్తమమిత్రుని లక్షణాలను చెబుతుంది. (   )
   పై పేరా ఉత్తమమిత్రుని లక్షణాలు చెప్పడంలేదు. (   )



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింద తారుమారైన పద్యపాదాలను సరిచేసి రాయండి.

వచ్చుగాక లేమి వచ్చుగాక

బ్రతుకవచ్చుగాక బహుబంధనములైన

మాట దిరుగలేరు మానధనులు

జీవ ధనములైన జెడుగాక పడుగాక

______________________________

______________________________

______________________________

______________________________

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1) 'చదువగ వలయును జనులకు' అని పద్యంలో ఉంది కదా! అంటే మీకేమి అర్థమయిందో రాయండి.

2) 'అతిథులకు పెట్టని ధనవంతులు దరిద్రులతో సమానమే.' ఎందుకు?

3) శాశ్వత కీర్తి అంటే ఏమిటి? ఇందుకోసం ఏం చేయాలి?

4) 'పరహితం' అంటే ఏమిటి? ఇందుకోసం ఏమేం పనులు చేయవచ్చు?

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.

1) శ్రేష్ఠులైన గురువులని ఎవరిని అంటారు? ఇలాంటి వారివద్దనే ఎందుకు చదువుకోవాలి?

### సృజనాత్మకత / ప్రశంస

అ) కింది దానిని గురించి రాయండి.

1) చదువు ప్రాధాన్యాన్ని తెలుపుతూ మిత్రునికి / మిత్రురాలికి లేఖ రాయండి.



SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది ప్రకృతి, వికృతి పదాలను జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1) ఆర్య | ( ) | i) | దమ్మం |
| 2) ధర్మం | ( ) | ii) | కీరితి |
| 3) కీర్తి | ( ) | iii) | అయ్య |

**ఆ) కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

1) చతురత : ______________________

2) లేమి : ______________________

3) పరహితము : ______________________

4) సతతము : ______________________

### వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాల్లో గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించి బ్రాకెట్లలో రాయండి.**

1) ప్రహ్లాదుడు తండ్రికి నమస్కరించాడు. ( )

2) ఉన్నంతలో అతిథులకు లేదనకుండా పెట్టాలి. ( )

3) నాకు దేవుడే దిక్కు. ( )

4) సలీం చక్కగా రాశాడు. ( )

**ఆ) కింది ఖాళీలను సరైన విభక్తి ప్రత్యయాలతో పూరించండి.**

**( కి, కు, చే, తో, కొరకు, యొక్క, ను, వలన, లో, కంటె )**

1) రవి ________ ఆడుకోవడానికి రహీం వచ్చాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

2) ఆమీన పుస్తకాలను సంచి __________ పెట్టింది.

3) రాణి రజియా __________ పెద్దది.

4) భాగవతం పోతన __________ రాయబడింది.

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- చదువు గొప్పదనాన్ని తెలిపే 5 పద్యాలను సేకరించండి, వాటి భావాలు రాసి ప్రదర్శించండి.

**సూక్తి**

సంపదలు, ప్రాణం, జీవితం, యౌవనం
ఇవన్నీ అస్థిరాలే!
సర్వం అస్థిరమైన ఈలోకంలో
ధర్మమొక్కటే స్థిరమైనది.

## చదువండి - తెలుసుకొండి

| ధార్మిక విలువలు | మానవత్వపు విలువలు |
|---|---|
| ♦ సత్యం<br>♦ అహింస<br>♦ అస్తేయం (అక్రమార్జన లేకపోవడం, అపాత్రదానం చేయకపోవడం)<br>♦ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత. | ♦ పరోపకారం<br>♦ జీవహింస చేయకుండడం<br>♦ తోటివారిని సమానంగా చూడడం, ఆదరించడం.<br>♦ కృతజ్ఞతా భావం కలిగి ఉండడం.<br>♦ శాంతితో మెలగడం.<br>♦ ఓర్పుతో ఉండడం. |

ఈ ధార్మిక, మానవత్వపు విలువలు ఆచరించే మనుష్యులున్న సమాజం సుఖశాంతులతో వెలుగొందుతున్నది.




SCERT TELANGANA

# 2. పరిష్కారం

- డా|| ఎ.పి.జె. అబ్దుల్‌కలాం

కింది బొమ్మను చూడండి



ప్రశ్నలు

1. పై చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
2. ఉపాధ్యాయుడు ఏం చేస్తున్నాడు?
3. ఏయే మతాల వారు కన్పిస్తున్నారు?
4. ఉపాధ్యాయుడు పిల్లలతో ఏం మాట్లాడుతుండవచ్చు?

## పాఠం ఉద్దేశం

కులమత విభేదాలు లేకుండా అన్ని వర్గాలవారు కలిసిమెలిసి ఉంటే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పడమే ఈ పాఠం ముఖ్యఉద్దేశం.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'ఆత్మకథ' ప్రక్రియకు చెందినది. ఈ పాఠ్యభాగం డా॥ అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలామ్, అరుణ్ తివారి గారితో కలసి రాసిన 'నా జీవన గమనం కలలసాకారం' లోనిది.

## రచయిత పరిచయం



**15-10-1931**

**27-07-2015**

డా॥ ఏ.పి.జె. అబ్దుల్ కలాం పూర్తిపేరు అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం. తమిళనాడులోని రామేశ్వరం దగ్గర ఉన్న ధనుష్కోటిలో జన్మించాడు. సామాన్యకుటుంబంలో పుట్టిన ఈయన పట్టుదల, క్రమశిక్షణ, జిజ్ఞాసతో ఇంజనీరుగా. శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా దేశానికి సేవలను అందించాడు. 'ఒక విజేత ఆత్మకథ', (ఇగ్నైటెడ్ మైండ్ ది వింగ్స్ ఆఫ్ ఫైర్ - యాన్ ఆటో బయోగ్రఫీ) వంటి రచనలు చేశాడు. గౌరవడాక్టరేట్, ఇతర పురస్కారాలతో ఎన్నో దేశాలు ఈయనను సత్కరించాయి.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠ్యసారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను పాఠంతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేదో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ని అడిగి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


SCERT TELANGANA

# I

నేను బాల్యం గడిపిన రామేశ్వరం ఒక చిన్న దీవిలాంటిది. అక్కడున్న ఎత్తైన ప్రదేశం పేరు 'గంధమాదన' పర్వతం. దానిపైన నిలబడితే మొత్తం రామేశ్వరం పట్టణాన్ని చూడొచ్చు. పట్టణం నిండా పచ్చని కొబ్బరిచెట్లు, అల్లంతదూరాన సముద్రం, ఆకాశాన్నంటుతున్నట్లుండే రామేశ్వర దేవాలయ గోపురం... అప్పుడది చాలా ప్రశాంతమైన పట్టణం. ఎక్కువమందికి చేపలు పట్టడం వృత్తి. కొంతమందికి కొబ్బరి తోటలు... రామేశ్వరంలోని దేవాలయ ప్రాశస్త్యం వలన ఎప్పుడూ యాత్రికులుంటారు. చాలామంది భారతీయులకు రామేశ్వరమొక పుణ్యతీర్థం. ఎప్పుడూ యాత్రికులతో, పర్యాటకులతో కళకళలాడుతూ ఉంటుంది.

పట్టణ జనాభాలో ఎక్కువ మంది హిందువులు. అక్కడక్కడా కొంతమంది మావలె ముస్లిములు, కొంతమంది క్రైస్తవులు కూడా ఉన్నారు. అందరూ పొరపొచ్చాలు లేకుండా మెసలుకునేవారు. బయటి ప్రపంచంలో తలెత్తుతున్న పరిణామాలు ఇంకా ఇక్కడికి చేరలేదు. ఎక్కడెక్కడ జరిగే మతకలహాల గురించి పత్రికలలో వార్తలు వచ్చినా, ఇక్కడ మాత్రం పూర్వస్థితి కొనసాగుతూనే ఉన్నది.

ఇక్కడ తరతరాలుగా సామరస్యపూర్వక వాతావరణం నెలకొని ఉన్నది. మా నాన్నగారు మా ముత్తాతగార్ని గురించిన కథ ఒకటి ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఒక పర్వదినం నాడు రామనాథస్వామి విగ్రహాన్ని దేవాలయం బయటకు తెచ్చి దేవాలయ ప్రాంగణంలో ఊరేగిస్తారు. ఈ దేవాలయం చుట్టూ చాలా చెరువులున్నాయి. ఊరేగింపు చెరువుల పక్కనుంచీ కూడా పోయేది. అట్లాంటి ఒక ఊరేగింపు సందర్భంలో విగ్రహం చెయ్యిజారి చెరువులో పడిపోయింది. జనం భయపడిపోయారు. తప్పకుండా ఏదో కీడు జరుగుతుందని భీతిల్లారు. అయితే మా ముత్తాత వెంటనే చెరువులో దూకి విగ్రహాన్ని పైకి తెచ్చాడట. దేవాలయ పూజారీ, తక్కిన అధికారుల కృతజ్ఞత చెప్పనలవికాదు. విగ్రహాన్ని ముట్టుకున్నాయన ఒక ముస్లిమ్. ఆయనకు విగ్రహాన్ని ముట్టుకునే అర్హత లేదు.



SCERT TELANGANA

అయితే ఎవరూ ఈ మాట అనలేదు. అంతేకాక ఆయన్నొక వీరునిలా చూశారు. అంతేకాదు అప్పటి నుంచీ పర్వదినాలప్పుడు మా ముత్తాతకు 'మొదటి మర్యాద' ఇవ్వాలని తీర్మానించారు. వేరొక మతానికి చెందిన వ్యక్తిని ఇట్లా గౌరవించడం ఇదే ప్రథమం. ఈ సంప్రదాయం చాలా సంవత్సరాలు కొనసాగిందట. అటువంటి మర్యాద మా నాన్నగారికి కూడా ఇచ్చేవారు.

**ఆలోచించండి - చెప్పండి**

1. పొరపొచ్చాలు లేకుండా మెసలుకోవడమంటే ఏమిటి?
2. ఎవరి ఊరేగింపు జరిగింది? ఎట్లా జరిగింది?
3. కృతజ్ఞత చెప్పడమంటే ఏమిటి? ఏయే సందర్భాల్లో కృతజ్ఞతలు తెలుపుతారు?

## II

మా నాన్నగారు రామేశ్వరం మసీదుకు ఇమామ్. ఆయనకు భక్తి విశ్వాసాలు మెండు. కురాన్‌పట్ల అమిత విశ్వాసం. ఒక మంచి ముస్లిమ్‌కు ఉండవలసిన అన్ని లక్షణాలను తన పిల్లలకూ, మొత్తం కుటుంబానికీ అలవరచారు ఆయన. మా ఊరి వాళ్ళకు ఆయన ఒక మార్గదర్శి, సలహాదారు,

మా నాన్నగారి సన్నిహిత మిత్రులలో ఒకరు రామనాథస్వామి దేవాలయ పూజారి పక్షి లక్ష్మణశాస్త్రిగారు. ఆయన కేవలం పూజారే కాదు, వేదపండితుడు కూడా. ధోవతి, అంగవస్త్రం అనే సంప్రదాయ దుస్తులనే ధరించేవారు. సంప్రదాయ బ్రాహ్మణ చిహ్నంగా పిలక ఉండేది.

మా చిన్న పట్టణంలోని మూడవ ముఖ్యమైన వ్యక్తి ఫాదర్ బోడల్. ఆయన మా ఊళ్ళో ఉన్న ఒకే ఒక్క చర్చిలో ప్రీస్ట్. మా నాన్నగారూ శాస్త్రి గారి వలె ఆయన కూడా చర్చికి వెళ్ళేవారి సంక్షేమాన్ని చూసేవారు. రామేశ్వరంలో ప్రశాంత వాతావరణం కల్పించడంలో తోడ్పడేవారు.

ఒకరు ఇమామ్ వలె తలపాగా ధరించి, ఇంకొకరు ధోవతి ధరించీ, మరొకరు బిషప్పులు వేసుకునే క్యాసక్ ధరించి ఉండేవారు.

వీరు ముగ్గురూ ప్రతి శుక్రవారం సాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో కలుసుకునేవారు. మతపరమైన విషయాలే కాక ఊరి వార్తలను కూడా సమీక్షించేవారు. ఒక్కొక్కసారి ఈ ముగ్గుర్నీ కలిసి తమకొచ్చిన ఏదైనా సమస్య పరిష్కారంకోసం కొంతమంది వచ్చేవారు. లేదా ఆ ముగ్గురూ ఊరి ప్రశాంతతను భంగపరిచే పరిణామాలేవైనా ఏర్పడుతుంటేనో, ఏవైనా వదంతులు వ్యాపించబోతుంటేనో, తప్పుడు సమాచారం అందుతుంటేనో దాన్ని సరిదిద్దడానికి చేపట్టవలసిన చర్యలను గురించి చర్చించేవారు.

నా బాల్యంలో జరిగిన ఒక సంఘటనే దీనికి ఉదాహరణ. అప్పుడు నాకు ఎనిమిదేళ్ళు.

**ఆలోచించండి - చెప్పండి**

1. మంచి ముస్లిమ్‌కు ఉండవలసిన లక్షణాలు ఏమిటి?
2. పట్టణంలో ముగ్గురు ముఖ్యమైన వ్యక్తులు ఎవరు? వారి మనస్తత్వం ఎట్లాంటిది?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మూడవ తరగతి చదువుతున్నాను. నాకు ప్రియమైన స్నేహితులు రామనాథశాస్త్రి, అరవిందన్, శివప్రకాశం. వీళ్ళంతా బ్రాహ్మణులు. ఇందులో రామనాథన్ పక్షి లక్ష్మణశాస్త్రిగారి కొడుకు. మేము స్కూల్లోనూ బయటా కూడా ఎటువంటి వివక్ష లేకుండా మామూలుగా ఉండేవాళ్ళం. ఎక్కువగా కలిసి ఉండేవాళ్ళం. మా ఊహలన్నీ కలబోసుకునేవాళ్ళం. మాలో ఏ ఒక్కరు ఒక రోజు స్కూలుకు రాకపోయినా మాకు అసంపూర్తిగా అనిపించేది. క్లాసులో కూడా ఒకచోటే కూర్చునేవాళ్ళం. నేనూ రామనాథన్ ఒకే బెంచి మీద కూర్చునేవాళ్ళం.

## III

ఈ సంఘటన గురించి చెప్పబోయేముందు అసలు మా స్కూల్ గురించి చెప్పనివ్వండి. ఆనాటి అమాయకత్వమూ, చిలిపితనము నిండిన ఎన్నో అనుభవాల జ్ఞాపకాలను నాలో నింపిన ఆ పాఠశాల గురించి చెప్పనివ్వండి. నేను 1936 నుంచీ 1944 వరకూ చదువుకున్న ఆ పాఠశాల పేరు రామేశ్వరం పంచాయతీ ప్రైమరీ స్కూలు. సముద్రపు ఒడ్డున ఉండేది. అంత గట్టి కట్టడం ఏమీ కాదనుకోండి. కొన్ని గోడలు ఇటుకలతో కట్టినా, పైకప్పు మాత్రం గడ్డిదే. ఆ రోజుల్లో రామేశ్వరంలో అదొక్కటే పాఠశాల. పిల్లలందరూ అక్కడే చదువుకోవాలి. అంతా నాలుగువందల మంది బాలబాలికలం ఉండే వాళ్ళం. సౌకర్యాలంటూ లేకుండా బలహీనమైన కట్టడంలో ఉన్నప్పటికీ ఆ పాఠశాల మాకు ఇష్టంగానే ఉండేది.

ఎందుకంటే ఆ ఉపాధ్యాయులు ఇష్టంగా బోధించేవారు. మాకు బాగా అర్థం కావాలనీ మేము బాగా రాణించాలనీ అనుకునేవాళ్ళు. ఒక క్లాసులో ఉండే 55 మంది పిల్లలపైనా సమానమైన శ్రద్ధ చూపడం తేలిక విషయంకాదు. మాకు కేవలం మార్కులు రావడమే వాళ్ళ ఆశయం కాదు. వాళ్ళు చెప్పే విషయాలమీద మాకు బాగా ఆసక్తి కలుగచెయ్యాలనుకునేవాళ్ళు. మా ఉపాధ్యాయులలో ఒక స్వచ్ఛమైన కాంతి కనిపించేది నాకు.

ఎవరైనా విద్యార్థి ఒక రోజు గైర్హాజరైనా ఆ విద్యార్థి ఇంటికి వెళ్ళి అతని బాగోగులు విచారించేవాళ్ళు. పాఠశాలకు రాని కారణం కనుక్కునేవారు. మాకెవరికైనా బాగా ఎక్కువ మార్కులు వచ్చినా మా ఇళ్ళకు వచ్చి ఆ శుభ సమాచారాన్ని మా తల్లిదండ్రులతో పంచుకునేవాళ్ళు. మా పాఠశాల నిజంగా ఒక ఆనందనిలయం.

ప్రస్తుతం నేను దేశవ్యాప్తంగా ఎన్నో పాఠశాలలను దర్శిస్తూ ఉంటాను. అందరికీ ఒకటేమాట చెబుతూ ఉంటాను. 'నాణ్యమైన విద్య పెద్ద భవంతులతోనూ గొప్ప సౌకర్యాలతోనూ లభించేది కాదు. గొప్ప ఉపాధ్యాయులు ప్రేమతో చెప్పేదే మంచి చదువు' అని.

మేము మూడో క్లాసులో ఉండగా మాకొక కొత్త ఉపాధ్యాయుడు వచ్చాడు. మేం అందరం చాలా సంభ్రమంగా ఉన్నాం ఆయన రాకపట్ల. మా చిన్న ప్రపంచంలో అది నిజంగా ఒక సంభ్రమమూ, చర్చనీయాంశమే! మా కొత్త ఉపాధ్యాయుడు ఎట్లా ఉంటారో అని అందరం కుతూహలంగా ఉన్నాం. మాతో కఠినంగా ప్రవర్తిస్తారా? ఉదారంగా ఉంటారా? కోపమెక్కువా? సహనవంతుడా? ఆయన మొదటిరోజు తరగతిలోకి రాగానే మా కుతూహలం పొంగి ప్రవహించింది.

ఈయన కూడా హిందువే. బ్రాహ్మణుడు. ఆయన తరగతిలోకి వస్తూనే మమ్మల్నందర్నీ పరిశీలనగా చూశాడు. బహుశా మా అందరి విభిన్న వేషధారణ గమనించి ఉంటాడు. నాకు ఇప్పుడు అనిపిస్తుంది. అక్కడి చిన్నపిల్లల మెరిసే



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

కళ్ళని వాళ్ళ కుతూహలంతో కూడిన చిరునవ్వులను ఆయన చూసి ఉండడు అని. నాకైతే ఎప్పుడైనా ఇట్లా ఒక గదినిండా పిల్లలు కనిపిస్తే ముందు చూసేది అవే, మెరిసే కళ్ళు స్వచ్ఛమైన చిరునవ్వులు. కానీ ఆ రోజు ఆయన తరగతిలోకి వస్తూనే తన పనిలోకి జొరపడ్డాడు. ముందు బెంచీ దగ్గరకు వచ్చాడు. ఆయన దృష్టి నామీదా, రామనాథన్ మీదా పడింది. మేము క్లాసులో చాలా తెలివైన పిల్లలం. ఎప్పుడూ ఏదో నేర్చుకోవాలని తపనపడేవాళ్ళం. అందుకే ముందు కూర్చుంటాం. ఆయన కళ్ళు నా టోపీ మీదా, రామనాథన్ పిలక మీదా పడ్డాయి. ఆయన మొహంమీద కాస్త చిరాకూ, అవనమ్మకం కదిలాయి. కారణం చెప్పకుండానే నా పేరు అడిగాడు. నేను పేరు చెప్పీ చెప్పకముందే నా సంచీ తీసుకుని వెనక వరుసలోకి వెళ్ళి కూచోమని ఆజ్ఞాపించాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. అబ్దుల్ కలాం చదువుకున్న పాఠశాల పేరు ఏమిటి? ఎక్కడ ఉండేది? ఎలా ఉండేది?
2. విద్యార్థులు పాఠశాలకు వెళ్ళకుంటే ఉపాధ్యాయులు ఏం చేసేవారు?
3. నాణ్యమైన విద్య ఎట్లా లభిస్తుందని కలాం అన్నారు?

## IV

నాకు విచారమూ, అవమానమూ కలిగాయి. ఇట్లా ఎందుకు జరిగిందనుకున్నాను. రామనాథన్ కళ్ళల్లోకి నీళ్ళొచ్చాయి. నేను వెనక్కి వెడుతూండగా అతని పెద్దపెద్ద కళ్ళల్లో నీళ్ళు ఇంకా గుర్తే నాకు.

అయితే ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా దాచడం మాకిద్దరికీ ఇష్టం కాకపోయింది. ఆరోజే ఆ విషయాన్ని నేను మా నాన్నగారికి చెప్పాను. రామనాథన్ కూడా వాళ్ళ నాన్నగారికి చెప్పాడు. వాళ్ళు దిగ్భ్రాంతి చెందారు. ఇది వాళ్ళు ఇప్పటివరకూ చేస్తూ వచ్చినదానికి విరుద్ధం. విద్యార్థులకు జ్ఞానబోధ చేసి వారి హృదయకవాటాలను తెరవవలసిన ఒక ఉపాధ్యాయుడు దానికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తించడం! సహజంగా నెమ్మదస్తులైన ఆ ఇద్దరు పెద్దమనుషులూ ఇట్లా కలవరపడడం ఎప్పుడూ చూడలేదు. వాళ్ళు వెంటనే ఒకరితో ఒకరు మాట్లాడుకుని విషయనిర్ధారణ చేసుకున్నారు.

మరుసటి శుక్రవారం సాయంత్రం వాళ్ళు యథాస్థానంలో కలుసుకున్నారు. ఫాదర్ బోడల్ కూడా వచ్చారు. మా ఉపాధ్యాయుడిని పిలిపించారు. చీకటి పడబోతోంది. మా నాన్నగారూ, శాస్త్రిగారూ ఆయనకు తమ అభిప్రాయాన్ని నిష్కర్షగా చెప్పారు. భారతదేశంలోని కొన్ని ఇతర ప్రాంతాలలో తలెత్తుతున్న మతవివక్ష ఇక్కడ ఎంతమాత్రమూ ప్రవేశించకూడదనీ, పిల్లలని అట్లా వేరుచేయడం తాము సహించబోమని కూడా చెప్పారు. మతం అనేది ఐకమత్యానికి కృషిచెయ్యాలిగానీ వేరుపరచడానికి కాదనీ ఇట్లా చిన్నారి మనసులలో వేర్పాటుభావాలు నాటవద్దనీ చెప్పారు.

ఇదంతా కూడా మా ఉపాధ్యాయునికి ఎంతో మర్యాదగా, హుందాగా చెప్పారు. దేశ భవిష్యత్తుకు వారసులైన పిల్లల బాధ్యత వహించే జ్ఞానవంతుడైన ఉపాధ్యాయుడిగా ఉండాలని ఆయన అనుకోవడంలేదా అని అడిగారు. అప్పటి వరకూ మౌనంగా నిలబడిన మా ఉపాధ్యాయుడు అప్పుడు నోరువిప్పి తను పిల్లలను వేరుచేయాలనుకున్నది నిజమే అని అంగీకరించాడు. అట్లా చేసినందువలన వచ్చే పరిణామాలనూ, పర్యవసానాలనూ గురించి ఆలోచించలేదన్నాడు. తనచుట్టూ ఉన్న సమాజం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ విధంగానే నిర్మితమై ఉన్నందువల్లనే అట్లా చేశాననీ, ఇందుకు భిన్నంగా తనకెవరూ చెప్పలేదనీ అన్నాడు. తను చేసిన తప్పు దిద్దుకుంటానని ప్రమాణం చేశాడు. ఆ మరునాడు తన తప్పు దిద్దుకున్నాడు కూడా.

ఆ ముగ్గురు మతపెద్దలూ ఒక తప్పును ఎంత దృఢచిత్తంతో సరిదిద్దారో నేను మొదటిసారి ప్రత్యక్షంగా చూశాను. ఆ సమస్య మరింత పెద్దది అయి ఊరంతా వ్యాపించకుండా త్వరగా దాన్ని పరిష్కరించారు. వాళ్ళ కార్యనిర్వహణా సామర్థ్యానికి అదొక ఉదాహరణగా నేను భావించాను.



**ఆలోచించండి - చెప్పండి**

1. రామనాథన్ వాళ్ళ నాన్నతో ఏం చెప్పాడు? ఎందుకు చెప్పాడు?
2. ఉపాధ్యాయుడిని పిలిపించి శాస్త్రిగారు ఏం చెప్పారు?
3. ఉపాధ్యాయుడు ఏమి చేయడానికి అంగీకరించాడు? ఎందుకు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) కింది అంశాలలో ఏదైనా ఒక అంశం గురించి మాట్లాడండి.

1) విద్యార్థులను తీర్చిదిద్దడంలో పాఠశాల పాత్ర.

2) మతసామరస్యం

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం ఆధారంగా ఈ కింది వాక్యాలు ఏ పేరాలో ఉన్నాయో సంఖ్యను రాయండి.

| వాక్యాలు | పేరా సంఖ్య |
|---|---|
| రామేశ్వరంలోని దేవాలయ ప్రాశస్త్యం వలన ఎప్పుడూ యాత్రికులుంటారు. | |
| అప్పుడు నాకు ఎనిమిదేళ్ళు. | |
| ఆయన మొదటి రోజు తరగతిలోకి రాగానే మా కుతూహలం పొంగి ప్రవహించింది. | |
| మా నాన్నగారూ, శాస్త్రిగారూ ఆయనకు తమ అభిప్రాయాన్ని నిష్కర్షగా చెప్పారు. | |

ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు సమాధానం రాయండి.

నేను (గిరి) నా స్నేహితుడైన రషీద్‌తో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న 'జహంగీర్ బాబా' దర్గాలో ఉర్సు ఉత్సవాలు చూడడానికి వెళ్ళాను. మొదట మేము దర్గాలో ఉన్న సమాధిని దర్శించుకుని వస్తుండగా, హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ఎందరో సంతోషంగా దర్శనానికి వచ్చారు. ఉర్సు ఉత్సవాలు చాలా ఆనందం కలిగించాయి. నా స్నేహితుని తల్లి మలీదాను, బగార అన్నం, పప్పుచారు చేసి తినిపించింది. నాకు చాలా నచ్చింది. అక్కడ కొనుక్కోడానికి చాలా ఆట వస్తువులున్నాయి. మతభేదం లేకుండా నేను వారితో కలిసి సంతోషంగా గడిపాను.

1) గిరి ఎవరితో కలిసి ఉర్సు ఉత్సవాలకు వెళ్ళాడు?
2) ఉర్సు ఎక్కడ జరిగింది?
3) జహంగీర్ బాబా దర్గా ఏ జిల్లాలో ఉన్నది?
4) రషీద్ వాళ్ళమ్మ ఏయే వంటలు వండింది?
5) దర్గాలోని సమాధిని దర్శించుకున్నది ఎవరు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) రామేశ్వరం పట్టణం గురించి ఐదు వాక్యాలు రాయండి.

2) "విద్యార్థికి కేవలం మార్కులు రావడమే ముఖ్యం కాదు." ఎందుకో వివరించండి.

3) సామరస్యపూర్వక వాతావరణం అంటే ఏమిటి?

4) డా॥ ఎ.పి.జె. అబ్దుల్‌కలాం గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) "నాణ్యమైన విద్య పెద్ద భవంతులలోనూ గొప్ప సౌకర్యాలతోనూ లభించేదికాదు. గొప్ప ఉపాధ్యాయులు ప్రేమతో చెప్పేదే మంచి చదువు" - అన్న కలాం మాటలను వివరించండి.

### సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది వాటిని గురించి రాయండి.**

1) మీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఆహ్వానపత్రం రాయండి.

( లేదా )

పాఠంలోని IV భాగంలోని మొదటి మూడు పేరాల ఆధారంగా 'సంభాషణలు' రాయండి.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) భీతి : ______________________

2) దృఢచిత్తం : ______________________

3) విశ్వాసం : ______________________

4) మర్యాద : ______________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) గీత గీసిన పదాలకు పర్యాయపదాలు రాయండి.

1) అతని దృష్టి అంతా ఉపాధ్యాయులపై ఉండేది.

2) గుడి పర్వతముపై ఉన్నది.

## వ్యాకరణాంశాలు

అ) కింది వాక్యాల్లో అసమాపక, సమాపక క్రియలను గుర్తించండి. వాటిని రాయండి.

1) రాము ఇంటికి వచ్చి అన్నం తిన్నాడు. ____________ ____________

2) ఫాతిమా బస్సు ఎక్కి కాలేజికి వెళ్ళింది. ____________ ____________

3) రాజు చెరువులోకి దిగి చేపలను పట్టాడు. ____________ ____________

4) కరీం మార్కెట్టుకు వెళ్ళి కూరగాయలు తెచ్చాడు. ____________ ____________

### సామాన్య వాక్యం

★ కింది వాక్యాలు చదువండి, పరిశీలించండి.

నితిన్ పరీక్షలు బాగా రాశాడు.

తుమ్మెదలు పువ్వులలోని తేనెను తాగాయి.

నెమలి నాట్యం చేస్తున్నది.

పై వాక్యాలలోని కర్త, కర్మ, క్రియలను గుర్తించండి.

ఇట్లా సాధారణంగా కర్త, కర్మ, క్రియ కలిగిన వాక్యాన్ని **'సామాన్య వాక్యం'** అంటారు.

### సంశ్లిష్ట వాక్యం

★ కింది వాక్యాలు చదువండి. వాటిని కలిపిరాసిన విధానం చూడండి.

- శిల్ప కాలేజికి వెళ్ళింది. శిల్ప చదువుకున్నది.
  శిల్ప కాలేజికి వెళ్ళి చదువుకున్నది.
- మైత్రి ప్రాజెక్టుపని చేసింది. మైత్రి అందరికీ చూపించింది.
  మైత్రి ప్రాజెక్టుపని చేసి, అందరికీ చూపించింది.

పై వాక్యాలలో కలిపి రాసినప్పుడు ఏం జరిగిందో చెప్పండి.

రెండు లేక మూడు వాక్యాలను కలిపి రాసేటప్పుడు చివరి వాక్యంలోని సమాపక క్రియ అట్లాగే ఉంటుంది. ముందు వాక్యాల్లోని సమాపక క్రియలు అసమాపక క్రియలుగా మారుతాయి. కర్త మళ్ళీ మళ్ళీ రాదు. ఇట్లా రాసిన వాక్యాన్ని **'సంశ్లిష్ట వాక్యం'** అంటారు.

ఆ) కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా రాయండి.

1) దీపిక అన్నం తిన్నది. దీపిక బడికి వెళ్ళింది.

______________________________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

2) మహేశ్ లడ్డూలు తెచ్చాడు. మహేశ్ లడ్డూలు అందరికీ పంచాడు.

_______________________________________________

3) నిన్న మా ఉపాధ్యాయుడు మా ఇంటికి వచ్చాడు. ఉపాధ్యాయుడు నేను బడికి ఎందుకు రాలేదని అడిగాడు.

_______________________________________________

4) నేను గాంధీజీ ఆత్మకథ చదివాను. నేను ఎన్నో మంచి విషయాలు తెలుసుకున్నాను.

_______________________________________________

### భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- వివిధ పత్రికల్లో వచ్చిన ప్రముఖ వ్యక్తుల వివరాలను సేకరించి, వాటి ఆధారంగా ఒక నివేదికను తయారుచేసి ప్రదర్శించండి.

**సూక్తి**

అసూయవల్ల అందరూ దూరమవుతారు.
ఆప్యాయతవల్ల అందరూ దగ్గరవుతారు.

## చదువండి - తెలుసుకొండి

**పిల్లల కోసం అబ్దుల్ కలాం చెప్పిన కొన్ని మంచి మాటలు**

- మనస్ఫూర్తిగా పనిచేయనివారు జీవితంలో విజయాన్ని సాధించలేరు.
- కలలు కనండి. వాటిని నిజం చేసుకోవడానికి నిరంతరం శ్రమించండి.
- మీ అపజయాలు తప్పటడుగులు కావు. అవి భవిష్యత్తులో మీరేమి చేయకూడదో తెలిపే పాఠాలు.
- మంచి పుస్తకం వందమంది మిత్రులకు సమానం. కాని ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానం.
- నీ విజయాన్ని అడ్డుకునేది నీలోని ప్రతికూల ఆలోచనలు. కింద పడ్డామని ప్రయత్నం ఆపితే చేసే పనిలో ఎన్నటికీ విజయం సాధించలేము.
- కష్టాలు నిన్ను నాశనం చేసేందుకు రాలేదు. నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నీవు నిరూపించుకునేందుకు వచ్చాయి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

చదువండి | బంగారు పాప | ఆనందించండి

# బంగారు పాప

ప్రజ్ఞ చాలా తెలివైన అమ్మాయి. బడిలో టీచర్లకు, ఇరుగుపొరుగు వాళ్ళకు, తోటిపిల్లలకు ఆమె అంటే ఎంతో ఇష్టం. ప్రజ్ఞవాళ్ళ నాన్న అప్పుడప్పుడు ఆమెకు ఒక రూపాయి ఇస్తూండేవాడు. వాటిని ప్రజ్ఞ ఖర్చు పెట్టకుండా దాచుకొనేది. ఆ డబ్బులతో 'కీ' ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొనుక్కోవాలని ఆమె కోరిక.

ప్రజ్ఞ బడికి వెళ్ళే తోవలో ఒక చెట్టు కింద రహీమ్ అనే ఒక వృద్ధుడు బొమ్మల దుకాణం పెట్టాడు. పిల్లలందరూ ఆయనను "రహీమ్ తాత" అని పిలుస్తారు. ఆయన కొయ్యబొమ్మలు చెక్కుతున్నాడు. జిరాఫీ, ఏనుగు, కోతి, పులి బొమ్మలు చాలా బాగున్నాయి. ప్రజ్ఞ వాటిని చూస్తూ నిలుచుంది. "ఏమి కావాలి పాపా?" అన్నాడు తాత. "నీ దగ్గర కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ ఉందా?" అని అడిగింది. "లేదమ్మా, అది చాలా ఖరీదైన బొమ్మ. పట్నంలో ఉంటుంది" అన్నాడు. "పోనీలే తాతా, ఈ బొమ్మలు చాలా బాగున్నాయి. ఎంత?", అని అడిగింది పాప. "అమ్మో! ఇవి అన్నీ చాలా ఖరీదు. ఇవన్నీ నువ్వు కొనలేవు. నువ్వు ఆడుకోడానికి బొమ్మలు కావాలికదా! రోజూ ఇక్కడకు వచ్చి ఆడుకో" అన్నాడు రహీంతాత. పాప చాలా సంబరపడింది.

పాప రోజూ రహీమ్ తాత దుకాణం దగ్గరకు వచ్చి ఆడుకొనేది. తాతకు బొమ్మలు చేయడంలో సాయపడేది. ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. ప్రజ్ఞ రానిరోజు తాతకు ఊసుపోయేది కాదు. ఆ రోజు ఆదివారం. ఉదయమే వచ్చింది ప్రజ్ఞ. తాతకు బోలెడన్ని కబుర్లు చెబుతూ ఆడుకుంటూ ఉంది. "తాతా! నా పుట్టిన రోజు ఏప్రిల్ 23. మా నాన్నగారు కొత్తబట్టలు కొన్నారు. డబ్బులు చాలా దాచాను. ఈసారి కీ ఇచ్చే విమానంబొమ్మ కొంటాను. నీకు చూపిస్తాను. నిన్ను కూడా ఆడిస్తాను" అంది ముద్దు ముద్దు మాటలతో. తాత తన పని చేసుకొంటూ ప్రజ్ఞ మాటలు వింటున్నాడు.

తాత చెక్కుతున్న కర్రముక్క పెళుసుగా ఉందేమో, చిన్న కర్రముక్క విసురుగా ఎగిరింది. ఎగిరివచ్చి తాత కంటికి తగిలింది. రక్తం ధారాపాతంగా కారుతూ ఉంది. ప్రజ్ఞ పరిగెత్తుకెళ్ళి ఇరుగుపొరుగువాళ్ళను పిలుచుకొని వచ్చింది. డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళారు. పరీక్ష చేశారు. మందులిచ్చి, "కళ్ళజోడు వాడాలి. లేకపోతే కంటికి ప్రమాదం" అని చెప్పారు. పాప ఈ మాటలు విన్నది. ఇంటికి వెళ్ళి తను దాచుకున్న డబ్బులు తెచ్చింది. కళ్ళజోడు ఇమ్మని అడిగింది. డాక్టరుగారు ఈ డబ్బులకు కళ్ళజోడు రాదని చెప్పారు. పాప విచారించింది. ఏం చెయ్యాలో తోచలేదు. ఎలాగైనా తన పుట్టినరోజునాటికి కళ్ళజోడు కొనాలని నిర్ణయించుకుంది. నాన్నగారిచ్చిన డబ్బులు కూడబెట్ట సాగింది.

తాత, పాపపుట్టిన రోజుకు కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొందామని డబ్బు దాచాడు. ఇప్పుడు కళ్ళజోడు అవసరమైంది. కళ్ళజోడుకూ కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మకూ డబ్బు సరిపోదు. తాత ఆలోచించి కీ ఇచ్చే విమానం బొమ్మ కొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన పాప ఉదయమే వచ్చింది. "ప్రజ్ఞా! కళ్ళు మూసుకో" అన్నాడు తాత. పాప కళ్ళు మూసుకొంది. కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ నేలమీద పెట్టాడు. కళ్ళు విప్పమన్నాడు. విమానం బొమ్మను చూసి పాప ఎగిరి గంతేసింది.

పాప తాతను కళ్ళు మూసుకోమంది. తాత కళ్ళు మూసుకున్నాడు. కళ్ళద్దాలు పెట్టింది పాప. కళ్ళు తెరిచి చూశాడు రహీంతాత. ఆనందంతో అతని కళ్ళనుంచి నీళ్ళు కారాయి. తాత, పాప మంచితనాన్ని పొగిడాడు. పాపకోసం వచ్చిన వాళ్ళ నాన్నకు ఈ విషయం తెలిసింది. ఆయన చాలా ఆనందించాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 3. వర్షాలు

– డా॥ వానమామలై వరదాచార్యులు

**కింది బొమ్మను చూడండి**



**ప్రశ్నలు**

1. చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు?
2. మీరు ఎప్పుడైనా ఇలా చేశారా?
3. వర్షం పడుతుంటే ఎవరెవరు ఏమేం చేస్తారో చెప్పండి?

**పాఠం ఉద్దేశం**

వర్షం కురవడం వల్ల పశుపక్ష్యాదులు, మనుష్యులు పొందే ఆనందాన్ని గురించి తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. గేయం పాడుకోవడానికి అనువైనది. ఈ పాఠం డా॥ వానమామలై వరదాచార్యులు రాసిన 'విప్రలబ్ధ' అనే గేయసంపుటిలోనిది.

## కవి పరిచయం



16-08-1912


30-10-1984

డా॥ వానమామలై వరదాచార్యులు వరంగల్ అర్బన్ జిల్లాలోని మణికొండలో జన్మించాడు. ఈయన నివాసస్థలం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు. పోతన చరిత్రము, మణిమాల, వ్యాసవాణి, రైతుబిడ్డ మొదలగు అరవై నాలుగుకు పైగా రచనలు చేశాడు. అభినవ పోతన, అభినవ కాళిదాసు, మధురకవి అనే బిరుదులందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వారి పురస్కారం, వారణాసివారి 'విద్యావాచస్పతి' పురస్కారం అందుకున్నాడు.

## విద్యార్థులకు సూచనలు

- బొమ్మలు చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే గేయాన్ని, దాని భావాన్ని శ్రద్ధగా వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలతో పోల్చుకొండి.
- గేయాన్ని మీరు కూడా రాగంతో పాడండి.
- గేయాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA



I

వచ్చెను వచ్చెను వర్షాలు మా వసుధారాణికి తలబ్రాలు
విచ్చిన పూలై ప్రజాముఖమ్మున వెల్లివిరిసెను మురిపాలు
కత్తులు కత్తులు కలిసిన యట్టుల
ఉత్తర దిక్కున ఉరిమింది, కనుపాపల చెక్కని మెరిసింది
గడగడ గడగడ దివి ఉరిమింది
చకచక చకచక దిశ మెరిసింది,
చలిగాడుపు రివరివ విసిరింది ॥ వచ్చెను ॥

**ఆలోచించండి - చెప్పండి**

1. వర్షపు చినుకులు ఎట్లా పడుతున్నాయి?
2. అందరి ముఖాలు ఎట్లా ఉన్నాయి?

పాడు కరవులకు బాణాలు మా
పంట చేలకివి ప్రాణాలు మా
కాపు కన్నులకు ముత్యాలు వరి
కర్రల నోళ్ళకు చనుబాలు ॥ వచ్చెను ॥

II

కోడెనాగులై ఉరికే వాగులు
క్షీరధారలై పారే తోగులు
భూసతి వానల తానములాడి
పచ్చిక కోకల పైట సవరించె ॥ వచ్చెను ॥




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మదవృషభమ్ములు కొమ్ముల గ్రుమ్ముచు
మట్టిని జిమ్ముచు అంకెవేయగా
ముదితమయూరం పింఛము విప్పి
ముద్దుగ నాట్యం సలిపింది. ॥ వచ్చెను ॥

**ఆలోచించండి – చెప్పండి**

1. వర్షపు నీరు ఎలా ప్రవహిస్తున్నది?
2. ఎద్దులు ఏం చేస్తున్నాయి?




**III**

ఆరవేసిన చీరలవోలె
తూరుపుగట్లం దావులు మేసె
నడిచే నల్లని గండ శిలలవలె
పడమటి గట్లను గేదెలు మేసె
॥ వచ్చెను ॥

**ఆలోచించండి – చెప్పండి**

1. ఆవులు, బర్రెలు ఎలా కనిపిస్తున్నాయి? ఏం చేస్తున్నాయి?
2. రైతు ఎలా కనిపిస్తున్నాడు? ఎందుకు?



కమ్మగొడుగుతో కాపు ఛత్రపతి
చేలలోన భూపాలుండయ్యె
పశుపతియై ములుకోలను బూని
కరువుల పాలిటి కాలుండయ్యె ॥ వచ్చెను ॥

SCERT TELANGANA

## సారాంశం

భూమి ఒక రాణి. ఆమె తలపై వర్షపు చినుకులు తలంబ్రాలుగా పడుతున్నాయి. అందరి ముఖాలు పువ్వుల లాగా విచ్చుకున్నాయి. మేఘాలు కలిసినప్పుడు కత్తులు రెండు కలిసినట్లుగా ఉరుము ఉరిమింది. మెరుపులు మెరిసాయి. ఆ కాంతికి కళ్ళు జిగేలుమన్నాయి.

వర్షం పంటలకు ప్రాణం పోస్తుంది. కరువును పోగొడుతుంది. వాగులు కోడెనాగులై, వంకలు పాలధారలై ప్రవహిస్తూ, పొంగిపొర్లుతున్నాయి. వర్షానికి తడిసిన నేల పచ్చదనంతో నిండింది. అది భూదేవికి ఆకుపచ్చని చీరకట్టినట్లుగా ఉన్నది.

వర్షంపడుతుంటే ఎద్దులు కొమ్ములతో కుమ్ముతూ, మట్టిని ఎగజిమ్ముతూ, ఱంకెలు వేస్తున్నాయి. నెమలి సంతోషంతో పురివిప్పి అందంగా నాట్యం చేస్తున్నది.

ఆరవేసిన చీరల వలె కనిపించే ఆవులు, తూర్పువైపు మేస్తున్నాయి. నడుస్తున్న నల్లని కొండరాళ్ళవలె కనిపించే బఱ్ఱెలు పడమటివైపు మేస్తున్నాయి.

వర్షానికి తాటికమ్మతో చేసిన గొడుగును పట్టుకున్న రైతు తన పొలమనెడి సామ్రాజ్యానికి చక్రవర్తిలా వెలుగుతున్నాడు. చేతిలో ములుగర్రను పట్టుకున్న అతడు పశుపతివలె (శివుడు) అనిపిస్తున్నాడు. చేతిలో దండము ధరించి కరువును పోగొట్టే యముడిలాగా కనబడుతున్నాడు.

## ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) వానలు పడకుంటే ఏం జరుగుతుంది?

ఆ) గేయాన్ని రాగంతో పాడండి,

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) గేయంలోని ప్రాసపదాలను గుర్తించి రాయండి.**

ఉదా: ఉరిమింది - మెరిసింది



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**ఆ) పాఠాన్ని చదువండి. పాఠం ఆధారంగా కవి వేటిని వేటితో పోల్చాడో జతపరచండి.**

| | |
|---|---|
| కోడెనాగులు | గేదెలు |
| గండ శిలలు | ఛత్రపతి |
| పచ్చిక | పారే తోగులు |
| కాపు | ఉరికే వాగులు |
| క్షీరధారలు | కోక |

**ఇ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

గతంలో ఆడిన ఆటలు ఇప్పుడు లేవు. ముందు గిల్లిదండ, గచ్చకాయలు, ఓమనగుంతలపీట, చెమ్మ-చెక్క, దాగుడుమూతలు, పాచికలు, తొక్కుడు బిళ్ళ, రింగులాట, తాడాట ఆడుకునేవాళ్ళం. ఈ రోజుల్లో పిల్లలు టి.వి., సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లతోనే గడుపుతున్నారు. ఏ ఆటలు ఆడాలన్నా టి.వి., కంప్యూటర్‌లతోనే ఆడుకుంటున్నారు. శారీరకంగా శ్రమకలిగించని ఆటలనే ఆడుకుంటున్నారు. ఎక్కువసేపు టి.వి. కంప్యూటర్‌లతో గడుపుతున్నారు. అందుకే కంటిచూపుపాడై చిన్నతనంలోనే అద్దాలు వాడుతున్నారు. కాబట్టి శారీరక శ్రమను కలిగించే ఆటలను ఆడాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

**ప్రశ్నలు :**

1) గతంలోని కొన్ని ఆటల పేర్లు రాయండి.

2) ఈ రోజుల్లో పిల్లలు వేటి ద్వారా ఆటలు ఆడుతున్నారు?

3) కంటి చూపు ఎందుకు పాడవుతున్నది?

4) ఆరోగ్యాన్ని ఎట్లా పొందాలి?

5) పై పేరా ద్వారా మీరేం తెలుసుకున్నారు?

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) వాన పడుతుంటే మీకు ఏం చేయాలనిపిస్తుంటుంది?

2) వాన పడ్డప్పుడు మీ ఇంట్లో, ఇంటిబయట వీధులు ఎట్లా ఉంటాయి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

3) కవి వానచినుకులను దేనితో పోల్చాడు? ఎందుకు?

4) వానకు రైతుకు గల సంబంధం గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

## సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది గేయాన్ని పొడిగించి రాయండి.**

1) పోదాం పోదాం పల్లెకు పోదాం

పల్లెను చూసి పరవశించుదాం

చుట్టూ ఎత్తుగ కొండలుంటవి

పచ్చ పచ్చని పొలాలుంటవి ....................

______________________________

______________________________

______________________________

______________________________

## III భాషాంశాలు

### పదజాలం

**అ) గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1) చెట్లు, చేమలు, కొండలు, వాగులతో ఈ వసుధ ఎంతో అందంగా కనిపిస్తున్నది. ____________

2) మయూరం పురి విప్పి నాట్యం చేస్తున్నది. ____________

3) కాడికి రెండువైపులా 'వృషభాలు' కడతారు. ____________

**ఆ) కింది పదాలు సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.**

1) గడగడ : ______________________________

2) చకచక : ______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇ) కింది ప్రకృతులకు వికృతులు రాయండి.

1) నాట్యం ______________

2) స్నానము ______________

3) పశువు ______________

## వ్యాకరణాంశాలు

అ) కింది పదాలను విడదీసి రాయండి.

1) బలమెవ్వడు = ______________ + ______________

2) సురేంద్ర = ______________ + ______________

3) తోయంబైన = ______________ + ______________

ఆ) కింది పదాలను కలిపి రాయండి.

1) జనులకు + అడ్డము = ______________

2) చేలకు + ఇవి = ______________

3) తానములు + ఆడి = ______________

ఇ) కింది వాక్యాలను సూచించిన కాలములోకి మార్చి రాయండి.

1) నెమలి నాట్యం చేస్తున్నది. (భూతకాలం)

______________________________

2) రైతు పొలానికి వెళ్ళాడు. (వర్తమాన కాలం)

______________________________

3) ఆవులు గడ్డి మేస్తున్నాయి. (భవిష్యత్కాలం)

______________________________

### భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- వర్షానికి సంబంధించిన గేయాలు / చిత్రాలు సేకరించండి. వాటిని సంకలనంగా రూపొందించి తరగతిలో ప్రదర్శించండి.

**సూక్తి**

ప్రకృతిని ప్రేమించు, కాపాడు, అది నీకు సహకరిస్తుంది. సంరక్షిస్తుంది.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 4. బకాసురుడి విందు

- పోల్కంపల్లి శాంతాదేవి

కింది బొమ్మను చూడండి



**పాఠం ఉద్దేశం**

వరకట్నం అనే దురాచారం సమాజంలో పెద్ద సమస్యగా మారింది. ఆడపిల్లకు పెళ్ళి చేయడం తల్లిదండ్రులకు పెద్ద భారంగా మారిపోయింది. ఇటువంటి దురాచారాలను రూపుమాపటానికి నేటి ఆడపిల్లలే నడుంబిగించాలని చెప్పటం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

**ప్రశ్నలు**

1. పై చిత్రంలో ఏమేమి ఉన్నాయి?
2. ఈ బొమ్మ దేనికి సంబంధించింది?
3. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' అనే ప్రక్రియకు చెందినది. ఒకరు చెప్తుతుండగా ఇతరులు ఆసక్తితో వినేది కథ. ఈ పాఠం పోల్కంపల్లి శాంతాదేవి రాసిన 'మరణం అంచున మందహాసం' అనే కథల సంపుటిలోనిది.

## రచయిత్రి పరిచయం



పోల్కంపల్లి శాంతాదేవి వనపర్తి జిల్లా వనపర్తిలో 1942లో జన్మించింది. ఆమె 75 కథలు, 62 నవలలు రచించింది.

తెలుగు విశ్వవిద్యాలయం నుండి 'ఉత్తమ రచయిత్రి పురస్కారం', అభినందన సంస్థ నుండి 'మాదిరెడ్డి సులోచన స్మారక పురస్కారం' వంటి గౌరవాలను పొందింది.

'స్త్రీ చైతన్య స్రవంతి' పేరుతో సంస్థను స్థాపించి మహిళాభ్యుదయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠ్యసారాంశాన్ని వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను సారాంశంతో పోల్చుకొండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేదో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

I

లీలకు ఈ రోజు మొదటిసారి పెళ్ళిచూపులు. ఒక మధ్యతరగతి అమ్మాయి పెళ్ళి చూపుల ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతాయో అలాగే జరిగాయి.

పిల్లను శల్యపరీక్ష చేస్తున్నట్లుగా. నిర్భయంగా కళ్ళు పత్తికాయలు చేసుకొని చూశాడు వరుడు. పిల్ల ఓరగా అయినా స్పష్టంగానే చూసింది.

"ఇంట్లోకి వెళ్ళమ్మా!" లీల తండ్రి నారాయణరావు చెప్పాడు.

"ఆఁ ఇక ఇచ్చిపుచ్చుకోవడాల సంగతి మాట్లాడుకొందామా?" మధ్యవర్తి వ్యవహారంలోకి దిగాడు.

"పిల్ల నచ్చిన తరువాత కదా?"

"చెప్పవయ్యా, సుధాకర్! పిల్ల నచ్చిందా?!





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

"ఆఁ" సంతృప్తితో తలాడించాడు. "కొంచెం ఆ పళ్ళు ఎత్తులేకపోతే బాగుండేదండీ! అయిన పర్వాలేదనుకోండి నాకు నచ్చింది!"

పక్క గదిలో తలుపు పక్కనే నిలబడి ఉంది లీల. వరుడు అంత నిర్మొహమాటంగా, ఏమనడానికైనా తనకు హక్కు ఉన్నట్టుగా తన పళ్ళమీద కామెంట్ చేయడం నచ్చలేదు. ఆ పిల్ల ఒళ్లు మండిపోయింది.

"ఏమ్మా? అబ్బాయి నచ్చాడా?" అని తనను అడగరేం?

"ఆయన కళ్ళు అంత మిడిగుడ్లలా ఉన్నాయేం? అయినా పర్వాలేదు. నచ్చాడు" అని చెప్పేది,

పెద్దల వ్యవహారం చాలా నిర్మొహమాటంగా ఖచ్చితంగానే నడిచింది.

వరుని రేటు పదివేలుగా తేలింది. ఇంకా ఆడపిల్లల లాంఛనాలు, అవీ ఇవీ...

నారాయణరావు ముఖం కొంచెం పాలిపోయింది. ఆయన అయిదువేల నగదూ, ఉంగరం, గడియారం లాంటి లాంఛనాలైతే తనవల్ల అవుతుందనుకున్నాడు. ఆ మాటే తేల్చి చెబితే ఈ సంబంధం ఇప్పుడే బెడిసికొడుతుందేమోనన్న జంకుతో.

"ఆదివారం నేనక్కడికి వస్తాను! అప్పుడు అన్నీ మాట్లాడుకుందాం" అన్నాడు.

పెళ్ళిచూపుల కార్యక్రమం ముగిసిపోయింది.

**ఆలోచించండి - చెప్పండి**

1. ఆడపిల్లల పెండ్లి కోసం పెళ్ళిచూపులు ఏర్పాటుచేయడం సరైందేనా? ఎందుకు?
2. లీలకు ఎందుకు ఒళ్ళు మండింది? ఇది సరైందేనా?
3. తల్లిదండ్రులు లీల అభిప్రాయం తెలుసుకొన్నారా? దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

◈ ◈ ◈

## II

"ఏమిటే నువ్వు మాట్లాడేది?" లీల తల్లి విడ్డూరంగా అడిగింది.

"వరకట్నం పదివేలు కాదు!... కట్నం పేరుతో అతడు ఒక్కపైసా తీసుకొన్నా నేనతడిని చేసుకోను!" లీల ఖచ్చితంగా చెప్పింది.

"కట్నం ఇవ్వకపోతే అతడెందుకు చేసుకొంటాడే నిన్ను? రంభవని చేసుకొంటాడా? మినిస్టర్ బిడ్డవని చేసుకొంటాడా?" ఆమె తీవ్రంగా అంది.

"చేసుకోకపోతే సరే."

"పెళ్ళీ పెటాకులు లేకుండా మా గుండెలమీద కుంపటిగా ఉండిపోతానంటావా!"

నా కంటే అయిదేళ్ళు పెద్దవాడు అన్నయ్య! వాడుకాని గుండెల కుంపటి నేనయ్యానా?"



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

"వాడికీ నీకూ పోలికేమిటే? వాడు మగాడు. ఏనుగు చచ్చినా వెయ్యే. బతికినా వెయ్యే అన్నట్టు మగాడు పెళ్లి చేసుకొన్నాసరే, చేసుకోకపోయినాసరే.

"మన జాతిని మనమే కించపరచుకోవడం ఎందుకమ్మా? మగాడి అండ ఆడదానికి ఎంత అవసరమో, ఆడదానితోడు మగాడికి అంతే అవసరం. ఆడది సంపాదించుకోనన్నాళ్ళు అతడి గొప్పతనం చెల్లింది కాని, ఇప్పుడు ఆడది సంపాదించుకొంటోంది. అతడి పప్పులేం ఉడకవు."

"బాగుందమ్మా వాదం! సంపాదనే సమానత్వం తీసుకవస్తుందా? నువ్వు కట్నం ఇచ్చి అతడిని పెళ్ళిచేసుకోకపోతే అతడికి పెళ్ళి కాదనా? మధ్యవర్తి చెప్పనే చెప్పాడు. మీ నాన్నగారిని చాటుకు పిలుచుకొని. సిరిపురం వాళ్ళు పన్నెండు వేలు ఇచ్చి రెండెకరాల పొలం వ్రాసిచ్చి, పట్నంలో ఇల్లు కొనిస్తామని వెంటపడ్డారట. తొందరగా సంబంధాన్ని నిశ్చయం చేసుకోకపోతే చేయిదాటి పోతుందట. ఇంత మంచి సంబంధం చేజార్చుకోవడం మీ నాన్నకు ఇష్టంలేదు. అందుకే ఆ పల్లెలో ఆ రెండెకరాలు బేరం పెట్టడానికి వెళ్ళారు."

"మిమ్మల్ని సర్వనాశనం చేసే ఈ పెళ్ళి నేను చేసుకోను! నన్ను ఎక్కువగా బలవంతం పెడితే నా శవమే చూస్తారు!"

లీల విసురుగా గదిలోకి వెళ్ళిపోయింది.

◈ ◈ ◈

ఆరేడిళ్ళు వాడుకొనే నూతి దగ్గర ఆడంగుల సంభాషణ ఇలా సాగుతోంది.

"విన్నావా, పిన్నీ! మొన్న సుశీలమ్మ కూతురికి పెళ్ళిచూపులయ్యాయా...! వాళ్ళు పదివేల కట్నం లాంఛనాలు గట్రా అడిగారట, తండ్రి ఎలాగో తంటాలుపడి ఇవ్వడానికి సిద్ధపడితే, కట్నం తీసుకొనే వరుణ్ణి నేను చేసుకోను పొమ్మందట, ఆ పిల్ల!"

"ఆ ఎత్తుపళ్ళకే అడిగి ఉంటారు పదివేలు." కిసుక్కున నవ్వు. "ఈవిడేమైనా తిలోత్తమా? ఊర్వశా? లేక పెద్ద ఉద్యోగస్తురాలా? వాళ్ళ నాన్న ఇండియా ప్రధానా? "నువ్వే ఒక కట్నం! వేరేకట్నమేల భామా!" అని ఆ వరుడు ముందుకురావడానికి? ఈవిడొక్కతి మీదినుండి ఊడిపడింది కాబోలు!"

"ఆ పిల్లదంతా మగరాయుడి పోజులెద్దూ! రిజల్టు వస్తూనే ట్రైనింగ్‌కు వెళుతుందట, ఉద్యోగం చేస్తుందట!"

"చేయనీ! ఎంతమంది చేయడంలేదు! తనేమిటో ప్రత్యేకంగా పుట్టుకొచ్చినట్టు కట్నం తీసుకొనేవాడిని పెళ్లిచేసుకోననడమేమిటి? ఆ పిల్లవాడికి కట్నం ఇచ్చి ఇంకెవ్వరూ పెళ్ళి చేయరనా?"

"మళ్ళీ ఎవరితోనూ అనకు కాని, మా రమణిని ఆ పిల్లవాడికి ఇద్దామనుకొంటున్నాం. నారాయణరావుకు పోటీ వెళ్ళినట్టు అప్పుడే ఎందుకు అడగాలని ఊరుకొన్నాం. అటో, ఇటో తేలుతూనే వాళ్ళు అడిగిన దానికి ఓ రెండువేలు ఎక్కువిచ్చి చేసినా బాధలేదు. రాజాలాంటి సంబంధమాయె! ఉద్యోగం చేస్తున్నాడు. పైగా పల్లెలో పొలం, ఇల్లు ఉన్నాయి. మనకు తగిన సంప్రదాయం కూడా."



SCERT TELANGANA

ఈ సంభాషణలో పాల్గొని కిసుక్కున నవ్వినావిడే తన పాత్ర మినహాయించుకొని అందరి మాటలూ సుశీలమ్మ చెవిలో వేసింది. "ఆ రాధమ్మ గుంటకాడి నక్కలా కాచుక్కూర్చుంది. మీరు పిల్లమాట విని అంత మంచి సంబంధం పోగొట్టుకోకండి వదినా! నయానో, భయానో ఒప్పించండి ఆ పిల్లను!"

సుశీలమ్మ కంటనీరు పెట్టుకొని, పమిటతో తుడుచుకొంటూ "ఏం చేయనమ్మా? బొత్తిగా పెడసరం పిల్ల అయింది. బలవంతం చేస్తే చస్తానంటూంది?" అంది.

◈ ◈ ◈

**ఆలోచించండి - చెప్పండి**

1. కట్నం తీసుకొనేవాడిని పెళ్లి చేసుకోనని లీల అన్నది కదా! లీల అభిప్రాయాన్ని మీరు సమర్థిస్తారా? ఎందుకు?
2. "ఆడపిల్లను గుండెలమీద కుంపటి" అని భావించడం సరైందేనా? ఎందుకు?
3. ఆడవాళ్ళు కూడా ఎందుకు చదువుకోవాలి? సంపాదించుకోవాలి?

## III

నారాయణరావు పల్లె నుండి అప్పుడే తిరిగి వచ్చాడు. ఆయన ముఖం వాడిపోయి అలసట సూచిస్తుంది. అయినా పని సాధించుకు వచ్చిన ఉత్సాహం ఆయన దాచుకోలేకపోతున్నాడు.

"ఒకేసారి వారం రోజులు వెళ్ళారే? ఈ పూటొస్తారు. ఆ పూటొస్తారు అని మూడు రోజుల నుండి మీ కోసం చూస్తున్నాను."

"పోయిన పని కానిదే ఎలా వస్తాను? డబ్బు చేతిలో వేసుకొనే వచ్చాను. మనం ఇదో అదో అని తాత్సారం చేస్తే ఆ సంబంధం కాస్తా జారిపోతే..."

"ఇల్లు అలుకగానే పండుగ కాదు లెండి" అంటూ ఆవిడ ముఖం ముడుచుకొని భర్తకు స్నానానికి నీళ్ళు తోడబోతూ, "ఇవాళ ఎక్కడి నుండో మీకు ఉత్తరం వచ్చింది. అల్మారాలో ఉంచాను చూడండి" అంది.

నారాయణరావు అల్మారా తెరిచి కవరు తీసుకొన్నాడు. "వస్తామని, ఇంకా రాలేదేమిటని రాశారేమో! ఒకేసారి కట్నం డబ్బు తీసుకువెళ్ళి, వాళ్ళ చేతిలో పెట్టి, ఏకంగా ముహూర్తం పెట్టుకురావాలి!"

కవరు చించి ఉత్తరం బయటికి తీశాడు.

"శ్రీ సుధాకర్ రావుగారికి.

నమస్కారం.

నా ఎత్తుపళ్ళమీద మీరు కామెంటు విసరినప్పుడు మీరు కొంచెం సోషల్‌గా ఉంటారనిపించింది. తరువాత తెలుపుతామని బెట్టుచేయకుండా పెళ్ళిచూపుల రోజే మీ అభిప్రాయం (నేను నచ్చానని) చెప్పడం దాన్ని బలపరిచింది. కాని, పెద్దమనుషులు కట్నకానుకలు మాట్లాడుకొంటున్నప్పుడు మీరు మౌనం వహించడం చూస్తే నా ఊహ తలకిందులైంది.

మీరు చదువుకొన్నారు. ఉద్యోగం చేస్తున్నారు. వెనక స్థిరాస్తివుంది. మీకెందుకింకా మీకు కాబోయే భార్య సర్వలాంఛనాలతో రావాలన్న కోరిక?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మా స్థితిగతులేమిటో మీకు తెలియకపోతే నేను చెబుతాను!

మా నాన్నగారు మధ్యతరగతి గృహస్థు. నా తర్వాత ఆడపిల్లలున్నారు పెళ్ళిళ్ళకు. చదువులకు మగపిల్లలున్నారు. ఏ నెల కానెల తల భారమయ్యే ఖర్చుతో సతమతమయ్యే సంసారి మా నాన్నగారు.

అతడి నుండి మీరు పదివేల కట్నం, గట్రా అడిగారు!

ఎక్కడి నుండి తెస్తారు అంత డబ్బు?

తిండిగింజల కాధారమైన పొలం అమ్ముతున్నారు.

నా ఒక్కదాని పెళ్ళికే ఈ ఆస్తి అమ్మితే ముందు పిల్లల భవిష్యత్తు ఏమిటి?

భారతంలో ఓ కథ ఉంది.

బకాసురుడనే ఓ రాక్షసుడు ఉంటాడు. వాడు రోజూ ఊరిమీదపడి చేతికందిన వాడిని పట్టుకొని కరకర నమిలేస్తుంటే ఊరంతా హడలిపోయి వాడితో ఒక ఒప్పందం చేసుకొంటారు. నిత్యం ఓ బండెడన్నం, బండికి కట్టిన దున్నలు, బండికట్టుకొని వెళ్ళిన మనిషి వాడికాహారం అవుతారని, ఇలా విచ్చల విడిగా ఊరిమీదపడి తినకూడదని!

బకుడు ఒప్పుకుంటాడు.

బకుడి విందు వంతు ప్రకారం నిత్యం ఒక్కో ఇంటికి వస్తూంటుంది.

వంతు తగిలిన ఇంటివారి శోకం వర్ణించడం ఎవరి తరం?

అలాంటి శోకమే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులూ అనుభవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

బండిలో అన్నం, బండికి కట్టిన జీవాలు, బండితోలిన మనిషీ వాడికాహారమైపోయినట్టే – ఒక ఆడపిల్ల పెళ్ళిచేసి పంపేటప్పటికి వరకట్నమనే ఈ బకుడికి ఆహారమౌతున్నారు ఆడపిల్ల తల్లిదండ్రులు. ఆడపిల్లను అత్తవారింటికి పంపి సర్వం కోల్పోతున్నారు.

ఆనాడు బకుడి వధకు భీముడిని పంపింది కుంతీదేవి!

వరకట్నమనే ఈ బకుడి సంహారానికి ఇంకా భీముడు పుట్టలేదు.

పిల్ల తల్లిదండ్రుల శాపనార్థాలేవీ ఈ బకుణ్ణి కించిత్ కూడా బాధించడం లేదు. వాడు విజయగర్వంతో వీగిపోతూనే ఉన్నాడు. ఈ బకుడికి ఆహారమయ్యే వంతు ప్రతి ఇంటికీ వస్తూనే ఉంటుంది.

మిమ్మల్ని సంస్కారం చూపమని అడగడం తెలివి తక్కువ.

స్త్రీకి పురుషుడి అండ ఎంత అవసరమో అతడికీ ఆమె తోడు అంతే అవసరం!

ఈ తంతంగానికి ప్రతి మధ్యతరగతి కన్యాదాత బలైపోతున్నాడు.

వివాహపు తంతు ముగిసేసరికి ఇరువైపులా ఎంత మిగులుతుందని చూసుకొంటే వధువు ఒంటిమీద కొద్దిగా నగలు, పట్టుచీరలు, వరుడికి సూటూ బూటూ గడియారం లాంటివి. కట్నాలు, కానుకలు పట్టుకురాలేక బంధువులకు అగచాట్లు!





SCERT TELANGANA

బంధువులు రాకపోతే, భజంత్రీలు మోగకపోతే వధువు మెడలో పడే ఆ మూడుముళ్ళు గట్టిగా పడవా? ఆ సంబంధం గట్టిగా నిలవదా?

ఈ ఆచారాలు ఒకనాడు ఏదో ఒక ఉద్దేశంతో, ప్రయోజనం కోసమే ఏర్పడి ఉండొచ్చు. ఈనాడు మనది బీదదేశం. ప్రతి పైసా అమూల్యంగా వాడుకోవలసిన ఈ రోజుల్లో అర్థంలేని ఈ ఆచారాలవల్ల ఎంతో డబ్బు వ్యర్థమైపోతూంది! ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అర్థంలేని, ప్రమాదకరమైన ఆచారం!

నిజంగా నేను మీకు నచ్చితే, నా భావాలను మెచ్చితే కానీ కట్నం లేకుండా రెండు పూల దండలతో నన్ను పెళ్ళిచేసుకోండి! ఉంటాను - లీల."

**ఆలోచించండి - చెప్పండి**

1. "ఇల్లు అలుకగనే పండుగకాదు" అంటే ఏమిటి?
2. ఉత్తరం ఎవరు ఎవరికి రాశారు? ఎందుకు?
3. 'బకాసురుడి కథ'ను చెప్పండి.

## IV

నారాయణరావుకు ఒళ్ళు మండుకొచ్చింది. మర్యాదస్తుడు కాబట్టి ఈమె చేసిన ఘనకార్యానికి తిరిగి దుయ్యబట్టకుండా, ఆ ఉత్తరం తనకే పంపించి ఊరుకొన్నాడు! ఇంకే ఉత్తరమూ లేదందులో.

"లీలా!" పిలుపుకాదు, గర్జన.

"ఏమిటి నాన్నా?"

ఆయన కూతురు ముఖంలోకి ఎగాదిగా చూశాడు.

"ఏమిటి నాన్నా? అలా చూస్తావు?"


"ఇంత గొప్పదానివి ఎప్పుడు అయిపోయావా అని!"

తండ్రి చేతిలో ఉత్తరం చూస్తూనే, సుధాకరరావు ఏదో రాశాడని తెలుసుకొంది లీల. కాని, నిబ్బరంగా నిలబడింది.

"పెళ్లి చేసుకోకుండా నువ్వు ఏం చేయాలనుకొన్నావ్?"

"ఆడపిల్లకు పెళ్ళికంటే మరో పరమావధి లేదని చెప్పేకాలమా ఇది నాన్నా?"

"ఉద్యోగం చేసి నీ జీవితం నీవు గడుపుకోవడంతోనే సమస్యలు తీరిపోతాయనుకొన్నావా? పెళ్ళికాని ఆడపిల్ల బయట కాలుపెడితే ఎన్ని నిందలు చుట్టుకొంటాయో నీకు తెలియదా?"





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

"పెళ్ళయిన ఆడది బయట కాలుపెట్టినా నిందలు చుట్టుకొంటూనే ఉంటాయి! కాకపోతే కొంచెం తక్కువేమో!"

"కన్న తల్లిదండ్రులపట్ల నీకేమీ బాధ్యత లేదా?"

"బాధ్యత ఎందుకులేదు నాన్నా? ఆ బాధ్యత కోసం నా ఆదర్శాలనూ, ఆలోచనలనూ బలిపెట్టుకోవాలా? చూస్తూ ఈ బకాసురుడి విందుకు మిమ్మల్ని బలిచేయలేను!"

"ఇది బలికాదమ్మా తల్లిదండ్రుల బాధ్యత! ఆడపిల్లను కన్నాక ఒక అయ్యచేతిలో పెట్టాకే తృప్తి!"

"అందుకోసం మీరెంత అవస్థపడుతున్నారో నేను చూడడం లేదా?"

"ఈ బాధలోనే ఉందమ్మా ఆనందం."

"ఉన్నదంతా ఊడ్చి పెట్టి, మీరు పొందే ఆనందమేమిటి? అవతలింకా పిల్లలు లేరూ?"

**ఆలోచించండి - చెప్పండి**

1. ఆడపిల్లలకు పెండ్లి చేయడవే తల్లిదండ్రుల బాధ్యతనా? దీని గురించి మీ అభిప్రాయాలు తెలుపండి.
2. లీల నిర్ణయాన్ని మీరు సమర్థిస్తారా? ఎందుకు?
3. ఆడపిల్లల పెండ్లిళ్ళ గురించి తల్లిదండ్రులుపడే బాధలు ఏమిటి?

అంత ఆగ్రహంలోనూ ఆయన కూతురు వేదన అర్థం చేసుకోకపోలేదు! ఆర్ద్రంగా కూతురి చుబుకం ఎత్తాడు.

"నువ్వొక్కదానివి ఈ నిర్ణయం తీసుకొంటే దేశంలో పెళ్ళికొడుకు లందరికీ ప్రాయశ్చిత్తం జరుగుతుందా అమ్మా! ఎడారిలో వర్షపుబిందువులా ఎంత వరకు ఫలిస్తుంది నీ త్యాగం?"

"నా ఒక్కదానివల్ల ఏం ఉపకారం జరుగుతుందని ప్రతి వర్షబిందువూ కురవడం ఆగిపోతే ప్రపంచం గతి ఎలా మారుతుందో నువ్వు ఊహించలేవా నాన్నా? నీ బిడ్డ ఒక ఉత్తమ గృహిణిగా మసలుకొని మీకు కీర్తి తేవాలన్న తాపత్రయం విడిచి ఆమె ఒక మనిషిగా, వ్యక్తిత్వంతో బతకాలని ఆశీర్వదించండి నాన్నా?"

## ఇవి చేయండి

### I అవగాహన - ప్రతిస్పందన

#### విని, ఆలోచించి మాట్లాడడం

అ) వకరట్న దురాచారాన్ని రూపుమాపడానికి మీరైతే ఏం చేస్తారో చెప్పండి.

ఆ) ఈ కాలంలో ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూస్తున్నారా? దీని గురించి మీ అభిప్రాయాలు చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పేరాను చదివి 5 ప్రశ్నలను తయారుచేయండి.**

బకాసురుడనే ఒక రాక్షసుడు ఉండేవాడు. వాడు రోజూ ఊరిమీదపడి చేతికందిన వాటిని పట్టుకొని కరకరా నమిలేస్తుంటే ఊరంతా హడలిపోయి వాడితో ఒక ఒప్పందం చేసుకున్నది. నిత్యం ఓ బండెడన్నం, బండికి కట్టిన దున్నలు, బండి కట్టుకు వెళ్ళిన మనిషి వాడికి ఆహారం అవుతారని, ఇట్లా విచ్చలవిడిగా ఊరిమీదపడి తినకూడదనీ ఆ ఒప్పందం. దాన్ని బకుడు ఒప్పుకుంటాడు. బకుడి కోసం నిత్యం ఒక్కో ఇంటికి వంతు వస్తూంటుంది. వంతు వచ్చిన ఇంటివారి శోకం వర్ణించటం ఎవరితరం? అట్లాంటి శోకమే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులు అనుభవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

**ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

నేడు స్త్రీలకు సంబంధించిన ఎన్నో విషయాలలో మార్పు వచ్చింది. సతీ సహగమనం, బాల్య వివాహాలు, విద్యావకాశాలు లేకపోవడం, కన్యాశుల్కం, ఇట్లా ఎన్నింటిలోనో మార్పువచ్చింది. స్త్రీలకు న్యాయం లభించే విధంగా ప్రయత్నమూ జరిగింది. కానీ నేటికీ కట్నకానుకల విషయంలో మాత్రం మార్పు రాలేదు. పైగా ఎంత ఎక్కువగా కట్నం ఇస్తే అంత గొప్పగా భావిస్తున్నారు. ఈ విషయంలో మార్పు రావాలంటే కేవలం ఏ కొందరి వల్లనో సాధ్యం కాదు. సమాజం మొత్తం దానికై కృషి చేయాలి.

1) స్త్రీలకు సంబంధించిన ఏయే విషయాలలో మార్పువచ్చింది?
2) నేడు సమాజంలో ఉన్న దురాచారం ఏమిటి?
3) కట్నం విషయంలో మార్పు రావాలంటే ఏం చేయాలి?
4) పై పేరాలో దేని గురించి చెప్పటం జరిగింది?
5) పై పేరాకు ఒక శీర్షిక పెట్టండి.

# II వ్యక్తీకరణ - సృజనాత్మకత

## స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) 'సమాజంలో ఆడమగ ఇద్దరూ సమానులే" సమర్థిస్తూ రాయండి.
2) వరకట్నం విషయంలో తల్లిదండ్రుల ఆలోచనలు ఎట్లా ఉంటాయి?
3) 'బకాసురుడిని విందుకు మిమ్మల్ని బలిచేయలేను" అని లీల అనటానికి కారణం ఏమిటి?
4) ఈ పాఠానికి 'బకాసురుడి విందు' అనే శీర్షిక సరైనదేనా? ఎందుకు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**ఆ) కింది ప్రశ్నకు 10 వాక్యాల్లో జవాబు రాయండి.**

1) వరకట్న సమస్య రూపుమాపబడాలంటే తల్లిదండ్రులు, యువతలో ఎటువంటి మార్పులు రావాలో రాయండి.

## సృజనాత్మకత / ప్రశంస

**అ) కిందివాటిని గురించి రాయండి.**

1) వరకట్న దురాచారాన్ని వ్యతిరేకిస్తూ కనీసం 5 నినాదాలు రాయండి.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**


1) సమానత్వం : ____________________

2) ఖచ్చితం : ____________________

3) నిశ్చయం : ____________________

4) హడలిపోవు : ____________________

**ఆ) ఉదాహరణలో చూపినట్టు పాఠం నుండి వివాహానికి సంబంధించిన పదాలు రాయండి.**




SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా రాయండి.**

1) రహీం మసీదుకు వెళ్ళాడు. రహీం నమాజు చేశాడు.

______________________________

2) పిల్లలందరు జవాబులు రాసుకొన్నారు. పిల్లలందరు చదువుకొన్నారు.

______________________________

3) మంచి రచనలు చేశారు. పాఠకుల మెప్పు పొందారు.

______________________________

4) ఉపాధ్యాయుడు వచ్చాడు. ఉపాధ్యాయుడు పాఠం చెప్పాడు.

______________________________

### సమాసం

**★ కింది వాక్యాల్లో గీతగీసిన పదాలను పరిశీలించండి.**

1) హన్మకొండలో వేయిస్తంభాల గుడి ఉన్నది.
2) మా పాఠశాలలో ఐదుతరగతులు ఉన్నాయి.
3) సీతారామలక్ష్మణులు అడవికి వెళ్ళారు.

పై వాక్యాల్లో గీత గీసిన పదాలను చదివారు కదా! ఆ మాటల్లో

**ఎన్ని పదాలు కలిసి ఉన్నాయో చెప్పండి.**

| | | |
|---|---|---|
| వేయిస్తంభాలు | – | వేయి, స్తంభాలు |
| ఐదుతరగతులు | – | ఐదు, తరగతులు |
| సీతారామలక్ష్మణులు | – | సీత, రాముడు, లక్ష్మణుడు |

ఇట్లా రెండు లేదా అంత కంటె ఎక్కువ పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడడాన్ని **'సమాసం'** అంటారు. సమాసం యొక్క అర్థాన్ని వాక్య రూపంలో చెప్పేదే **'విగ్రహవాక్యం'**.

### ద్విగుసమాసం

**★ కింది సమాస పదాలను, విగ్రహవాక్యాలను గమనించండి.**

| సమాసం | విగ్రహవాక్యం |
|---|---|
| వేయిస్తంభాలు | వేయి సంఖ్య గల స్తంభాలు |
| ఐదుతరగతులు | ఐదు సంఖ్యగల తరగతులు |
| రెండురెక్కలు | రెండు సంఖ్యగల రెక్కలు |

పై ఉదాహరణల్లో మొదటి పదాలు సంఖ్యలను చెప్పేవిగా (వేయి, ఐదు, రెండు) ఉన్నాయి. ఈ విధంగా సమాసములో **మొదటి పదం సంఖ్యను చెప్పేదిగా ఉంటే దానిని 'ద్విగుసమాసం' అని అంటారు.**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది పదాలకు విగ్రహవాక్యాలు రాయండి.

1) నాలుగుభుజాలు : ______________________

2) ఎనిమిదిదిక్కులు : ______________________

3) మూడురంగులు : ______________________

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- మీ మతంలోని వివాహ పద్ధతిని గురించి తెలుసుకొని నివేదిక రాయండి.

**సూక్తి**

ఎక్కడ స్త్రీలు గౌరవింపబడుతారో అక్కడ దేవతలు ఆనందంగా ఉంటారు.

## చదువండి - తెలుసుకోండి

**బాల్య వివాహ నిషేధ చట్టం :** 1930 సం॥ నుండి ఈ చట్టం అమలులో ఉంది. 2006లో కొన్ని మార్పులతో ఈ చట్టం పునర్నిర్మించబడింది. ఈ చట్టం ప్రకారం పెండ్లినాటికి పిల్లకు 18 ఏండ్లు, పిల్లవానికి 21 ఏండ్లు నిండాలి. అంతకు తక్కువ వయస్సుగలవారికి పెండ్లి చేయరాదు. ఒకవేళ ఎవరైనా చేస్తే ఆ పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు, పెండ్లి కుదిర్చినవాళ్ళు, పెండ్లి చేసిన పురోహితుడు, పెండ్లికి హాజరైన ఇరుపక్షాల వారు నేరస్తులుగా పరిగణించబడతారు.

**వరకట్న నిషేధ చట్టం (1961) :** ఈ చట్ట ప్రకారం కట్నం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమే. ఇచ్చినవారు, తీసుకొన్నవారు ఇద్దరూ శిక్షింపబడతారు. డబ్బు రూపంలోగాని, వస్తురూపంలోగాని, మరి ఏ ఇతర రూపంలోగాని కట్నం తీసుకోకూడదు.

**గృహహింస చట్టం (2005) :** ఇంట్లో ఉండే ఆడవారిని కట్నం కోసమని లేదా ఏ విధమైన విషయంలోగాని మాటలతో కించపరచడం, వేధించడం, శారీరకంగా శిక్షించడం వంటివి చేసేవారు మగవారయినా, ఆడవారయినా ఈ చట్ట ప్రకారం శిక్షార్హులు.

**నిర్భయ చట్టం (2013) :** బాలికలను, స్త్రీలను ఎవరినైనా లైంగికంగా వేధించడం, వారితో అశ్లీలంగా మాట్లాడడం, వారిని కించపరచడం, అత్యాచారాలు చేయడం వంటివి చేస్తే చేసినవారికి, వారిని ప్రోత్సహించిన వారికి 7 సం॥ల వరకు శిక్షపడుతుంది.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 5. శతక సుధ

– శతక కవులు

## చదువండి – ఆలోచించండి – చెప్పండి




### ప్రశ్నలు

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?
2. చిత్రంలో తాత చెప్పిన మాటలను ఏమంటారు?
3. మీరు విన్న / మీకు తెలిసిన కొన్ని మంచి మాటలను చెప్పండి.
4. ఇటువంటి మంచి మాటలు ఎందుకు తెలుసుకోవాలి? దానివల్ల లాభమేమిటి?

### పాఠం ఉద్దేశం

విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందింప చేయడం ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'శతక ప్రక్రియ'కు చెందినది. శతకంలో సాధారణంగా నూరు లేదా నూట ఎనిమిది పద్యాలు ఉంటాయి. ప్రతి పద్యం ప్రత్యేక భావంతో ఉంటుంది. పద్యం చివర విశ్వదాభిరామ వినురవేమ!, సుమతీ!, భాస్కరా! మొదలగు మకుటాలు ఉంటాయి. మకుటం లేకుండా కూడా ఉండవచ్చు.


ప్రస్తుత పాఠంలోని పద్యాలు వేమన, సుమతి, భాస్కర, దాశరథీ, భర్తృహరి, గాంధీతాత శతకాలలోనివి.

## కవి పరిచయం



(ఊహాచిత్రం)
13వ శతాబ్దం

1. ***సుమతి శతక కర్త – బద్దెన :*** లౌకిక నీతులను సులభమైన శైలితో కందపద్యాల్లో సుమతి శతకంగా రాసిన కవి బద్దెన. ఈయన సుమతి శతకంతోపాటు 'నీతిశాస్త్ర ముక్తావళి' అనే గ్రంథాన్ని కూడా రాశాడు.



(ఊహాచిత్రం)
17వ శతాబ్దం

2. ***వేమన శతక కర్త – వేమన :*** వేమన పద్యం రాని తెలుగు వాళ్ళు ఉండరు. ఈయన సహజ కవిగా ప్రసిద్ధిపొందాడు. కడప జిల్లాకు చెందిన ఈయన పద్యాలలో – నీతి, లోకజ్ఞానం మానవతా విలువలు ఉంటాయి. జన వ్యవహార శైలిలో, తేలికైన ఉపమానాలతో పద్యాలు రాయడం వేమన ప్రత్యేకత.



(ఊహాచిత్రం)
17వ శతాబ్దం

3. ***భాస్కర శతకం – మారద వెంకయ్య :*** 'భాస్కరా!' అనే మకుటంతో పద్యాలను రాశాడు. భాస్కర శతకంలోని ప్రతి పద్యంలోను మొదటిరెండు పాదాలలో ఒక నీతిని చెప్పి, తరువాత పాదాలలో దానిని సమర్థిస్తూ ఒక దృష్టాంతాన్ని (ఉదాహరణ) చెప్పడం ఈ శతకంలోని ప్రత్యేకత.

SCERT TELANGANA




(ఊహాచిత్రం)
17వ శతాబ్దం

4 ***దాశరథి శతకం – కంచర్లగోపన్న (భక్త రామదాసు) :*** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వాస్తవ్యుడు. 'దాశరథీ కరుణాపయోనిధీ!' అనే మకుటంతో దాశరథీ శతకం రాశాడు. భద్రాచల శ్రీరామునిపై అనేక కీర్తనలు రాశాడు. ఈయన రచనలు భక్తిరస ప్రధానమైనవి.



(ఊహాచిత్రం)
18వ శతాబ్దం

5. ***సుభాషిత రత్నావళి – ఏనుగు లక్ష్మణకవి :*** సంస్కృతంలో భర్తృహరి రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోనికి అనువదించిన కవులలో ఏనుగు లక్ష్మణకవి ఒకడు. ఈయన పెద్దాపురం సంస్థానంలోని పెద్దాడ గ్రామనివాసి. సుభాషిత రత్నావళితోపాటు 'రామేశ్వర మాహాత్మ్యము', 'విశ్వామిత్ర చరిత్రము', 'గంగామాహాత్మ్యము' మొదలైన రచనలు చేశాడు.



13-08-1905
15-04-1992

6. ***గాంధీతాత శతకం – శిరశినహల్ కృష్ణమాచార్యులు :*** నిజామాబాద్ జిల్లా 'మోర్తాడ్'లో జన్మించాడు. కోరుట్లలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నాడు. ఈయన 'కళాశాల అభ్యుదయం', 'రామానుజ చరితం', 'చిత్రప్రబంధం' అనే రచనలతోపాటు 'రత్నమాల' అనే ఖండకావ్యాన్ని రాశాడు. ఈయన 'అభినవకాళిదాసు' అనే బిరుదును, నైజాం రాష్ట్రంలో శతావధానిగా ప్రసిద్ధినీ పొందాడు.

## విద్యార్థులకు సూచనలు


- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చదివే పద్యాలను వాటి భావాలను శ్రద్ధగా వినండి.
- మీరు బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలు పాఠంలో పోల్చుకొండి.
- పద్యాలను చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ని అడిగి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# I



1. తల నుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

*– సుమతి శతకం, బద్దెన*

2. ఎప్పుడు సంపద కలిగిన
అప్పుడె బంధువులు వత్తురది యెట్లన్నన్
తెప్పలుగ చెరువు నిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ!

*– సుమతి శతకం, బద్దెన*



**ఆలోచించండి – చెప్పండి**

1. పాము, తేలు, చెడ్డవాడు వీరిని గురించి కవి ఏమని చెప్పాడు?
2. బంధువుల గురించి కవి చెప్పిన మాటలు ఏమిటి?

# II



3. మేడి పండు జూడ మేలిమై యుండును
పొట్ట విప్పి చూడ పురుగులుండు
పిరికి వాని మదిని బింక మీ లాగురా
విశ్వదాభిరామ వినురవేమ!

*– వేమన శతకం – వేమన*

4. ధనము కూడ బెట్టి ధర్మంబుసేయక
తాను తినక లెస్సదాచుగాక
తేనెటీగ కూర్చి తెరువరికియ్యదా?
విశ్వదాభిరామ వినురవేమ!

*– వేమన శతకం – వేమన*



**ఆలోచించండి – చెప్పండి**

1. పిరికి వాడిని గురించి కవి ఏం చెప్పాడు?
2. పిసినారికి, తేనెటీగకు గల పోలిక ఏమిటి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III



✿ 5. తివిరి యిసుమున దైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
దిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
జేరి మూర్ఖుల మనసు రంజింపరాదు

*– సుభాషిత రత్నావళి, ఏనుగు లక్ష్మణకవి*



✿ 6. దానము సేయగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైన పరోపకారమునకై యొక దిక్కున తెచ్చి యైననీ
పూనును మేఘుడంబుధికి పోయి జలంబుల తెచ్చి యీయడే
వాన! సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా!

*– భాస్కర శతకం, మారద వెంకయ్య*

**ఆలోచించండి – చెప్పండి**

1. 'మూర్ఖుల మనసు రంజింపరాదు' అంటే ఏమిటి?
2. దాన గుణం కలిగిన వాని స్వభావం ఎట్లా ఉంటుంది?

## IV



✿ 7. నోచిన తల్లిదండ్రికి తనూభవు డొక్కడె చాలు మేటి, చే
చాచనివాడు, వేరొకడు చాచిన లేదన కిచ్చువాడు, నో
రాచి నిజంబుకాని పలుకాడనివాడు, రణంబులోన మేన్
దాచనివాడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

*– దాశరథి శతకం, కంచర్లగోపన్న*



✿ 8. దీనుల ప్రేమించు వి
జ్ఞానుల బూజించి సర్వసమభావమునన్
మానవుల జూడు మదియే
జ్ఞానమనెన్ గాంధితాత సద్గుణ జాతా!

*– గాంధీతాత శతకం – శిరశినహల్ కృష్ణమాచార్యులు*

**ఆలోచించండి – చెప్పండి**

1. తల్లిదండ్రులకు ఎటువంటి కుమారుడు ఉండాలని కవి అన్నాడు?
2. గాంధీతాత జ్ఞానం గురించి ఏం చెప్పాడు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## తాత్పర్యాలు

1. మంచి బుద్ధి కలవాడా! పాముకు విషం తలలో ఉంటుంది. తేలుకైతే తోకలో ఉంటుంది. కానీ చెడ్డ వానికి శరీరమంతా విషమే!

2. మంచి బుద్ధి కలవాడా! చెరువు నిండా నీరు చేరగానే వేలకొద్ది కప్పలు వచ్చి చేరుతాయి. అదే విధంగా మనిషికి సంపద ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే బంధువులు దగ్గరకు వచ్చి చేరుతారు.

3. ఓ వేమనా! మేడి పండు పైకి చూడటానికి మంచిగానే ఉంటుంది. కానీ దాన్ని చీల్చి చూసినప్పుడు లోపల పురుగులు ఉంటాయి. అట్లాగే పిరికివాని మనస్సులో భయం ఉన్నా పైకి మాత్రం గంభీరంగా కనిపిస్తాడు.

4. ఓ వేమా! ధనమును కూడపెట్టడమే ముఖ్యం కాదు. ధర్మం కూడా చేయాలి. కొంతమంది అలా ధర్మం చేయకుండా, తామూ తినకుండా కూడబెడుతారు. తేనెటీగ తేనెను తాను తాగకుండా, తుట్టెలో కూడబెట్టి చివరికి బాటసారులపాలు చేస్తున్నది కదా! (మనమైనా తినాలి. ఇతరులకైనా దానం చేయాలి)

5. ప్రయత్నంచేత ఇసుక నుండి నూనె తీయవచ్చు. ఎండమావులలో నీటిని సంపాదించి తాగవచ్చు. తిరిగి తిరిగి కుందేటి కొమ్మును కూడా సంపాదించవచ్చు. కాని మూర్ఖుని మనస్సును సంతోషపెట్టడం మాత్రం సాధ్యం కాదు.

6. భాస్కరా! దాత (దానం చేసేవాడు) పరోపకారం చేయాలనుకొంటే ఒకవేళ తన దగ్గర లేకున్నా వేరొక చోటు నుండి తీసుకువచ్చైనా దానం చేస్తాడు. ఎట్లాగంటే జీవులందరికీ అవసరమైన వర్షపు నీటిని మేఘుడు సముద్రానికి వెళ్ళి తీసుకొనివచ్చి ఇస్తున్నాడు కదా!

7. సముద్రమంతటి అపారమైన దయ కలిగినవాడా! దశరథుని కుమారుడా! ఓ భద్రాచల రామా! ఒకరి దగ్గర చేయి చాపనివాడు, ఎవరైనా వచ్చి తనను అడిగితే లేదనకుండా ఇచ్చేవాడు, తన నోటితో సత్యాన్ని పలికేవాడు, యుద్ధంలో వెనుదిరుగనివాడు,.. ఇలాంటి కొడుకు తల్లిదండ్రులకు ఒక్కడున్నా చాలు కదా!

8. "ఓ గుణవంతుడా! పేదవారిని ప్రేమగా చూడాలి. పండితులను గౌరవించాలి. మానవులంతా సమానమే అని భావించాలి. అదే అసలైన తెలివి" అని గాంధీతాత అన్నాడు.

SCERT TELANGANA

## ఇవి చేయండి

### I అవగాహన - ప్రతిస్పందన

#### విని, ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలను చదవండి. వాటి గురించి మాట్లాడండి.**

1) శతక పద్యాల గొప్పదనం ఏమిటి? కవులు శతక పద్యాలను ఎందుకు రాసి ఉంటారు?

2) ఈ పాఠంలోని శతక పద్యాలను కంఠస్థం చేయండి. వాటి భావాలను సొంతమాటల్లో చెప్పండి.

#### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పేరా చదువండి.**

మంచి వారితో స్నేహం ఎన్నో లాభాలు కలిగిస్తుంది. మంచివారు సత్యాన్ని మాత్రమే పలుకుతారు. వారు అన్ని విషయాలు తెలుసుకుంటారు. ప్రతి పనిని చేసేటప్పుడు ఎంతో ఆలోచించి ఎవరికీ నష్టం కాకుండా చేస్తారు. వీరు ఎప్పుడూ మంచి మార్గంలో నడిచే ప్రయత్నమే చేస్తారు. అందుకే వీరికి సమాజంలో గౌరవం ఎక్కువ. వీరి గొప్పతనాన్ని అందరూ గుర్తిస్తారు. వీరి కీర్తి నలువైపులా వ్యాపిస్తుంది. అందుకొరకే వీరితో స్నేహం చేయాలి. వీరి స్నేహం మన మనసును ఆలోచింప చేస్తుంది. మంచి మార్గంలో నడుపుతుంది.

పై పేరా ఆధారంగా కింది వాక్యాల్లో సరైన వాక్యాలను ( ✓ ) తో గుర్తించండి.

1) అ) మంచి వారి స్నేహం మంచి మార్గంలో నడుపుతుంది. (     )
   ఆ) మంచి మార్గంలో నడువాలంటే మంచి స్నేహం అవసరంలేదు. (     )

2) అ) మంచివారు ఎవరికీ నష్టం కలిగించరు. (     )
   ఆ) నష్టం కలిగించేవారు మంచివారు. (     )

3) అ) మంచివారు నడిచేది మంచి మార్గం. (     )
   ఆ) మంచి మార్గంలోనే మనుష్యులంతా నడుస్తారు. (     )

4) అ) మంచివారు సమాజంలో గౌరవాన్ని పొందలేరు. (     )
   ఆ) మంచి వారు సమాజంలో గౌరవాన్ని పొందుతారు. (     )

5) అ) మంచి పనులు చేయడంవల్ల కీర్తి వ్యాపిస్తుంది. (     )
   ఆ) కీర్తి పొందడానికి మంచి పనులు చేయకూడదు. (     )



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది పద్యాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

మంచి పనులు చేయ మంచియే కల్గును
చెడ్డ పనులు చేయ చెరుపు గల్గు
మనిషియైన వాడు మంచియే చేయాలి
కల్లగాదు రావికంటి మాట

– రావికంటి రామయ్యగుప్త

1) ఈ పద్యం ఎవరు రాశారు.

______________________________

2) చెడ్డ పనుల వల్ల ఏమి జరుగుతుంది?

______________________________

3) మంచి ఎప్పుడు కలుగుతుంది?

______________________________

4) మనిషి ఏం చేయాలి?

______________________________

5) మంచి పనులకు రెండు ఉదాహరణలు రాయండి.

______________________________

## II వ్యక్తీకరణ – సృజనాత్మకత

### స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1) 'చెడ్డ మనిషికి శరీరం నిండా విషం ఉంటుంది' అని కవి ఎందుకు చెప్పి ఉంటాడు?

2) దాత గొప్పదనమేమిటి?

3) కప్పలకు, బంధువులకు పోలిక చెప్పిన పద్యం ద్వారా మీరు గ్రహించినదేమిటి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.

1) ఈ శతక పద్యాలలో మీరు తెలుసుకొన్న మంచి విషయాలను రాయండి.

## సృజనాత్మకత / ప్రశంస

అ) మీ బడిలో నిర్వహిస్తున్న 'పద్య పఠన పోటీ' గురించి తెలుపుతూ ఒక పోస్టరు తయారుచేయండి.

# III భాషాంశాలు

## పదజాలం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.

1) వర్షాలు బాగా పడడంవల్ల చెరువులన్నీ జలముతో నిండాయి. ______________

2) తమ పిల్లలు వృద్ధిలోకి రావాలనేదే పెద్దల వాంఛితం. ______________

3) రెండు దేశాల మధ్య జరిగిన రణంలో ఎంతోమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ___________

4) తలకు తైలం రాసుకొంటారు. ______________

ఆ) కింది వాక్యాలలోని పర్యాయ పదాలను గుర్తించండి.

1) ఫణి విషపు జంతువు. అందుకే మనం సర్పాలకు దూరంగా ఉండాలి. ఆ పాముల నుండి ప్రాణాలను కాపాడుకోవాలి.

2) తెరువరి దారిని చూపిస్తాడు. ఆ బాటసారి చూపిన మార్గంలోనే అందరం నడుస్తాం. కాని ఆ పాంథుడిని ఎవ్వరం గుర్తించం.

ఇ) కింది పదాలకు వ్యుత్పత్తి అర్థాలు రాయండి.

1) తనూభవుడు =

2) దాశరథి =

## వ్యాకరణాంశాలు

అ) కింది పదాలను కలిపి రాయండి.

1) నిలువు + ఎల్ల = ______________________________

2) విశ్వద + అభిరామ = ______________________________

3) వదాన్యునకు + ఈయగ = ______________________________

4) పురుగులు + ఉండు = ______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**ఆ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) మేలిమై = ______________ + ______________

2) పరోపకారం = ______________ + ______________

3) వేరొకడు = ______________ + ______________

4) పలుకాడని = ______________ + ______________

**ఇ) కింది పదాలను చదువండి. ఇవి ఎందుకు ద్విగు సమాసాలో చెప్పండి.**

1) పదితలలు

2) నూరేళ్ళు

3) ఆరురుచులు

**ఈ) కింది వాక్యాలలోని ద్విగు సమాస పదాలను గుర్తించి రాయండి.**

1) పదివేలకప్పలు నీటిలో చేరాయి. ______________

2) అతని కీర్తి నాలుగుదిక్కులు వ్యాపించింది. ______________

3) వినడానికి రెండుచెవులు ఉన్నాయి. ______________

**భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని**

- మీ మాతృభాషలోని ఏవైనా పది సూక్తులను సేకరించి వాటి భావాన్ని తెలుగులో రాసి ప్రదర్శించండి.

**సూక్తి**

ధనాన్ని ఎవరైనా దొంగిలించడానికి అవకాశముంది.

విద్య అనే ధనాన్ని ఎవరూ దొంగిలించలేరు.

SCERT TELANGANA

# 6. మాట్లాడే నాగలి

- పొన్‌కున్నం వర్కెయ్

కింది బొమ్మను చూడండి



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
2. ఎవరెవరు ఏం చేస్తున్నారు?
3. మీ ఇండ్లలో ఇలా పక్షులను గాని, జంతువులను గాని పెంచుకొంటున్నారా?
4. మీరు పెంచుకొనే పక్షులు, జంతువులు మీ నుండి దూరమైతే మీకెలా ఉంటుంది?

**పాఠం ఉద్దేశం**

ప్రాణులకు - ముఖ్యంగా పెంపుడు జంతువులకూ సంవేదనలు ఉంటాయనీ మనం చూపే ప్రేమ, ఆప్యాయతలకు అవి స్పందిస్తాయనీ చెప్తూ తద్వారా జీవకారుణ్య దృష్టిని పెంపొందింపచేయడం ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఇది 'అనువాద ప్రక్రియ'. ఒక భాషలో ఉన్న విషయాన్ని వేరొక భాషలోకి మార్చి రాసినట్లైతే దాన్ని అనువాదం అంటారు. సాహిత్య అకాడమీ వారు ముద్రించిన 'భారతీయ సాహిత్యం - సమకాలీన కథానికలు' అనే గ్రంథంలోని మలయాళ భాషలోగల ఒక కథకు తెలుగు అనువాదమే ప్రస్తుత పాఠ్యాంశం. మలయాళంలో పొన్‌కున్నం వర్కెయ్ రాసిన కథను తెలుగులోకి ఎన్.వేణుగోపాల్‌రావు అనువాదం చేశాడు.

## రచయిత పరిచయం


1910-2004

పొన్‌కున్నం వర్కెయ్ మలయాళ అభ్యుదయ రచయితలలో ప్రముఖుడు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుశిక్షను అనుభవించాడు.

24 కథానికా సంపుటాలు, 16 నాటకాలు, 2 కవితాసంపుటాలు, ఒక వ్యాస సంకలనం, ఆత్మకథ మొదలయినవి రాశాడు.

మానవసంబంధాలు, మనిషికి ప్రకృతితో ఉన్న అనుబంధం వర్కెయ్ రచనలలోని ప్రధానాంశాలు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే కథాసారాంశాన్ని వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను కథతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేదో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ని అడిగి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

I


ఎద్దు సంగతి వచ్చేసరికి ఓసెఫ్ చెత్తన్ అన్నీ మరిచిపోతాడు. వేరే రైతులు అతణ్ణి 'ఎద్దు పిచ్చోడు' అని పిలుస్తారు. ఆ ఎద్దు పేరు కన్నన్. దాన్ని చూసి ముచ్చటపడని రైతు లేడు. ఓసెఫ్‌కు కన్నన్ తోడిదే లోకం. బూడిద రంగులో బలంగా, పొట్టిగా, లావాటి ఒంపు తిరిగిన కొమ్ములతో అది బ్రహ్మాండమైన ఆకారం గల వృషభరాజు. సుడి తిరిగిన బిగువైన చర్మం, బైటికి ఉబికిన కళ్ళు. అసలు కన్నన్ నడకలోనే ప్రత్యేకమైన ఠీవి ఉట్టిపడేది. దున్నేటప్పుడయినా, మరెక్కడయినా ఓసెఫ్ మనసులో ఏమున్నదో కన్నన్ తప్పనిసరిగా పసికట్టేది. ఎక్కడయినా సరే, సామానుల గదిలోగాని, పొలంలోగాని ఆ ఎద్దు సరిగ్గా ఓసెఫ్ ఏమనుకుంటున్నాడో గుర్తించగలిగేది.

కన్నన్‌మీద ఓసెఫ్ తన చెర్నాకోల నెన్నడూ ఉపయోగించలేదు. ఊరికే చెర్నాకోల పైకి లేపే వాడంతే. వేరే రైతులలాగ అతనికి గొంతెత్తి తన ఎద్దును తిట్టవలసిన అవసరమూ ఉండేదిగాదు. స్నేహితుడితో మాట్లాడినట్టే కన్నన్‌తో కూడా మాట్లాడేవాడు. అక్కడ ఉన్న ఎద్దులన్నిటికీ నాయకురాలు కన్నన్. ఒక మడిలో దున్నడం అయిపోయిన తర్వాత, పక్క మడిలోకి వెళ్ళాలని కన్నన్‌కు చెప్పవలసిన అవసరమే లేదు. అటువంటి పనులన్నీ ఎప్పుడు, ఎట్లా చెయ్యాలో కన్నన్‌కు తెలుసు.

కొన్నిసార్లయితే కన్నన్ పక్కమడిలోకి వెళ్ళిపోతుంటే, ఓసెఫ్ ఒక్కక్షణం విరామం కావాలనేవాడు.

"ఓయ్ – ఓ క్షణం ఆగు, నన్ను పాన్ వేసుకోనీ. చాలా సేపయింది."

ఆ మాట వినగానే కన్నన్ నిలిచిపోయేది. పాన్ నమలడం అయిపోగానే ఓసెఫ్ "హుఁ" అనే వాడు. కన్నన్ మళ్ళీ పని మొదలుపెట్టేది. ఒక మడిలోంచి మరో మడిలోకి వెళుతున్నప్పుడు ఆ చిన్న గట్లమీద ఎంత జాగ్రత్తగా అడుగులు వేసేదని! ఆ చిన్న చిన్న గట్లమీద ఎక్కడయినా తన గిట్ట పెట్టేది కాదు. సరిగ్గా చూసి ఒక్క తన్ను తంతే గట్లు తెగిపోతాయని దానికి తెలుసు.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

చెప్పినదంతా అర్థం చేసుకునే కన్నన్‌ను కట్టేయవలసిన అవసరం ఉండేది కాదు. దున్నడం అయిపోగానే మేతకు వదిలేసేవాడు. ఊరికే వదిలేస్తూ "హే – పో కడుపు నింపుకో. అరటిచెట్లు మాత్రం ముట్టుకోకు" అని హెచ్చరించేవాడు ఓసెఫ్. కన్నన్ ఎప్పుడూ అరటి చెట్లను గాని, కొబ్బరి మొలకలనుగాని ముట్టుకునేది కాదు. వాటిని ఎంతో శ్రద్ధతో, శ్రమతో నాటారని దానికి తెలుసు. వాటిని నాటినవాళ్ళను కొమ్ములతో పొడవడంకన్న వాటిని తొక్కేయడం ఘోరమని దానికి తెలుసు. దున్నడం అయిపోగానే, కన్నన్ ఒంటిమీద బురదా మట్టీ అంతా కడిగేసేవాడు. ఓసెఫ్‌కు ఈ విషయంలో మాత్రం పట్టుదల ఎక్కువ.

"కుడికాలు ఇటువైపు లేపు –ఆఁ! "తలెందుకట్లా ఊపుతున్నావ్? నీ కొమ్ములు నాకు తగిలాయంటే చూసుకో!" సరిగ్గా నించో లేవూ... కదలకు..." ఓసెఫ్ మాట్లాడిన ఈ మాటల్లో ప్రతి ఒక్కటీ కన్నన్‌కు అర్థమయ్యేది. అయితే ఈ భాష దానికంతగా నచ్చేది కాదు. అసలు కడగడం అంటేనే దానికి అయిష్టం. కాని ఓసెఫ్ మీద ఉన్న ప్రేమకొద్దీ ప్రతిసారీ లొంగిపోయేది. హృదయంలోని ప్రేమానురాగాల్ని ఎట్లా వాడుకోవాలో తెలియని రైతులు "ఏ మొండి ఎద్దునైనా తీసుకుపోయి ఒక్కసారి ఓసెఫ్‌కు అప్పజెప్పండి. ఒక్కసారి తన చేతులతో తినిపించాడంటే, ఆ పశువు కొత్త రూపమెత్తుతుంది," అనేవాళ్ళు. ఎద్దులతో ఓసెఫ్ సహజంగా మాట్లాడేవాడు. రోజంతా ఓసెఫ్ తన ఎద్దుకు మేత పోగేస్తూనే గడిపేవాడు. పశువుల పట్ల క్రూరత్వాన్ని మానాలని ఉపన్యాసాలు వింటే ఓసెఫ్‌కు చిర్రెత్తేది. "పశువుల్ని రక్షించాలి, పశువుల్ని రక్షించాలి అని ప్రతివాడూ ఉపన్యాసమిచ్చేవాడే. ఏ ఊళ్ళోనైనా ప్రభుత్వం ఒక వరిపొలాన్నయినా పశువులకోసం వదిలేసిందా? ఏం? గడ్డం తినిపించి రక్షిస్తారా పశువుల్ని?"

కన్నన్‌కు మేత వేసిన తర్వాతనే ఓసెఫ్ తన ఆకలి తీర్చుకునేవాడు. దొడ్లో పశువులు మేతకు మాడితే, ఆ ఇంటికి అరిష్టం దాపురిస్తుందని ఓసెఫ్ నమ్మకం.

కన్నన్ పొలాల్లో తిరిగి ఇంటివాకిట్లో అడుగు పెట్టగానే, "హెయ్ కన్నన్," అని కేకేసే వాడు ఓసెఫ్. ఆ గొంతు వినగానే ఎద్దు ఆగిపోయేది. మోర పైకెత్తి ఓసెఫ్ తన దగ్గరి కొచ్చేవరకూ చూస్తూ నిలబడేది. చేతినిండా గడ్డిపరకలతోనో, కాసిన్ని అరటి తొక్కలతోనో, ఏదో ఒక చిన్న కానుక పట్టుకుపోయేవాడు ఓసెఫ్. కన్నన్ అట్లా చేతుల్లోంచే తినేసేది. ఓసెఫ్ ప్రేమగా దువ్వుతుండగా, కన్నన్ అతణ్ణి నాకుతుండేది. ఓసెఫ్ ఎండిపోయిన చెమట ఉప్పన కన్నన్‌కు చాలా ఇష్టంగా ఉండేది.

**ఆలోచించండి – చెప్పండి**

1. జోసెఫ్ కన్నన్‌ను ఏవిధంగా చూసుకునేవాడు?
2. పొలం గట్ల మీద కన్నన్ ఏవిధంగా నడిచేది?
3. ఓసెఫ్ కన్నన్‌కు ఏ కానుకలు తీసుకుని వెళ్ళేవాడు?

## II

ఎంత గుంపులోనుంచి అయినా కన్నన్ ఓసెఫ్ గొంతు గుర్తుపట్టేసేది. మేఘ గర్జన విని పురి విప్పిన నెమలిలా అది ఆనందించేది. పొలంలో ఓసెఫ్ నాగలి పట్టాలని కూడా దానికి పట్టుదలగా ఉండేది. నాగలి ఇంకెవరు పట్టినా అది తన కొంటెతనం చూపెట్టేది. అది ఆపడానికి మళ్ళీ ఓసెఫ్ జోక్యం చేసుకోవలసి వచ్చేది. "కన్నన్ – వద్దు. మన కుట్టప్పేకదూ,



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

నీకు తెలిదా ఏం?" అనేవాడు. అట్లా ఓసెఫ్ శాంతి కుదిర్చేవాడు. పొలాల్లో రైతులకు ఒక ఆలాపన ఉంటుంది. అందులో పదాలూ, వాక్యాలూ ఏమీ ఉండవు. ఓసెఫ్ కూడా 'హో' అని గొంతెత్తి అందంగా ఆ ఆలాపన చేసేవాడు. ఒకటి రెండు నిమిషాల పాటు ఆ మాధుర్యం అలా స్పష్టంగా నిలిచి ఉండేది. ఈ సంగీతం ప్రేమగీతాలలోను, బృందగానాలలోను వినిపించే మధుర స్వరాలకు గ్రామీణ బాణీలా ఉండేది. బహుశా దాన్ని పవిత్రగీతంగానో, పశువుల మంత్రంగానో వర్ణించడం సరిగా ఉంటుందేమో. ఓసెఫ్ ఆ గీతం ఎత్తుకున్నాడంటే, కన్నన్ ఆలసటనూ, బాధనూ, పనినీ కూడా మరచిపోయి సంగీతంలో మునిగిపోయేది.

ఓసెఫ్ తనకెంతో ఇష్టమైన ఎద్దుల్ని అమ్మేయ్యవలసివచ్చింది. అప్పటికే అతను బంగారుబాతు లాంటి వరిపొలాన్ని తాకట్టు పెట్టేశాడు. ఇష్టపూర్వకంగా ఏమీ కాదు. కాని అంతకన్న గత్యంతరం లేదు. అతనికి పెళ్ళీడు దాటుతున్న ఒక ముద్దుల కూతురు ఉంది. పెళ్ళికొడుకు కుటుంబం పైసకు ఠికాణా లేనిదే అయినా, మూడువేల రూపాయల కట్నం అడగడంతో ఓసెఫ్‌కు గత్యంతరం లేకపోయింది. పొలాన్ని పదిహేనువందల రూపాయలకు తాకట్టు పెట్టేశాడు. కట్నానికి అది సరిపోయింది. పెళ్ళి ఖర్చులకు ఇంకా డబ్బు కావాల్సివచ్చింది. అందుకని, ఎద్దులంటే ఎంత ప్రేమ ఉన్నా, వాటిని అమ్మేయ్యక తప్పలేదు.

ఇరవై సంవత్సరాలపాటు అతను రాత్రింబవళ్ళూ కష్టపడి పనిచేశాడు. అతను అందరికీ తెలిసిన రైతు. కాని చివరికి ఫలితం ఏమిటి? అతని తల నెరిసిపోయింది. చూపు మందగిస్తోంది. ఒళ్ళంతా ముడతలు పడింది. కీళ్ళ నొప్పులు మొదలయ్యాయి. పనితో అతని చేతులెట్లా కాయగాశాయంటే, కత్తికూడా దిగేదికాదు. ఏం చేస్తాడతను మరి? ఐదువేల ఏళ్ళ కిందటి సాధనాలతో పని చేస్తుండేవాడు. నేలలో సారమంతా పోయింది. వెయ్యటానికి ఎరువులేమీ లేవు. తన జీవిత సాధనమూ మోక్షసాధనమూ అయిన భూమిని పరిరక్షించమని అతను వరుణ దేవతను, మేఘాలను, పర్వతాలను, వాయుదేవతను ప్రార్థించాడు. ఏళ్ళకొద్దీ సాగిన ఆ ప్రార్థనల నిష్ఫలత్వంనుంచి అతనింకా తేరుకోలేదు. కాని, దుకాణాలూ పెరిగాయి, దోపిడీ పద్ధతులూ పెరిగాయి. అతను అవమానపడే విషయాలన్నీ పెరగడం మొదలయింది.

కన్నన్‌ను అమ్మినప్పుడు ఓసెఫ్ అక్కడలేడు. క్రయపత్రం విషయంలో అతనికి ఒక రూపాయి రుసుము రావాల్సి ఉండింది. కాని ఎన్ని రూపాయిలయినా ఆపలేని కన్నీళ్ళతో అతను అక్కడ్నించి వెళ్ళిపోయాడు. ఆ ఆవరణ వదిలిపోవాలంటే కన్నన్‌కు కష్టం కలిగింది. తల పైకెత్తి, తన యజమాని, తన ప్రాణానికి ప్రాణం అక్కడ ఉన్నాడేమోనని చుట్టూ చూసింది. ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందనుకుంటున్నట్టుగా ఒకటి రెండు సార్లు ఆగిపోయింది. ఆ సమయానికి దక్షిణం వేపు పనసచెట్టు కింద నిలబడి ఓసెఫ్ మౌనంగా కన్నీళ్ళు తుడుచుకుంటున్నాడు.

ప్రేమకు ఎప్పుడూ మాటలూ, ప్రదర్శనలూ అవసరం లేదు. ప్రేమంటే దుఃఖం తెలిసిన రెండు హృదయాల సాన్నిహిత్యమే; అయితే, ఓసెఫ్, కన్నన్‌ల కన్నా ఒకరికొకరు దగ్గరయినవాళ్ళు మరెవరూ ఉండరు. వాళ్ళు తమ కష్టాల్ని ఒకరికొకరు చెప్పుకోలేదు. అందువల్ల ఆ రెండు హృదయాలూ మరింత ఎక్కువ బాధను అనుభవించాయి.

**ఆలోచించండి – చెప్పండి**

1. కన్నన్‌కు అసంతృప్తి ఎందుకు కలిగింది?
2. ఓసెఫ్ ఎద్దులను ఎందుకు అమ్మవలసి వచ్చింది?
3. ఓసెఫ్ కన్నీళ్ళు ఎందుకు తుడుచుకున్నాడు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III

దీక్షాదినాలు ముగిసిపోయి ఈస్టర్ పండుగ వచ్చింది. ఎంత పేదవాళ్ళయినా సరే, క్రైస్తవులకు ఇది ఒక ఆనందోత్సాహాల దినం. ఆ రోజున ప్రతి వంటగదిలోంచీ ఘుమఘుమలాడుతూ మాంసం వాసనలొస్తాయి. మూకుళ్ళలో అప్పాలు సుయ్యిమని చప్పుడు చేస్తూ మత్తెక్కించే వాసనల్ని వెదజల్లుతుంటాయి. వేడి మాంసం కూర, కొబ్బరి ముక్కలు, అట్లు, కొన్ని పళ్ళేలలో అక్కడ ఉంటాయి. అక్కడ ఎటు చూసినా సంతోషమే. ఈ అద్భుతమైన రోజున ఆనందంలేని ఇళ్ళుండనే ఉండవు. కాని ఓసెఫ్ దేనికోసమో ఎదురుచూస్తూ కూర్చున్నాడు. దగ్గర్లో ఎవరో పొలం దున్నుతున్నారు. ఆ నాగలివాడి మధురస్వరం ఓసెఫ్‌కు వినబడుతోంది. ఆ పాట అతనిలోని రైతు హృదయాన్ని దహించివేస్తోంది. దొడ్లో సాలెగూళ్ళు నిండి, ఎత్తుగా నిలబడి ఉన్న నాగలిని చూస్తే అతని హృదయం బాధతో నిట్టూరుస్తోంది. మళ్ళీ తనకు జీవితంలో ఎప్పుడైనా కన్నన్‌లాంటి ఓ జత ఎద్దులు, ఓ నాలుగైదెకరాల మంచి భూమి వచ్చి ఈ నాగలిని ఉపయోగించగలుగుతాడా? అటువంటి రోజును చూసే అదృష్టం తనకుందా అని ఓసెఫ్ నిస్సహాయంగా ఆలోచించాడు.

"ఏమయ్యోవ్! ఎంతసేపని అట్లా కూచుంటావ్? జరిగిందేదో జరిగిపోయింది. కొట్టాయం వెళ్ళవా ఏమిటి? దాన్ని రేపు అత్తారింటికి పంపించవా ఏం?" ముభావంగా కూచున్న ఓసెఫ్‌ను భార్య మరియా మందలించింది.

కూతుర్ని మర్నాడే అత్తారింటికి పంపించాలి. ఇంకా పెట్టాల్సిన బట్టలు పెట్టనే లేదు. ఓసెఫ్‌కు ఇష్టం లేక కాదు గాని చేతిలో డబ్బులు లేవు. మరియా ఇరవై రూపాయల చీటీ కడుతోంది. దుర్భరమైన రోజుల్లోకూడా కడుపు కట్టుకుని, ప్రతి మెతుకూ జాగ్రత్తగా చూసుకుంటూ వాళ్ళు ఆ చీటీ కడుతున్నారు.

ఓసెఫ్ ఇంక దుకాణానికి వెళదామని లేచి నిలబడ్డాడు. "నాన్నా, రవికల గుడ్డ కాస్త మందం ఉండేట్టు చూడు," అని చెప్పింది అతని కూతురు కత్రి.

"భూమిశిస్తు కట్టలేదు గదూ, అదికూడా కట్టిరా," అంది మరియా.

ఓసెఫ్ చంకలో గొడుగు పెట్టుకుని, భుజంమీద ఓ తుండు వేసుకుని, బొడ్లో ఓ పాన్ దోపుకుని బయల్దేరాడు.

ఈస్టర్ సందడి, ఆనందోత్సాహాలు కొట్టాయంలో ఏమీ తక్కువలేవు. క్రైస్తవుల దుకాణాలు ఒక్కటి కూడా తీసిలేవు. కాని బట్టల దుకాణాలు చాలానే ఉన్నాయి. ఓసెఫ్ ఒకటి రెండు దుకాణాలలోకి వెళ్ళి రకరకాల బట్టల ధరలు, నాణ్యం కనుక్కున్నాడు.

"అబ్బో – ఎంత ధరో!" బట్టల ధర విపరీతంగా ఉన్నదని అతని అభిప్రాయం. "ఏదేమైనా నేనింకో రెండు మూడు దుకాణాల్లో కనుక్కోవాలి. ఎక్కడ అణా తక్కువకు దొరుకుతుందో ఎవరికి తెలుసు" అనుకున్నాడు. అట్లా దుకాణాలన్నీ తిరిగాడు. అట్లా నడుస్తూ నడుస్తూ మునిసిపల్ భవనం ముందుకు చేరుకున్నాడు. అక్కడ, గోడ బైటనే, చాలా ఎద్దుల్ని వరసగా నిలబెట్టారు. అవన్నీ ఎంత బక్కచిక్కి ఉన్నాయంటే వాటి పక్కటెముకలు లెక్కపెట్టొచ్చు. ఎముకలమీద కప్పిన చర్మం తప్ప మరేమీ లేదు. వాటిలో కొన్ని చివరి రోజుల్లో కొచ్చిన ముసలి ఎద్దులు. కొన్నిటికి తోకలు తెగిపోయాయి. కొన్నిటికి ఏళ్ల తరబడి బళ్లు లాగిన గుర్తుగా మెడలు కాయగాసి ఉన్నాయి. కొన్నిటికి కొమ్ములు ఎదుగుదల ఆగిపోయి చాలా రోజులయినట్టున్నాయి. కొన్ని మనిషి భూతదయలేమిని ప్రకటిస్తున్నాయి. ఆ ఎద్దుల్లో అటువంటి సంగతులెన్నో కనబడతాయి. వాటన్నిటిమీదా మునిసిపాలిటీ నల్లని మృత్యుముద్ర వేసింది. వాటిలో ఇంకా ఏమన్నా మిగిలి ఉంటే ఈస్టర్ పర్వదినాన



SCERT TELANGANA

మాంసంగా మారబోతోంది. అట్లా ముద్రవెయ్యని పశువుల్ని కోసి అమ్మే కటికవాళ్ళమీద మునిసిపాలిటీ కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రజల ఆరోగ్యాన్ని అన్నిటికన్న మిన్నగా భావించే మునిసిపాలిటీ ఈ పరీక్షను ఎప్పుడూ సడలించలేదు. ఓసెఫ్ అక్కడ నిలబడి కాసేపు తేరిపార జూశాడు. అతని దయాహృదయం కదిలిపోయింది. అప్పటికే అక్కడ మొత్తం దాదాపు నలభై ఎద్దులున్నాయి. ఇంకా ముద్ర వెయ్యడానికి రైతులు పశువుల్ని తీసుకొస్తూనే ఉన్నారు. ఓసెఫ్ వాటివంక మరణశిక్ష పడిన మిత్రులవేపు చూసినట్టు చూసి ఉత్తరం వైపు నడక సాగించాడు.

హఠాత్తుగా అతను వణికిపోయాడు. నమ్మశక్యం కాని సంగతి. మందగిస్తున్న కంటిచూపు మోసం చేయడం లేదు గదా అనుకున్నాడు. అక్కడ ఎముకలు తేలిన ఓ పశువును చూసి, ఆ వృద్ధుడి హృదయం కుంగిపోయింది. కళ్ళు చీకట్లు కమ్మాయి. జలదరింపు కలిగింది. ఔను, అది కన్ననే.

"కన్నన్" అంటూ గుండె లోలోతుల్లోంచి కేకవేశాడు. ఒక్క గంతులో ఆ పశువును చేరుకున్నాడు. తనకు సౌఖ్యాన్నీ, ఆశనూ కలిగించిన ఆ గొంతు విని, పశువు మొద్దుబారిపోయింది. కన్నన్ అప్పుడు ఆ బ్రహ్మాండమైన భవనం ముందర తలదించుకుని ఉంది. మళ్ళీ ఒకసారి దాని చెవుల్లో జీవితం ప్రతిధ్వనించింది. తల పైకెత్తి చుట్టూ చూసింది.

"బిడ్డా, నన్ను గుర్తుపట్టావా? నిన్నీ స్థితిలో చూడవలసి వచ్చిందా?' ప్రేమ స్పందిస్తున్న గుండెలకు అతను ఆ పశువును హత్తుకున్నాడు. దాని తలమీద నిమిరాడు. ఆ చేతుల స్పర్శ గుర్తించగానే అది తోకెత్తింది. అది తన నోటితో కాదు, హృదయంతో ఏడ్చింది. కన్నన్‌మీద కూడా ముద్ర ఉందేమోనని చూశాడు ఓసెఫ్. ఔను, ముందరికాళ్ళమీద ముద్ర స్పష్టంగా ఉంది. దాన్ని చెరిపెయ్యడానికి ప్రయత్నించాడు. కాని మునిసిపాలిటీ వేసిన ఆ నల్లముద్రను చెరపడం అంత సులభం కాదు.

**ఆలోచించండి - చెప్పండి**

1. ఓసెఫ్ హృదయం ఎందుకు బాధపడుతుంది?
2. మున్సిపల్ భవనం ముందున్న ఎద్దులు ఎలా ఉన్నాయి?
3. హఠాత్తుగా ఓసెఫ్ ఎందుకు వణికిపోయాడు?

## IV

కన్నన్‌కు కడుపుకింద ఒక రసి కారుతున్న పుండు ఉంది. దాని చుట్టూ ఈగలు ముసురుతున్నాయి.

"ఇదివరకు ఈ ఎద్దు నీదా?" అని అడిగాడు ఒక కటికవాడు.

"దీన్ని ఇక్కడికి తీసుకొచ్చింది నువ్వేనా?" అని అతణ్ణి అడిగాడు ఓసెఫ్.

"ఔను" అన్నాడు కటికవాడు.

కన్నన్ తన ప్రియమైన యజమాని చెమటబారిన ఒంటిని నాకడం మొదలుపెట్టింది. ఆ చెమటను చల్లబరచడానికే అది తన జీవితంలో అత్యధికం వెచ్చించింది. తన జీవిత చరమదశలో కూడ ఆ చెమటే నాకుతోంది. ఆ చెమట రుచి దానికి బాగుంటుంది, అది దాని జీవితంలో భాగం. ముసలిరైతు వెచ్చని కన్నీళ్ళు కన్నన్ ముఖంమీద రాలాయి.

"వెళ్ళనీ, ఇప్పటికే ఆలస్యమైంది. మధ్యాహ్నంలోపు ఈ మాంసం దుకాణానికి చేర్చాలి" ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్న ఆ ఇద్దర్నీ ఉద్దేశించి అన్నాడు దుకాణదారు. రెండు మూడు ఎద్దుల్ని తీసుకుని వెళ్ళిపోతున్న వ్యాపారుల్లో ఒకరు కన్నన్‌ను



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

కూడా తీసుకురావాలని సైగచేశాడు. అంతే ఇక, ఓ రెండు మూడు గంటల్లో కన్నన్ ఈస్టర్ విందుకు మాంసాహారాన్ని సమకూరుస్తుంది.

– × × × –

చీకటి పడుతోంది. "దీపాలు పెట్టేలోపు ఈ అరుగు ఊడ్చెయ్యమ్మా" ఓసెఫ్‌కోసం ఎదురుచూస్తున్న మరియా కూతురికి చెప్పింది.

"నాన్నకింత ఆలస్యమయిందేమిటమ్మా?" అడిగింది కత్రి.

"పనిమీద వెళ్ళాడుగా, రానీ" అని మరియా సర్దిచెప్పింది.

"కొట్టాయంకే వెళ్ళి ఉంటే, ఎప్పుడో రావాల్సింది" తన బట్టలకోసం ఎదురుచూస్తున్న కత్రి అసహనంగా అంది. ఆమె కళ్ళు దారిమీదనే ఉన్నాయి. మరియా కూడ ఎదురుచూస్తూనే ఉంది. ఓసెఫ్ జాడలేదు. దీపం వెలిగించారు.

కింద ఆమె ఒక తెల్ల ఆకారాన్ని చూసింది. "అమ్మా, నాన్న వచ్చాడు. ఔనౌను, నాన్నే" కత్రి ఆనందంగా కేకలు వేసింది. నాన్నను తానే మొట్టమొదట చూశానని సంబరంగా ఉంది. తల్లీకూతుళ్ళిద్దరూ ఒకే ఆలోచనతో చూస్తూ నిలబడిపోయారు.

బట్టలకోసం ఆశగా ఎదురుచూస్తున్న ఆ యువతి కళ్ళ ముందరే ఓసెఫ్ కన్నన్‌తో కలిసి లోపలికి వచ్చాడు.

"ఓయ్, ఇది కన్నన్," కత్రి ఆశ్చర్యంతో అంది.

"బట్టలేవి? నువు దీన్ని కొనుక్కొచ్చావా?" అడిగింది మరియా. కన్నన్ తన పాత దొడ్లో ప్రవేశించి సంతోషంతో నేలమీద ఒరిగింది.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

వాళ్లు అతణ్ణి వెయ్యి ప్రశ్నలతో వేధించారు. గొంతెత్తి అరిచారు. ఓసెఫ్ ఒక్కమాట మాట్లాడలేదు. అతని ఒళ్ళంతా చెమటతో తడిసి ముద్దయిపోయింది.

"నాన్నా, నువ్వు నాకింత పని చేస్తావని ఎప్పుడూ అనుకోలేదు" కళ్ళనిండా నీళ్ళతో అంది కత్రి.

"బిడ్డా," తండ్రి డగ్గుత్తికతో జవాబిచ్చాడు "నాకు నువ్వెంతో కన్నన్ అంతే. కసాయివాళ్ళు..." తుండుతో కళ్ళొత్తుకున్నాడు. అతను ఆ వాక్యం పూర్తిచెయ్యలేక పోయాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. బిడ్డకు ఓసెఫ్ ఇచ్చిన సమాధానమేమిటి?
2. కసాయి వాళ్ళు కన్నన్‌ను ఏమి చేయాలనుకున్నారు?
3. ఓసెఫ్ చేసిన పనివల్ల మీకు తెలిసిన నీతి ఏమిటి?

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

**అ) కింది అంశాలలో ఏదైనా ఒక అంశం గురించి మాట్లాడండి.**

1) ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.

2) ఈ కథకు మరో పేరు సూచించండి. కారణాలు చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**ఆ) కింది వాక్యాలు పాఠంలోని ఏ పేరాలో ఉన్నాయో గుర్తించండి. ఆ వాక్యాల కింద గీత గీయండి.**

1) ఒకసారి దాని చెవుల్లో జీవితం ప్రతిధ్వనించింది.

2) అది తన నోటితో కాదు; హృదయంతో ఏడ్చింది.

**ఇ) కింది పేరా చదువండి. ఖాళీలు పూరించండి.**

ఒక పండుగరోజు ఆశ్రమంలో సేవచేస్తున్న ఒక ముసలమ్మ హాలుకు ఎదురుగా ఉన్న నేలమీద ముగ్గులు వేస్తోంది. అది రమణమహర్షిగారి కంట పడింది. పాటీ! అని భగవాన్ పిలువగా ఎంతో సంతోషంగా భగవాన్ దగ్గరకు వచ్చిందామె. "ఇదిగో అవ్వా! కష్టపడి ముగ్గులు పెడుతున్నావు గాని, అది బియ్యపుపిండేనా?" అన్నారు



SCERT TELANGANA

భగవాన్. "కాదు! రాతిముగ్గే" అంది ఆ అవ్వ. "అయ్యో! చీమలకైనా ఉపయోగం ఉండదే. ముగ్గులు పెట్టడం అంటే చీమలకు ఆహారం వేయడమన్నమాట. ఆ ధర్మం విడిచిపెట్టి అచ్చంగా రాతిముగ్గే పెడితే చీమలు ఆ పక్కకే రావు. ఒకవేళ వచ్చినా ఆ ఘాటుకు చచ్చిపోతాయి కూడా. ఎందుకది? కొంచెమైనా బియ్యపు పిండి చేర్చుకోండి" - అని సెలవిచ్చారు భగవాన్. ఆ మాటలు విన్నవారొకరందుకొని "ధనుర్మాసంలో ముగ్గులు అధికంగా పెట్టడం చీమలకు ఆహారం వెయ్యడం కోసమేనా!" అన్నారు. "ఆ! కాకపోతే మరేమి? కొత్త ధాన్యం వచ్చిన సంబరంతో రంగవల్లులు తీర్చి చీమలకు ఆహారం వేస్తారన్నమాట. 'పెద్దలు నిర్ణయించిన ఆచారాలన్నీ జీవకారుణ్యంతో కూడినవే! ఇప్పుడవి పాటించేదెవరు? అలంకారానికి ఏదో చేస్తారంతే" అన్నారు భగవాన్.

**పై పేరా ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.**

1) జీవకారుణ్యం అంటే ______________________

2) ముగ్గులు పెట్టడంలో అంతరార్థం ______________________

3) పూర్వాచారాలను పాటించాలి ఎందుకంటే ______________________

4) పై పేరాకు శీర్షిక ______________________

5) పై పేరాలోని 5 ముఖ్యమైన పదాలు ______________________

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) 'పశువులపట్ల క్రూరత్వాన్ని మానాలని ఉపన్యాసాలు వింటే ఓ సెఫ్‌కు చిర్రెత్తేది' ఎందుకని?

2) కన్నన్‌తో తిరిగివచ్చిన తండ్రిని చూసి కత్రి "నాన్నా!" నువ్వు నాకింత పనిచేస్తావని అనుకోలేదు. అలా అనడంలో ఆ అమ్మాయి ఉద్దేశం ఏమిటి?

3) ఈ కథకు మీకు తోచిన ముగింపునివ్వండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) మూగజీవాలమీద ఎందుకు ప్రేమ చూపించాలి?

### సృజనాత్మకత / ప్రశంస

అ) 'మూగజీవులకు నోరొస్తే.....' అనే అంశాన్ని ఊహించి ఒక కథ రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

**అ) గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1) పిల్లల మనసులో ఏముంటుందో తల్లి పసిగడుతుంది.

2) దొడ్లో పశువులు మేతకు మాడితే ఆ ఇంటికి అరిష్టం దాపురిస్తుందని వ్యవసాయదారుల నమ్మకం.

3) వర్షాకాలం రాగానే రైతులు వ్యవసాయ పనుల్లో మునిగిపోతారు.

4) అసహనం ఇబ్బందులకు గురిచేస్తుంది.

5) బస్సు రాకపోవడంతో గత్యంతరం లేక ప్రజలు నడుచుకొంటూ వెళ్ళారు.

**ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) భూతదయ ______________

2) ఆలాపన ______________

3) బృందగానం ______________

4) రికాణా ______________

### వ్యాకరణాంశాలు

**అ) కింది పేరా చదువండి.**

ఒక చీమ నదినీటిలో పడింది. ఆ చీమను ఒక పావురం చూసింది. ఆ పావురం ఎండిన ఆకును నీటిలో వేసింది. చీమ ఆకుపై ఎక్కి ఒడ్డుకు చేరింది. చీమ పావురానికి కృతజ్ఞత తెలుపుకున్నది. ఆరోజు నుండి అవి మంచి స్నేహితులుగా జీవించాయి.

పై పేరా నుండి కర్త, కర్మ, క్రియలను కింద చూపిన విధంగా వేరు చేయండి.

| | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| ఉదా: | చీమ | నీరు | పడింది |
| | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## ద్వంద్వ సమాసం

★ కింది వాక్యం చదువండి, పరిశీలించండి.

'రామలక్ష్మణులు చాలా గొప్పవారు.'

పై వాక్యంలో నామవాచక పదాలను సులభంగా గుర్తించవచ్చు. అవి రామలక్ష్మణులు. ఇందులో మొదటి పదం రాముడు. రెండవ పదం లక్ష్మణుడు. వీటిని రాముడు మరియు లక్ష్మణుడు అని విడిగా చెప్పుకొంటాం. ఈ విధంగా **సమ ప్రాధాన్యంగల నామవాచకాల మధ్య ఏర్పడే సమాసాన్ని 'ద్వంద్వ సమాసం' అంటారు.**

**అ) కింది వాక్యాలలోని ద్వంద్వ సమాస పదాలను గుర్తించి ఆ పదాలకు విగ్రహవాక్యాలు పట్టికలో రాయండి.**

1) రంజాన్ మాసంలో ఆకలిదప్పులను ఓర్చుకునే నియమమే రోజా.

2) తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమానురాగాలు కురిపిస్తారు.

3) ఓసెఫ్ రాత్రింబవళ్ళు పొలంలో పనిచేసేవాడు.

4) అన్ని పండుగలు ఆనందోత్సాహాలతో జరుపుకునేవే.

5) కూరగాయలు రైతుబజారులో దొరుకుతాయి.

6) వ్యాపారంలో లాభనష్టాలు సహజమే.

| | ద్వంద్వ సమాసపదం | విగ్రహవాక్యం |
|---|---|---|
| ఉదా: | ఆకలి దప్పులు | ఆకలి మరియు దప్పిక |
| 1) | | |
| 2) | | |
| 3) | | |
| 4) | | |
| 5) | | |

### భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

యజమానుల నిర్బంధంలో, సర్కస్‌లో పక్షులు, జంతువులు పడే బాధలను గురించి తెలుసుకొని ఒక నివేదిక రాయండి. తరగతిలో ప్రదర్శించండి.

**సూక్తి**

**కల్మషంలేని మూగజీవుల అనుబంధం చాలా గొప్పది.**




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 7. శుభోదయం

– మామిడిపల్లి సాంబశివ శర్మ

కింది బొమ్మను చూడండి



ప్రశ్నలు

1. పై బొమ్మలో మీరేమి గ్రహించారు?
2. ఇట్లాంటి దృశ్యాలను మీరెప్పుడైనా చూసారా?
3. సూర్యోదయం కావడంతో ఏం జరుగుతుంది?
4. తెలంగాణలోని ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలంటే ఏం జరగాలి?

పాఠం ఉద్దేశం

తెలంగాణ ప్రాంతం అన్నింటిలో ముందుండాలి. ఇక్కడి నేల పాడిపంటలతో, పచ్చదనంతో కళకళలాడాలి. ప్రజలు, నాయకులు విద్యావంతులై నీతిమంతులుగా ఉండాలని కోరుకోవడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'పద్య' ప్రక్రియకు చెందినది. పద్యం ఛందోబద్ధమైనది. తెలంగాణను ఉద్దేశించి మామిడిపల్లి సాంబశివశర్మ రాసిన ఈ పద్యాలు *1954* కరీంనగర్ నుండి వెలువడిన 'సారస్వత జ్యోతి' అనే త్రైమాసిక పత్రికలో ముద్రితమయ్యాయి. దాని నుండి ప్రస్తుత పాఠ్యభాగం గ్రహించబడింది.

## కవి పరిచయం



**28-06-1920**
**09-01-1988**

మామిడిపల్లి సాంబశివశర్మ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జన్మించాడు. ఈయన నటుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. ఈయనకు 'మధురకవి', 'విద్వత్కవి' అనే బిరుదులు ఉన్నాయి. శ్రీ రాజరాజేశ్వర సుప్రభాతం, శ్రీ ముక్తేశ్వర సుప్రభాతం మొదలైన రచనలు చేశాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పద్యాలను, వాటి భావాలను శ్రద్ధగా వినండి. పద్యాలను చదువండి.
- బొమ్మల ద్వారా మీరు ఊహించిన విషయాన్ని పాఠంలో పోల్చుకోండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచరును అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA

## I

ఉ. మా తెలగాణ మందు నవమంజుల దివ్య సరస్వతీద్యుతుల్
పూతలు పూచి కాచి రసపూర్ణములై ఫలియింపగావలెన్
నీతుల జిమ్మి మానవుల నెమ్మదులన్ కరిగింపగావలెన్
తాతలనాటి సత్కవన ధాటుల నాటక మాడగావలెన్. 1

**ఆలోచించండి - చెప్పండి**

1. తెలంగాణ ప్రజల చదువులు ఏవిధంగా ఉండాలి?

## II

✿ఉ. మా తెలగాణ మందు సుకుమార మనోహర భావమగ్నులౌ
నేతలు దేశభక్తులయి నిండు మనంబులతోడ సాహితీ
జ్యోతి వెలుంగజేసి దమ యూహల నందఱకందజేసి వి
ఖ్యాతి గడింపగావలె సుఖంబున దేశమునుంపగావలెన్. 2

ఉ. మా తెలగాణ మందు కుసుమంబులతో ఫలపత్ర రాజితో
లేత చిగుళ్ళతో పొటకరించిన కొమ్మలతో నిరీక్షక
వ్రాతము దన్ను చూతములు రంభలు ద్రాక్షలు నారికేళముల్
భూతలమందు నందనము పొందికలన్ మొలిపింపగావలెన్. 3

**ఆలోచించండి - చెప్పండి**

1. తెలంగాణములో నేతలు ఎట్లా ఉండాలి?
2. సాహితీజ్యోతి వెలిగించడం అంటే ఏమిటి?
3. తెలంగాణ సస్యశ్యామలంగా మారడానికి ఏం చేయాలి?



SCERT TELANGANA

## III

ఉ. మా తెలగాణ మందలి సమర్థులు భీతుల నోమగావలెన్
భూత దయాపరుల్ పరుల బ్రోవవలెన్ నవరాజకీయ ని
ష్ణాతులు సత్యసంధులయి సజ్జనకోటుల నేలగావలెన్
సీతల భంగి నాంధ్రు పతిసేవల వేమరు జేయగా వలెన్. 4

✿ఉ. మా తెలగాణ మందు గల మానవులెల్లరు నీతిమంతులై
పూత చరిత్రులై పలికి బొంకని వారయి ధర్మబద్ధులై
ఖ్యాతిగలారలై పరుల కష్టములన్నిటి దీర్చువారలై
భూత హితాత్ములై భువన పూజితులై విలసిల్లగావలెన్. 5

**ఆలోచించండి - చెప్పండి**

1. భూతదయాపరులు అంటే ఎవరు?
2. రాజకీయనాయకులు ఎట్లా ఉండాలి?



**తాత్పర్యాలు**

1. మన తెలంగాణలోని చదువులు కొత్తకాంతులను విరజిమ్మాలి. ఇక్కడి చదువులు చిన్నపూతగా మొదలై కాయలు కాయాలి. అవి మంచి రుచికరమైన రసాలతో నిండిన ఫలాలుగా మారాలి. నీతిని ప్రబోధిస్తూ మనసులను కరిగించాలి. పూర్వకాలపు మంచి రచనా విధానాలను ప్రదర్శించాలి.
2. మన తెలంగాణలో సుకుమారమైన, చక్కని భావాలుకల నాయకులున్నారు. వారు దేశభక్తులై నిండు మనసులతో ప్రజలందరికీ హితాన్ని, క్షేమాన్ని చేకూర్చాలి. ఆలోచనల వెలుగులు అందరికీ అందించాలి. మన దేశంలో సుఖశాంతులు వెల్లివిరిసేలా ప్రయత్నించాలి. తద్వారా కీర్తిని గడించాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

3. మన తెలంగాణ భూమి నందనవనంగా మారాలి. ఇందుకు రకరకాల పూలు, పండ్లు, ఆకులు, లేత చిగుళ్ళతో అందాలను చిందిస్తున్న కొమ్మలతో నిండియుండాలి. ఫలాలకై నిరీక్షించే వారిని తృప్తిపరిచే మామిడి, అరటి, ద్రాక్ష, కొబ్బరి చెట్లతో నిండుగా ఉండాలి. ఇంద్రుని ఉద్యానవనమైన నందనవనంగా, భూతల స్వర్గంగా మారాలి.

4. తెలంగాణలో ఉండే భయపడుతున్న వారికి సమర్థులు బాసటగా నిలిచి వారిని కాపాడాలి. భూతదయ గలవారు ఇతరులను ఆదుకోవాలి. రాజకీయ నాయకులు సత్యంపలికేవారై మంచి వాళ్ళను రక్షించాలి. సీతవలె స్త్రీలు దాంపత్య ధర్మాన్ని పాటించాలి.

5. తెలంగాణలోని మానవులందరూ నీతిగలవారై, పవిత్ర చరిత్రగలవారై, అబద్ధమాడనివారై, ధర్మాచరణపరులు కావాలి, ఇతరుల కష్టాలను తీరుస్తూ, మేలు కోరుతూ ప్రపంచ గౌరవం పొందాలి.

## ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) 'నేతలు నీతిమంతులైతే ప్రజలకు మేలు కలుగుతుంది' చర్చించండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదివి కింది భావాలనిచ్చే పంక్తులు ఎక్కడున్నాయో గుర్తించి గీత గీయండి.**

1) సుకుమారమైన చక్కని భావాలుకల దేశభక్తులైన నాయకులున్నారు.

2) మామిడి, అరటి, ద్రాక్ష, కొబ్బరిచెట్లు.

3) రాజకీయనాయకులు సత్యమేవ్రతంగా కోట్లాది ప్రజలను పాలించాలి.

**ఆ) కింది కవితను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

చిమ్మచీకటి రాత్రి
శిథిలమై పోయింది
తూర్పు వాకిట మరల
తొలిప్రొద్దు పొడిచింది





SCERT TELANGANA

కలువ కనుమూసింది
కమలమ్ము మురిసింది
గాలి ఈలలు వేసి
కమ్మగా పాడింది

– డా॥ పల్లా దుర్గయ్య

1) ఈ కవిత రాసింది ఎవరు?

2) ఈ కవిత దేనికి సంబంధించింది?

3) చిమ్మచీకటి శిథిలంకావడం అంటే ఏమిటి?

4) పొద్దు పొడవడం అంటే ఏమిటి?

5) కలువ కనుమూయడం అంటే ఏమిటి?

## II వ్యక్తీకరణ – సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) నవరాజకీయ నిష్ఠాతులు, సత్యసంధులు కావాలని కవి ఎందుకు కోరుకుంటున్నాడు?

2) "మా తెలగాణమందుగల మానవులెల్లరు నీతిమంతులై, పూజితులై విలసిల్లగావలెన్" అని కవి అనడంలో ఉద్దేశం ఏమిటి?

3) 'సీత'ను ఆదర్శంగా తీసుకోవాలని కవి ఎందుకు అన్నాడు?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) ఈ పాఠం ఆధారంగా 'తెలంగాణ' గురించి కవి ఆకాంక్షను పదివాక్యాలలో రాయండి.

### సృజనాత్మకత / ప్రశంస

అ) ఈ పాఠంలోని పద్యాల ఆధారంగా బంగారు తెలంగాణ నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని నినాదాలు తయారుచేయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది వాక్యాలలో సమాన అర్థాన్ని ఇచ్చే పదాలను గుర్తించండి.**

1) ధరణి కాలుష్యాన్ని భరించలేదు. దానితో భూతలంపై తాపం పెరుగుతున్నది. చెట్లుంటే వానలతో నేలతల్లి చల్లబడుతుంది.

2) మానవత్వం కలవారే మానవులు. మనుషులకు కరుణ ఉండాలి. భూతదయలేని నరులు రాక్షసులే.

**ఆ) కింది గీత గీసిన పదానికి గల నానార్థాలు రాయండి.**

దసరా <u>నవ</u>రాత్రులను <u>నవ</u> ఉత్సాహంతో జరుపుకున్నాం. ____________ ____________

**ఇ) కింద ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) ఖ్యాతి : ____________________________________

2) ఏలు : ____________________________________

3) విలసిల్లు : ____________________________________

### వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాల్లోని ద్వంద్వ సమాసపదాలను గుర్తించి, వాటికి విగ్రహవాక్యాలను రాయండి.**

1) వాలిసుగ్రీవులు ఇద్దరూ సోదరులు.

2) రాత్రింబగళ్ళకు సూర్యచంద్రులు కారణం.

3) కష్టసమయాల్లో శక్తియుక్తులు ప్రదర్శించాలి.

4) సుఖదుఃఖాల పట్ల సమభావం చూపాలి.

| | సమాసపదం | విగ్రహవాక్యం |
|---|---|---|
| 1) | | |
| 2) | | |
| 3) | | |
| 4) | | |
| 5) | | |



SCERT TELANGANA

**ఆ) కింది పదాలను విడదీయండి.**

1) మానవులెల్లరు = ____________ + ____________

2) సత్యసంధులయి = ____________ + ____________

3) నాటకమాడగావలెన్ = ____________ + ____________

**ఇ) కింది పదాలను కలిపి రాయండి.**

1) మానవులు + అందరూ = ____________

2) నాయకులు + ఉన్నారు = ____________

3) అబద్ధము + ఆడకూడదు = ____________

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- తెలంగాణ గురించి లేదా తెలంగాణ గొప్పదనం గురించి తెలిపే రెండు, మూడు పద్యాలు లేదా ఒక పాటను సేకరించండి. దాని భావాన్ని తెలుసుకోండి. దాన్ని రాసి ప్రదర్శించండి.

( లేదా )

- తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సేకరించండి. నివేదిక రాయండి.

**సూక్తి**

ఫలితాలన్నిటినీ నిర్ణయించేది
నిర్మాణయుతమైన పనిమాత్రమే

## చదువండి - తెలుసుకోండి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు 1969 సం॥లో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు అమరులైనారు. ఆనాటి నుండి ఏదో ఒక రూపంలో తెలంగాణ ఉద్యమం నడుస్తూనే ఉన్నది. 2009 డిసెంబరు నెలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు (కె.సి.ఆర్) చేపట్టిన నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. ఈ ఉద్యమంలో నాయకులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కవులు, కళాకారులు, స్త్రీలు మొత్తం తెలంగాణ సమాజమంతా పాల్గొన్నది. తెలంగాణ ప్రజల పోరాట ఫలితంగా, త్యాగాలకు గుర్తుగా 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కె.చంద్రశేఖర్‌రావు (కె.సి.ఆర్) ప్రమాణ స్వీకారం చేసి అధికారం చేపట్టాడు. తెలంగాణను 'బంగారు తెలంగాణ'గా మార్చడానికి ఆయన అనేక పథకాలను ప్రవేశపెట్టాడు. పచ్చని చెట్లతో నందనవనంగా తెలంగాణ శోభిల్లేటట్లుగా 'హరితహారం' పథకం, చెరువులన్నీ నీటితో నిండి పంటలన్నీ పండి తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేటట్లుగా 'మిషన్ కాకతీయ' పథకం, ప్రజల దాహార్తిని తీర్చే 'మిషన్ భగీరథ' పథకం, పేద ఆడపిల్లల వివాహాల కోసం 'కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్' మొదలగు పథకాలను అమలుపరుస్తున్నారు. ఈ పథకాలన్నీ నాటి కవి ఆకాంక్షకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 8. షహనాయ్ షెహన్‌షా

మూలం : డా॥ సామల సదాశివ

కింది బొమ్మను చూడండి






**ప్రశ్నలు**

1. పై చిత్రంలోనివారెవరు?
2. వారి ప్రత్యేకతలు ఏమిటి?
3. మీకు తెలిసిన మరికొంతమంది సంగీత విద్వాంసుల గురించి చెప్పండి.
4. వీరి గురించి మనం ఎందుకు తెలుసుకోవాలి?

**పాఠం ఉద్దేశం**


ఎంత కఠినమైన పని అయినా సాధించాలి అనే తపన ఉంటే, అందుకోసం నిరంతరం ప్రయత్నిస్తే ఆపనిని తప్పక సాధించవచ్చు. అట్లా సాధించినవారు గొప్పవారుగా గుర్తింపుపొందుతారు. వాళ్ళ జీవితం తరువాతి వారికి ప్రేరణ కలిగిస్తుందని తెలియజేయడం ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'వ్యాసం' అనే ప్రక్రియకు చెందినది. వివరించి చెప్పబడేది లేదా రాయబడేది వ్యాసం. ఈ పాఠ్యభాగం డా॥ సామల సదాశివ రాసినది.

## రచయిత పరిచయం



11-05-1928
07-08-2012

డా॥ సామల సదాశివ కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగామ్ మండలం తెనుగు పల్లెలో జన్మించాడు. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, ఫార్సీ, హిందీ, మరాఠీ భాషల్లో ఈయన పండితుడు. ఉర్దూ, ఫార్సీ, మరాఠీ కవులు, రచయితల సాహిత్యాన్ని ఈయన తెలుగులోకి అనువాదం చేశాడు.

ఉర్దూ సాహిత్య చరిత్ర, అమ్జద్ రుబాయీలు, మలయమారుతాలు, యాది, సంగీత శిఖరాలు మొదలైనవి ఇతని రచనలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ అనువాద రచనా పురస్కారం పొందాడు. కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది. కాకతీయ, తెలుగు విశ్వవిద్యాలయాలు ఈయనను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించాయి.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠం వినండి. బొమ్మ ద్వారా తెలుసుకున్న విషయాలను పాఠంతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకున్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేదో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక లేదా నిఘంటువులో చూసి లేదా మీ టీచర్‌ని అడిగి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA


**I**

21.08.2006 రాత్రి 2.20కి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అస్తమించినాడన్న విషాదవార్త వెలువడింది. మనదేశంలోనే కాక ప్రపంచంలోని అనేక దేశాల్లో సంగీతాభిమానులు సంతాపమగ్నులైనారు. అప్పుడతని వయస్సు 91.

భారతదేశం ఒక అనర్ఘరత్నాన్ని కోల్పోయింది. సంగీతరంగాన భారతరత్నలు మరి కొందరున్నారు. కానీ తమ సంగీతాన్ని కలకాలం నిల్పి దివ్యలోకాలు చేరుకున్న వాళ్ళిద్దరే. ఒకరు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్. ఇంకొకరు ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి. ఇది నా అభిప్రాయం. ఆసేతుహిమాచలం మందిరాల్లో పవళింపు సేవ తరువాత నిద్రించిన దేవతలు ప్రభాత సమయాన ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షహనాయి స్వరాలతో మేల్కొంటారు. లేదా సుబ్బులక్ష్మి సుప్రభాత గానంతో మేల్కొంటారు. ఇంతటి వ్యాప్తి ఇంకే గాయకుని సంగీతానికి గాని, గాయిక సంగీతానికి గాని, వాదకుని సంగీతానికి గాని లభించలేదు.

మనదేశంలో సనాతన కాలం నుంచి శుభకార్యాల్లో వాయించే మంగళవాద్యం షహనాయి. దాన్ని కొన్ని ప్రాంతాల్లో సొన్నాయి, సన్నాయి అంటారు.

బీహార్ రాష్ట్రంలో దుమ్రాన్ అనే చిన్న సంస్థానం ఉండేది. సంస్థానం చిన్నదే. అక్కడి రాజవంశీకులు తమ దర్బార్‌లో షహనాయి వాదకులను ఆస్థాన విద్వాంసులుగా నియమించుకున్నారు. సాలార్ హుసేన్‌ఖాన్ కొడుకు హుసేన్ బక్ష్‌ఖాన్, అతని కొడుకు రసూల్ బక్ష్ ఖాన్, అతనికొడుకు పైగంబర్ బక్ష్‌ఖాన్ తమ వాద్యంలో తలా కొన్ని సవరణలు చేసి పెద్ద పెద్ద గాయికలు, గాయకులు, సితార్ వాదకులు, సరోద్ వాదకులు ఆసీనులయ్యే సంగీత సభావేదిక మీద కూర్చుండే అర్హత సంపాదించినారు.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

పైగంబర్ బక్ష్ కొడుకే బిస్మిల్లాఖాన్. తండ్రి అతణ్ణి షహనాయి నేర్చేముందు బడికి వెళ్ళి కొంతకాలం చదువుకొమ్మని బలవంత పెట్టేవాడు. చదువుకోవటం ఇష్టంలేని బిస్మిల్లాఖాన్ కాశీలో ఉండే తన మేనమామ అలీబక్ష్ విలాయతు దగ్గరికి పారిపోయినాడు. అలీబక్ష్ విలాయతు సంగీత సభల్లో సోలో వాయించే విద్వాంసుడే కాక కాశీ విశ్వనాథాలయంలో షహనాయి వాయించే విద్వాంసుడు. అతడు బిస్మిల్లాఖాన్‌కు చాలా ప్రేమతో షహనాయి వాద్య రహస్యాలు, తనజీవితంలో జరిగిన ఒక రహస్యం కూడా చెప్పినాడు. కాశీని మహాస్మశానం అని కూడా అంటారు. ఆ మహాస్మశానంలో ఏ మూలనో కూర్చుండి అలీబక్ష్ అర్ధరాత్రి షహనాయి సాధన చేస్తున్నాడట. ఎక్కణ్ణుంచో దివ్య పరిమళం. కళ్లు తెరిచి చూస్తే ఒక భవ్యమూర్తి నిలబడి ఉన్నాడట. జటాజూటం. ఒంటినిండా విభూతిరేఖలు, మెడనిండా, దండలకు, ముంజేతికి రుద్రాక్షమాలలు. అతడు మందహాసం చేస్తూ "వాయించు బేటా! వాయించు" అని తన వేళ్ళతో షహనాయిని తాకి అదృశ్యుడైనాడట. అతడు సాక్షాత్తు బాబా విశ్వనాథుడే అని, తన షహనాయిలో అతని స్పర్శ వలన సుస్వరాలు చేరినాయని ఆనందవివశుడై అలీబక్ష్ అనాటి నుంచి ధాటిగా వాయించటం మొదలు పెట్టినాడట. అయితే తన మేనల్లునికి ఆ ముచ్చట చెప్పి "ఇవి దేవ రహస్యాలు. ఇట్లాంటి దివ్యానుభూతులు ఇక్కడ చాలా జరుగుతాయి. ఒకవేళ నీకూ ఇట్లాంటి అనుభవం కలిగితే ఎవ్వరికీ చెప్పకు. జాగ్రత్త!" అని హెచ్చరించినాడట.

ఆ మందిర సముదాయంలోనే ఉన్న బాలాజీ మందిరంలో బిస్మిల్లాఖాన్‌కు స్వరసాధన జేసే సౌకర్యం కలిగించి ఒక గది తాళంచెవి ఇచ్చినాడట అలీబక్ష్. ఆ తాళం చెవిని అతడు రాత్రి 9 గం.ల నుంచి 11 గం.ల వరకే ఉపయోగించవలె. తరువాత మేనమామకు ఇయ్యవలె. ఒకరాత్రి బిస్మిల్లాఖాన్ బాలాజీ మందిరం గదిలో లోపలి నుండి గొళ్ళెం పెట్టి కూర్చుండి సాధన ప్రారంభించినాడు. అకస్మాత్తుగా ఆ గది నిండా దివ్య పరిమళం నిండుకున్నది. కళ్ళు తెరచి చూస్తే అలాంటి దివ్య పురుషుడే! బాలుడైన బిస్మిల్లాఖాన్ భయపడి సాధన మానుకున్నాడట. "బజావ్, బేటా! బజావ్" అని మందస్మితం చేసి అతడు మాయమయినాడు. పెట్టిన గొళ్ళెం పెట్టినట్టే ఉన్నది. ఆ దివ్యపురుషుడు ఎటు వెళ్ళినాడో అని లాంతరు పట్టుకొని ఆ ప్రాంతమంతా వెతికినాడు. ఎవరూ కనిపించలేదు. భయభ్రాంతుడైన బిస్మిల్లాఖాన్ గదికి తాళం వేసి, గబగబా నడుస్తూ ఇంటికి వెళ్ళి తన గదిలో పడుకున్నాడు. ఇంత తొందరగా వచ్చినావేమిరా! అని మేనమామ అతని గదికి వెళ్ళి పలకరిస్తే బిస్మిల్లాఖాన్ గజగజ వణుకుతూ జరిగిందంతా చెప్పినాడు. అలీబక్ష్ అతని చెంపమీద బలంగా చరిచి, "ఇక నోరుమూసుకో" అని వెళ్ళిపోయినాడు. కానీ బిస్మిల్లాఖాన్ తరువాత తన అనుభవాన్ని ఇంటర్వ్యూలలో చాలా మందికి చెప్పినాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. భారతదేశంలో సంగీతాన్ని కలకాలం నిల్పిన వారెవరు?
2. సంగీత సభావేదిక మీద కూర్చుండే అర్హతను ఎవరు సాధించారు?
3. బిస్మిల్లాఖాన్ తన అనుభవాన్ని ఇంటర్వ్యూలో ఏమని చెప్పినాడు?

## II

అలీబక్ష్ 1940లో మరణించినాడు. తన మేనల్లుడు బిస్మిల్లాఖాన్ తనను మించిన ఉస్తాద్ అవుతాడని తన మిత్రులకు గర్వంగా చెప్పుకునేవాడట. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్‌కు కాశీ నగరం పట్ల, విశ్వనాథుని పట్ల, గంగా మాయిపట్ల, తాను నివసించిన సరాయ్‌హరాపట్ల, తన ఇంటిముందటి సరస్వతీ విగ్రహం పట్ల ఆత్మీయతాభావం ఉండేది. కాశీని వారణాశి అని అంటారు. బనారస్ అని గూడ అంటారు. ఖాన్‌సాహెబ్‌కు బనారస్ అన్న పేరు ఇష్టం. అతని నాష్టాకు బనారస్‌లో దొరికే పూరీ, కచోరీ, జిలేబీలే ఇష్టం. బనారస్ పానే ఇష్టం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

బిస్మిల్లాఖాన్‌కు షమ్‌షుద్దీన్ అనే ఒక అన్న ఉండేవాడు. అలీబక్ష్ మరణించిన తరువాత ఆ అన్నదమ్ములిద్దరూ సంగీత సభల్లో కలిసి షహనాయి వాయించేవాళ్లు. చుడీదార్ పైజామాలు, జరీ బుటాల షేర్వానీలు, ఛర్‌ఘురీ పటకాలు ధరించి వేదిక మీద ఆసీనులైన వాళ్ళిద్దరు రాజకుమారుల్లాగా ఉండేవారు. షహనాయి వాద్యంలో అన్న కంటే తమ్ముడే ముందుండేవాడు. అయినా అన్నమీది గౌరవంతో బిస్మిల్లాఖాన్ అణిగి మణిగి వాయించేవాడు. షమ్‌షుద్దీన్ ఖాన్ అల్ప వయస్సులోనే మరణించినందున బిస్మిల్లాఖాన్ ఒక్కడే దేశవిదేశాల్లో సంగీత జైత్రయాత్ర సాగించినాడు.

మన దేశానికి స్వాతంత్ర్యం దొరికిన 15 ఆగస్టు 1947 నాడు లాల్‌ఖిలాలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగానికంటే ముందు దేశమంతా ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షహనాయి స్వరాలనే విన్నది. అప్పుడతని వయసు 31. ఆ వయస్సులోనే అతనికి మంచి గుర్తింపు లభించిందన్నమాట.

జి.ఎన్.జోషి కొన్ని వాద్యాలతో షహనాయి జుగల్బందీ చేయించి ఎల్.పి.లు తీయాలని సంకల్పించినాడు. 'గూంజ్ ఉఠీ షహనాయి' అనే సినిమాలో ఉస్తాద్ అబ్దుల్ హలీం జాఫర్‌ఖాన్ సితార్, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షహనాయి జుగల్బందీ విన్నాడు. అట్లాంటి జుగల్బందీ ఎల్.పి.లో జరిపించాలని జాఫర్‌ఖాన్‌తో మాట్లాడినాడు. "అది 2 ¾ నిమిషాల రికార్డు కనుక ఇబ్బంది లేకుండా సాగింది. ఎల్.పి.లో సాగదు. రెండు వాద్యాలు స్వరవిన్యాసం వేరు, సాధ్యం కాదు" అని తప్పించుకున్నాడు జాఫర్ ఖాన్. అది వాస్తవమే. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఎడింబరో మ్యూజిక్ ఫెస్టివల్‌లో పాల్గొనటానికి వెళ్ళినపుడు ఆ సభకు వచ్చిన ప్రసిద్ధ సితార్ వాదకుడు ఉస్తాద్ విలాయత్ ఖాన్‌తో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షహనాయి జుగల్బందీ ఏర్పాటు చేసినాడు. వాళ్ళ లండన్ ఆఫీసు ఏర్పాటు చేసిందా కార్యక్రమం. ఆ ఎల్.పి అద్భుతంగా వచ్చింది. బాగా అమ్ముడయింది.

చాలా సంపాదించినాడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్. అయినా అతని సంపాదన సరిపోయేది కాదు. సంపాదించేవాడు అతడొక్కడే. తినేవాళ్ళు నూరుగురు. అతని కుటుంబ సభ్యులే ఎనభైమంది. కొడుకులు, కోడళ్ళు, మనుమలు, మనుమరాండ్రు, ముని మనుమలు, ముని మనుమరాండ్లు ఇంకా, కొందరు దగ్గరి బంధువులు భోజన సమయాన అతని ఇంటివాళ్ళే కాక ఆ ప్రాంతాల్లో తిరిగే బీదవాళ్ళు కూడా దస్తర్ ఖాన్ మీద కూర్చుండేవాళ్ళట. అది బిస్మిల్లాహోటల్‌గానే పేర్గాంచింది.

**ఆలోచించండి - చెప్పండి**

1. బిస్మిల్లాఖాన్‌కు ఎవరి పట్ల ఆత్మీయతాభావం ఉండేది?
2. బిస్మిల్లాఖాన్ అన్న గురించి చెప్పండి.
3. జుగల్బందీ, ఎల్.పి.లను గురించి చెప్పండి.

## III

అతడు షియా కనుక మొహర్రం నెలలో, ముఖ్యంగా ఎనిమిదిన కర్బలా మైదానంలో షహీదులయిన వాళ్ళకోసం ఏడ్చేవాడు. నోహా ఖ్వాన్ చేసేవాడు. కరుణరస ప్రధానమైన మర్సియాలు వాయిస్తూ తిరిగేవాడు. వాడవాడంతా ఏడుస్తూ అతని వెంట తిరిగేది.

అవసరమైన సందర్భంలో తప్ప అతడెన్నడూ విచారం ప్రకటించలేదు. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉండేవాడు. తాను బనారస్‌లో విన్న విద్యాధరీదేవి, కాశీబాయి, రసూలన్‌బాయి, సిద్ధేశ్వరీ దేవి ఎంత గొప్పగా పాడేవాళ్ళో తన ఇంటికి వచ్చే శ్రోతలకు సంతోషంగా వినిపించేవాడు. తన తర్వాత తనవాళ్ళంతా ఏమైపోతారో అని రంది ఎప్పుడూ ఉండేది. "ఎవరి అదృష్టం వాళ్ళది" అని సరిపుచ్చుకునేవాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

పాశ్చాత్యదేశాల్లో ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్ సరోద్ వాదనం వింటూ, పండిత్ రవిశంకర్ సితార్ వాదనం వింటూ ఆ దేశాల సంగీత ప్రియులు చాలాకాలం ఆనందం పొందివున్నారు కనుక ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఎల్.పి.లు ఆ దేశాలకు చేరిన తరువాత అతడు కచేరీలో షహనాయి వాయించగా వినాలని ఉబలాటపడ్డారు. 1966లో ప్రతిష్ఠాత్మకమైన ఎడింబరో ఫెస్టివల్లో పాల్గొనవలసిందిగా భారత ప్రభుత్వమే అతన్ని కోరింది. హజ్‌యాత్ర ముగించుకొని ఎడింబరో ఫెస్టివల్లో పాల్గొన్నాడు. ఆ ఫెస్టివల్లో పాల్గొన్న వాళ్ళందరు సంగీత శిఖరాగ్రానికి చేరుకున్న కళాకారులే. ఆ ఫెస్టివల్లోనే షహనాయితో బిస్మిల్లాఖాన్ చేసే స్వరవిన్యాసాన్ని గమనించిన సంగీత ప్రియులు, సామాన్యులు ఆనంద పారవశ్యాన్ని పొందినారు.

ఆ తరువాత ఖాన్ సాహెబ్‌కు విదేశాలకు వెళ్ళటం పట్ల ఆసక్తి కలిగింది. చాలా దేశాల్లో తన సంగీతం వినిపించాడు. మొదట్లో బిస్మిల్లాఖాన్ షహనాయి వాదకులు వాయించే చైతీ, కజిరీ, సావనీ, టుమ్రీ మొ॥ వాటిని వాయించేవాడు. అవి సాధారణంగా మిశ్రఖమాచ్, మాండ్; మిశ్రపీలు లాంటి రాగాల్లో ఉంటాయి. తరువాత మేనమామ దగ్గర ఖయాల్ రాగాలు నేర్చుకున్నాడు. అతడు నేర్చుకున్న రాగాలు యమన్‌కళ్యాణ్, పూర్యా, ముల్తానీ, భాగేశ్రీ, లలత్, కేదారా, భైరవ్, భైరవి, రాక్షససాధన చేసి ఆ రాగాల మీద సంపూర్ణాధికారం సంపాదించినాడు. సాధనకు చాలా ప్రాధాన్యమిచ్చేవాడు ఉస్తాద్. తెల్లవారి లేస్తేనే “పహెలే నమాజ్ ఫిర్ రియాజ్” అనేవాడు. అంటే తొలుత నమాజ్, తరువాత రాగసాధన. ఏ సభలోనైనా అతనికి యమన్ కళ్యాణ్ ఇష్టమైన రాగం. ఆ రాగాన్ని అద్భుతంగా వాయించేవాడు. సరస్వతీ విగ్రహం అతని ఇంటి ముందే ఉండెనాయె. బాబా విశ్వనాథ్ అతని వాద్యంలో అమృతరసం చిలికించినాడాయె. ఈ నమ్మకాలు అతనిలో దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని కలిగించినాయి.

26 జనవరి 1950 మొదటి గణతంత్ర దినోత్సవం ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ కాఫీ రాగంలో వాయించిన ఖయాల్‌తో ప్రారంభమయింది. అతడు ఏ రాగం వాయించినా అద్భుతంగానే వాయించినాడు. అయినా తనకు ‘సచ్చాసుర్’ అంటే స్వచ్ఛమైన స్వరం దొరకలేదని ఆవేదన పడేవాడు. ఎంతటి అదృష్టవంతులకో ఒక్క సచ్చాసుర్ లభిస్తుంది. “అల్లాహ్! నాకు ఐహిక సంపదలేవీ వద్దు. ఒక్క సచ్చాసుర్ ప్రసాదించు” అని నిరంతరం ప్రార్థించేవాడు. సచ్చాసుర్ అంటే స్వచ్ఛమైన స్వరం.

అతడు హాస్యప్రియుడు, ఎప్పుడూ ఫర్నీచర్ లేని తన పాత హవేలీలోని తన గదిలో కూర్చుండి తనను చూడవచ్చిన వాళ్ళను సాదరంగా ఆహ్వానించి చాలా సంతోషంగా సంభాషణ జరిపేవాడు. చిలిపిగా నవ్వేవాడు. తన మాటలతో వాళ్ళను నవ్వించేవాడు. చిన్నాపెద్దా భేదం లేదతనికి. తన కీర్తిపట్ల భేషజం లేని సాదాసీదా మనిషి, సామాన్యుల మనిషి, బనారస్ ఇరుకు సందుల్లో అతడు ఉన్నంతకాలం సైకిల్ రిక్షాలెక్కి తిరిగేవాడు కానీ కార్లకోసం వెంపర్లాడేవాడు కాదు.

తనకంటే పెద్దవాళ్ళయినా, సమానులైనా గాయనీగాయకులను గౌరవించేవాడు. అతని సమవయస్కురాలు కిరాణాఘరానాకు చెందిన గాయిక గంగూబాయి హంగల్. అతడెట్లా 90 యేండ్ల వరకు స్వరాలు స్వాధీనంలో పెట్టుకుని షహనాయి వాయించినాడో గంగూబాయి హంగల్ కూడా 90 యేండ్లు దాటినా పడుచునాడు పాడినట్లే పాడగలదు. ఇటీవల ఆమెతో కలిసి పాడే మధురగాయిక కృష్ణాహంగల్, అంటే ఆమె కూతురు, మరణించినందువలన ఇప్పుడు గంగూబాయిహంగల్ కచేరీలలో పాడటం లేదు. గంగూబాయి హంగల్ లాంటి ప్రఖ్యాతగాయికలు, గాయకులు అతని అంత్యక్రియల్లో హాజరైనారు. చాలామంది సంతాప సందేశాలు పంపినారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

సంగీత సభల్లో షహనాయి వాయించే హిందూ పండితులున్నారు. ముస్లిం ఉస్తాదులున్నారు. బనారస్‌లో ఉన్నారు. ఇతరత్రా ఉన్నారు. అయితే మొదట ఆలాప్ వినగానే బిస్మిల్లాఖాన్ ఎవరో ఇతరులెవరో గుర్తించగలం. మనదేశంలో షహనాయి వాద్యం సాగుతూ ఉంటుంది. కానీ ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ లాగా వాయించే గంధర్వుడు దొరకడు.

సాదా సీదా జీవితం గడిపిన ఉస్తాద్ సాదా సీదాగానే వెళ్ళిపోయినాడు. అతడు పోయినందువలన మనదేశం ఎంతటి సంపదను, ఎంతటి వైభవాన్ని కోల్పోయిందో చెప్పలేం.

**ఆలోచించండి - చెప్పండి**

1. బిస్మిల్లాఖాన్ షహనాయి వినాలని ఎవరు ఉబలాటపడ్డారు?
2. ఏ నమ్మకాలు అతనిలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి?
3. గంగూబాయి హంగల్ గురించి తెలియజేయండి.

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) బిస్మిల్లాఖాన్ గురించి మీ సొంతమాటల్లో చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. పట్టికలో సూచించిన పేరాలకు విషయం ఆధారంగా శీర్షికను నిర్ణయించండి.**

| పేరా సంఖ్య | పేరాకు శీర్షిక |
|---|---|
| 5వ పేరా | |
| 8వ పేరా | |
| 15వ పేరా | |

**ఆ) కింది పేరాను చదువండి. ఖాళీలను పూరించండి.**

సుబ్బులక్ష్మి చిన్న వయసులోనే తన సంగీతాన్ని భక్తి తత్త్వానికి అంకితం చేసింది. మీరా, తుకారాం, సూరదాస్, కబీర్, తులసీరామ్ మొదలయిన భక్తకవుల భజన గీతాలతో పాటు ఆండాళ్, కరైకాళ్, అవ్వయ్యార్ మొదలయిన తమిళ సాధకుల కృతులను కూడా పాడింది. ఆదిశంకరుని రచనలలోని సంగీతం పట్ల ఆకర్షితురాలై



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

భజగోవిందం, విష్ణుసహస్రనామాలు వంటి వాటిని శ్రావ్యంగా ఆలపించింది. బెంగాలీలోని రవీంద్ర సంగీతాన్ని కూడా చక్కగా పాడేది. ప్రాతఃకాలాన వినే శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం గానం చేసింది. సంస్కృతంలో కూడా పరిజ్ఞానం ఉండడంవల్ల ఆ శ్లోకాలను చక్కగా ఉచ్చరించేది. ముప్పయ్యవ సంవత్సరంలో అడుగుపెట్టేసరికి, ఆమె తన ఉన్నతశ్రేణి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరచుకుంది. తాను పొందిన పేరుప్రఖ్యాతులకు కారణమైనవారిని ఆమె తరచు గుర్తుచేసుకునేవారు. అరుదైన పాటలు నేర్పిన శమ్మంగుడి శ్రీనివాసయ్యర్, ముసిరి సుబ్రమణ్యయ్యర్ మొదలయినవారు తన గానాన్ని, గాత్రాన్ని మెరుగు పరచారని ఆమె చెప్పేది.

1) సుబ్బులక్ష్మి చిన్న వయసులోనే తన సంగీతాన్ని ________________ అంకితం చేసింది.

2) విష్ణు సహస్రనామం వంటి ________________ పఠించింది.

3) బెంగాలీలోని ________________ సంగీతాన్ని కూడా చక్కగా పాడేది.

4) ముప్పయ్యవ సంవత్సరంలో అడుగుపెట్టే సరికి, ఆమె తన ________________ మరింత మెరుగు పరచుకుంది.

5) ప్రాతఃకాలాన వినే ________________ గానం చేసింది.

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) 'ఎడింబర్గో ఫెస్టివల్లో పాల్గొనవలసిందిగా భారత్ ప్రభుత్వం బిస్మిల్లాఖాన్‌ను కోరింది' మీరు కూడా ఆ స్థాయికి చేరడానికి చేసే ప్రయత్నం ఎలా ఉండాలి?

2) మీకు ఇష్టమయిన సంగీత వాయిద్యం పేరేమిటి? ఎందుకు?

3) 'ఉస్తాద్ పోయినందువల్ల మన దేశం సంగీత వైభవాన్ని కోల్పోయింది' మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) ఈ పాఠం ఆధారంగా బిస్మిల్లాఖాన్ జీవితంలోని ఏ అంశాలు మిమ్మల్ని ప్రభావితం చేసాయి? ఎందుకో వివరించండి.

### సృజనాత్మకత / ప్రశంస

అ) మీకు తెలిసిన ఎవరైనా ఒక సంగీత కళాకారుని ఇంటర్వ్యూ చేయండి. వివరాలు తెలుసుకోవడానికి కావలసిన ప్రశ్నలను తయారుచేయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

1) వ్యాప్తి : ____________________

2) సంపాదించు : ____________________

3) సాధన : ____________________

4) అర్హత : ____________________

**ఆ) కింది పదాలకు నానార్థాలు రాయండి.**

1) కచేరీ –

2) సాధన –

### వ్యాకరణాంశాలు

**అ) కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.**

1) మీనా అన్నం తిన్నది.

మీనా కాలేజీకి వెళ్ళింది.

____________________

2) లతీఫ్ అంగడికి వెళ్లాడు.

లతీఫ్ కూరగాయలు తెచ్చాడు.

____________________

**ఆ) కింది సంశ్లిష్ట వాక్యాలను సామాన్య వాక్యాలుగా రాయండి.**

1) యాదయ్య పట్నం నుండి పల్లెకి వెళ్ళి వ్యవసాయం చేశాడు.

____________________

2) మమత ఆటో ఎక్కి ఆఫీసుకు వెళ్ళింది.

____________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇ) గీత గీసిన పదాలు ఏ భాషాభాగాలో తెలియజేయండి.

1) శ్రావ్య సినిమా చూసింది.

2) ఆయన పొలంలో కూరగాయలు కోశాడు.

3) ప్రియాంక పాట పాడుతున్నది.

4) రహీం మంచి పిల్లవాడు.

5) వర్ధన్ కాలేజీకి వెళ్లాడు.

ఈ) కింది పదాలలో ద్విగు, ద్వంద్వ సమాసాలకు సంబంధించిన పట్టికను పూర్తి చేయండి.

| | పదాలు | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 1) | అన్నదమ్ములు | ________ | ________ |
| 2) | ________ | ________ | ద్విగు సమాసం |
| 3) | రవిచంద్రులు | ________ | ________ |
| 4) | ________ | తొమ్మిది సంఖ్య గల రసాలు | ________ |
| 5) | ________ | రాముడు మరియు రహీం | ________ |

### భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- మీ తరగతిలోని విద్యార్థులలో ముగ్గురు లేదా నలుగురు కలిసి ఒక జట్టుగా ఏర్పడండి.
- ఒక్కొక్క జట్టు ఒక్కొక్క పాఠాన్ని ఎంచుకొని వాటిల్లో నుండి కనీసం 20 పదాలు గుర్తించండి.
- గుర్తించిన పదాలకు తెలుగు నిఘంటువు సాయంతో అర్థాలు రాయండి.
- అట్లాగే వాటికి మీ మాతృభాషలో కూడా అర్థాలు రాయండి.
- వాటిని తరగతిలో ప్రదర్శించి, బాల నిఘంటువు రూపొందించండి.

**ఉదా:-** వృక్షము = చెట్టు – ఝాడ్ (ఉర్దూ) – ట్రీ (ఆంగ్లం)

**సూక్తి**

"అభ్యాసం కూసు విద్య"



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# స్ఫూర్తిప్రదాతలు



# 1. పి. వి. నరసింహా రావు

"ఆయన దేశభక్తిని నిలువెల్లా నింపుకున్న రాజనీతిజ్ఞుడు. రాజకీయ వ్యవస్థ కంటే దేశమే అధికమని గట్టిగా విశ్వసించిన మహామనీషి."

– డా॥ ఎ.పి.జె.అబ్దుల్ కలాం

భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, విద్యావేత్త అయిన అబ్దుల్ కలాం పై మాటలు ఎవరి గురించి అన్నాడో తెలుసా? మన తెలుగువాడు, మొదటిసారి దక్షిణాది నుండి దేశ ప్రధానిగా ఎన్నిక కాబడినవాడు, తెలంగాణ ముద్దుబిడ్డ అయిన పి.వి.నరసింహారావు గురించి.

తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహామేధావి పి.వి.నరసింహారావు. ఆయన పూర్తిపేరు పాములపర్తి వేంకట నరసింహారావు. ఆయన బహుభాషా కోవిదుడు, రచయిత, కవి, సాహితీవేత్త, వక్త, న్యాయశాస్త్ర కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, అన్నిటికి మించి ప్రజాసేవాపరాయణుడు. బహుముఖ ప్రతిభాసంపన్నుడు.

శాసనసభ్యుడిగా, రాష్ట్ర విద్యామంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా, మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా, ప్రధానమంత్రిగా దేశాన్ని ప్రగతిపథంవైపు నడిపించిన ధీశాలి పి.వి.నరసింహారావు. ఆయన జీవిత విశేషాలను తెలుసుకుందాం.

వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో 28 జూన్ 1921న సీతారామారావు, రుక్మాబాయమ్మ పుణ్యదంపతులకు పి.వి.నరసింహారావు జన్మించాడు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో వరంగల్ అర్బన్ జిల్లా భీందేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రత్నాబాయిలు పి.వి.ని దత్తత తీసుకున్నారు.

1924లో బాసర జ్ఞానసరస్వతి సన్నిధిలో తలిదండ్రులు అతనికి అక్షరాభ్యాసం చేయించారు. వంగర ప్రభుత్వ పాఠశాలలో ఓనమాలు దిద్దాడు. అటు తర్వాత వేలేరు, హుజురాబాద్‌లలో విద్యాభ్యాసం కొనసాగించాడు. ఏడో తరగతి నుండి పదో తరగతి వరకు హన్మకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివాడు. 1936లో మెట్రిక్ పరీక్ష ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకం సాధించాడు.

చిన్నప్పుడు గణితం, విజ్ఞానశాస్త్రం అంటే ఎక్కువ ఇష్టపడేవాడు. చదువులోనే కాదు ఆటల్లో కూడా ఆరితేరినవాడే. ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలను బాగా ఆడేవాడు. భాష, సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం వంటి విషయాలలో ఆసక్తి



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

చూపేవాడు. లలిత సంగీతం, భజనలు, కీర్తనలు చక్కగా పాడేవాడు. చదువుకునే రోజుల్లో తానెప్పుడు క్లాస్ ఫస్టే అని, సెకండ్ రావటం ఎరుగనని 'ఐ విట్నెస్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒకసారి పి.వి. చెప్పాడు.

1938లో నిజాం రాష్ట్ర వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనడం చేత ఆయన రాష్ట్రంలో ఎక్కడా చదువకుండా ఆయనను కట్టడి చేశారు. పై చదువుల నిమిత్తం ఆయన మహారాష్ట్రలోని పూనె చేరుకున్నాడు. అక్కడ బియస్సీ పూర్తిచేశాడు. నాగపూర్ విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి. పట్టా పొందాడు. హైదరాబాద్ తిరిగి వచ్చిన తరువాత అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వద్ద జూనియర్ ప్లీడర్‌గా పనిచేశాడు. బూర్గుల వ్యక్తిత్వం, న్యాయశాస్త్రంలో వారికిగల పరిజ్ఞానం వారు కేసులు వాదించే తీరును బాగా పరిశీలించేవాడు. వారి అడుగుజాడలలో నడుస్తూ సమర్థతతో కేసులు వాదించి మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యంపొందిన తరువాత స్వామి రామానంద తీర్థ స్టేట్ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఆయన లక్ష్యాలు, స్పష్టంగా ఉండేవి. యువకుడైన పి.వి.నరసింహారావు వారిని గురుతుల్యులుగా భావించేవాడు. రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం తేవటంలో వారికి అండగా నిలిచి తనకు వారసత్వంగా లభించిన భూమిలో కొంత భాగాన్ని దానంగా ఇచ్చాడు. ప్రజా సంబంధాలను మెరుగుపరుచుకుంటూ రాజకీయ జీవితంలోనికి ప్రవేశించాడు. మొదట ఓటమికి గురైనా 1957లో మంథని శాసనసభా నియోజకవర్గం నుండి ఎన్నికై, తరువాతికాలంలో భారత ప్రధాని స్థాయి వరకు ఎదిగాడు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నిరాడంబరత్వం పి.వి.ది. భారతదేశం రాజకీయంగా, ఆర్థికంగా అత్యంత కష్టదశలో ఉన్నప్పుడు తన రాజకీయ చతురతతో మిత్రపక్షాల మద్దతుతో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పరచినా తన అనన్యచాతుర్యంతో ప్రధానమంత్రిగా ఐదు సంవత్సరాల చక్కటి పాలనను అందించిన విలక్షణ నాయకుడు.

పి.వి.నరసింహారావు శాంతి స్థాపన గురించి మాట్లాడుతూ "నిరాయుధీకరణ శాంతి స్థాపనకు దారి తీస్తుందనుకోవడం పొరపాటు. అణ్వస్త్రాలను నిర్మూలించవచ్చు. కానీ సంప్రదాయక ఆయుధాలతోనే దేశాలు ఘర్షణపడవచ్చు. ఘర్షణ పడాలనుకొన్నవారికి బాంబులు, అవి లేకుంటే తుపాకులు, అవీ లేకుంటే లాఠీలు, వట్టి చేతులు సరిపోతాయి. నిరాయుధీకరణ ఎంతో అవసరంకాని దానితోనే సరిపోదు. మనుషుల మస్తిష్కాలలో మార్పు రావాలి. హింస, ప్రతీకారం, పగతో కూడిన ఆలోచనలు కొనసాగితే ఏ ప్రయోజనం లేదు. సమాజంలో ఘర్షణ మనస్తత్వాన్ని నిర్మూలించాలి. అప్పుడే శాంతి నెలకొల్పబడుతుంది" అంటూ మానవుల ఆలోచనల్లో మార్పు రావాలని అప్పుడే శాంతి స్థాపన సాధ్యమవుతుందని ప్రపంచదేశాలకు చక్కని సందేశం అందించాడు.

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గురించి "భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో, వారసత్వంలో, సమాజంలో విచ్ఛిన్నకర శక్తులు విజయం సాధించకుండా అడ్డుకోగల శక్తి ఉన్నది. ఆ శక్తి అలాగే కొనసాగాలని నేను కోరుతున్నాను" అంటూ భావితరాలకు మన సంస్కృతిలో గల గొప్పతనాన్ని తెలియజెప్పిన గొప్ప దేశభక్తుడు పి.వి.నరసింహారావు.

సమర్థుడైన పాలకుడేకాక మంచి సాహితీవేత్త ఆయన. 1948లో కాకతీయ పత్రికను స్థాపించి పత్రికారచయితగా తన సాహిత్య ప్రయాణం మొదలుపెట్టాడు. 'విజయ' అను కలం పేరుతో కథలను రాశాడు. విశ్వనాథ వారి 'వేయిపడగలు' నవలను సహస్రఫణ్ పేరుతో హిందీలోకి అనువదించాడు. తన అనుభవాల ఆధారంగా రాసిన 'ది ఇన్‌సైడర్' ('లోపలి మనిషి' తెలుగు అనువాదం)ను అందించాడు. పదునాలుగు భాషలు మాట్లాడగలిగిన బహుభాషావేత్త, 1983లో అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో స్పానిష్‌లో మాట్లాడి క్యూబా అధ్యక్షుడు ఫెడర్‌కాస్ట్రోను అబ్బురపరచాడు. తాను నమ్మిన విలువలతో సుదీర్ఘమైన జీవనయానం చేసి డిసెంబర్ 23, 2004న ఢిల్లీలో గుండెపోటుతో తనువు చాలించాడు.

జీవితంలో కలిగే జయాపజయాలను, కష్టనష్టాలను నిబ్బరంగా ఎదుర్కొని నిలచిన స్థితప్రజ్ఞుడు పి.వి.నరసింహారావు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

SCERT TELANGANA

## స్ఫూర్తిప్రదాతలు



# 2. మఖ్దూం మొహియుద్దీన్

నిజాం నిరంకుశ పాలనలో, భూస్వామ్య వ్యవస్థలో నలిగిపోతున్న తెలంగాణను జాగృత పరచడానికి, నవ తెలంగాణ నిర్మాణం కొరకు చైతన్యవంతమైన పాత్రవహించిన ప్రముఖులలో ప్రత్యేకంగా పేర్కొనవలసిన ప్రజా నాయకుడు, బహుముఖ ప్రతిభా సంపన్నుడు మఖ్దూం మొహియుద్దిన్,

ఈయన సంగారెడ్డి జిల్లా ఆంథోల్‌లో 1908 ఫిబ్రవరి 4వ తేదీన జన్మించాడు, ఈయన పూర్తిపేరు అబూ సయీద్ మహమ్మద్ మఖ్దూం మొహియుద్దీన్. తండ్రి గౌసుద్దీన్, వీరి పూర్వీకులు ఉత్తరప్రదేశ్‌లోని 'అజంగఢ్' ప్రాంతానికి చెందినవాడు.

ప్రాథమిక విద్యాభ్యాసం ఆంథోల్‌లో, హైస్కూలు చదువు సంగారెడ్డిలో జరిగింది. ఇంటర్ మీడియట్ హైదరాబాద్‌లో చదివాడు. అప్పుడే తనలో స్వతంత్ర భావనలు అంకురించాయి. స్వంతకాళ్ళపై నిలబడి జీవితాన్ని గడుపాలనే ఆలోచనలు ఏర్పరుచుకొని ట్యూషన్స్ చెప్పుతూ, పత్రికలు అమ్ముతూ చదువుకొన్నాడు.

వీరి రచనా వ్యాసంగం 1933లో 'పచ్చశాలువ' (పీలీ దుశాల్) అనే కవితా ఖండికతో ప్రారంభమైంది. 1937లో ఉర్దూ నాటకాలు అనే విషయం మీద పరిశోధక వ్యాసం వ్రాసి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఏ.పట్టం పొందినాడు. వెంటనే ఆయనకు సిటీ కాలేజీలో ఉర్దూ లెక్చరర్ ఉద్యోగం వచ్చింది.

ఉస్మానియా యూనివర్సిటిలో చదువుతున్నప్పుడే కవిగా, నాటక రచయితగా, నటుడిగా పేరుపొందాడు. బెర్నార్డుషా నాటకానికి 'హోష్‌కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణరాసి హైదరాబాదులో రవీంద్రనాథ్ టాగూర్ ఎదుట ప్రదర్శించాడు. టాగూర్ ఆ నాటకం చూసి ఆనందంపట్టలేక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూంను అభినందించారు. తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవలసిందిగా ఆహ్వానించాడు. ఇట్లా విశ్వకవి రవీంద్రుడినే మెప్పించిన ఘనత మఖ్దూంది.

విద్యార్థి దశనుండే మఖ్దూంలో వామపక్ష భావజాలం ఉండేది. మార్క్స్ ప్రభావం అధికంగా ఉండేది. 1939లో నాగపూర్‌లో స్థాపించబడిన హైద్రాబాద్ విద్యార్థి యూనియన్ ఏర్పాటులో ఈయన పాత్ర ప్రముఖమైనది. 1941లో జరిగిన ప్రపంచ పరిణామాలతో మనదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ప్రభావం పెరుగసాగింది. ఇందులో భాగంగా నైజాం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

SCERT TELANGANA

రాష్ట్రంలో కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు తెలంగాణ పల్లెల్లోకి వెళ్ళి ప్రజలను చైతన్యవంతులను చేయడం మొదలుపెట్టారు. మఖ్దూం తాను చేస్తున్న లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో కమ్యూనిస్ట్ ఉద్యమానికి అంకితమైనాడు.

హైదరాబాద్ సంస్థానంలో ముఖ్యంగా తెలంగాణలోని ప్రతి జిల్లాలో, తాలూకాలో, గ్రామంలో జరిగే సభలలో పాల్గొని ఆనాటి ప్రభుత్వ నిరంకుశపాలనను, ప్రభుత్వ అధికారుల, జాగీర్దార్ల, దౌర్జన్యచర్యలను నిశితంగా విమర్శించేవాడు. భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొనవలసిందిగా ప్రజలను ఉద్బోధించేవాడు. ఆయన ఉపన్యాసం వినడానికి ప్రజలు వేలసంఖ్యలో వచ్చేవారు. నానాటికి రాష్ట్రంలో మఖ్దూంకు పెరుగుతున్న పలుకుబడిని, ప్రఖ్యాతిని చూసి ప్రభుత్వం సహించలేకపోయింది. బ్రిటీష్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు అరెస్టు చేసి మూడు నెలల జైలు శిక్ష విధించింది.

1944-46 మధ్య కాలంలో కార్మికుల రక్షణకోసం చట్టం చేయడానికి పోరాటం చేశాడు. ఎన్నో కార్మిక సంఘాలను స్థాపించి కార్మికుల సంక్షేమం కోసం కృషిచేసిన మహనీయుడు మఖ్దూం.

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని ఇక్కడి రాజకీయ పక్షాలన్నీ పెద్దపెట్టున ఉద్యమం లేవదీశాయి. కమ్యూనిస్ట్ పార్టీ ప్రముఖ నాయకుడైన మఖ్దూం ఈ ఉద్యమంలోనూ పోరాటంలోనూ ప్రముఖపాత్ర నిర్వహించాడు. 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్యతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది.

తదనంతరం కమ్యూనిస్ట్ పార్టీ సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనడంతో మఖ్దూం హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనాడు. తరువాత 1957లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికై, ప్రతిపక్ష నాయకుడుగా పనిచేసి ఉత్తమ ప్రజాప్రతినిధిగా ప్రఖ్యాతిపొందాడు. అసెంబ్లీలో మాట్లాడినా, కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేదికాదు.

మఖ్దూం అసంఖ్యాక గేయాలను రచించిన కవి, రచయిత. వీరి రచనలో ముఖ్యంగా చాంద్ తారాంకోబన్, ఆజాదీవతన్, హవేలీ, మేతకాగీత్, సిపాయి, అంధేరా, రాత్‌కే బారాబజే, జంగ్ హై జంగే ఆజాదీ, సురఖ్ సవేరా లాంటి ఎన్నో కవితా ఖండికలు ఆనాటి ప్రజానీకాన్ని ఉ[్రూతలూగించిన రసగుళికలు. మఖ్దూం మంచి హాస్యప్రియుడు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా ఉండేవాడు. హైదరాబాదు రాష్ట్ర అసెంబ్లీలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పూల్‌చంద్‌గాంధీ ఆరోగ్యమంత్రి. ప్రతిపక్ష నాయకుడైన మఖ్దూం ఆ శాఖలోని లోపాలను ఎత్తిచూపుతూ "పూల్‌చంద్ - కాంటే బహుత్" (పువ్వులు కొంచెం - ముళ్ళేమో ఎక్కువ) అని ఛలోక్తి విసిరి గాఢమైన విషయాన్ని కూడా సున్నితంగా, హాస్యాన్ని జోడించి చెప్పాడు. మఖ్దూం 'షాయరే ఇంక్విలాబ్' అనే బిరుదు పొందాడు.

నీతికి, నిజాయితీకి, ఆశయ పటిమకు, నిస్వార్థ సేవకు మారుపేరు మఖ్దూం. శ్రమజీవులు, పీడితవర్గాలు, సామాన్య ప్రజల కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మఖ్దూం 1969 ఆగష్టు 25వ తేదీన మరణించాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19



స్ఫూర్తిప్రదాతలు

# 3. అరిగె రామస్వామి

సమాజంలో అట్టడుగున పడి ఉన్న పీడిత, తాడిత, నిమ్న జాతుల ప్రజల సముద్ధరణకై కంకణం కట్టుకొని వారిలో చైతన్యం కలిగించటానికి అహోరాత్రులు కృషి చేసిన దీనజనోద్ధారకుడు, గొప్ప సంఘ సంస్కర్త, దేశభక్తుడు అరిగె రామస్వామి. ఆనాడు నిజాం నిరంకుశ పరిపాలనలో ప్రజలకు ఏ విషయంలోనూ స్వేచ్ఛలేదు. ఇక ఆ రోజులలో వెనుకబడిన తరగతుల ప్రజల పరిస్థితి మరింత దుర్భరంగా ఉండేది. హిందూ సమాజంలో అంటరానివారుగా అణగి ఉన్న వీరిమీద పలుకుబడిగల వర్గాలవారు, ప్రభుత్వ ఉద్యోగులు దౌర్జన్యాలు, దౌష్ట్యాలు చేయడమేగాక, అనేక గ్రామాలలో వారితో వెట్టిచాకిరీ చేయించుకోవడం కూడా జరుగుతుండేది. అజ్ఞానంలో, కరుడుగట్టిన మూఢాచారాల చట్రంలో చిక్కుకొని నలిగిపోతున్న పీడిత ప్రజానీకానికి ఆశాజ్యోతిని చూపించిన ప్రముఖ హరిజన నాయకులు హైదరాబాదు సంస్థానంలో ఆనాడు ముగ్గురున్నారు. వారిలో ఒకరు అరిగె రామస్వామి, రెండోవారు భాగ్యరెడ్డివర్మ, మూడో వ్యక్తి బి.ఎస్.వెంకట్రావు.

రామస్వామి 1895 లో, సికింద్రాబాదులోని ఒక నిరుపేద హరిజన కుటుంబంలో జన్మించాడు. కొద్దిపాటి విద్యాభ్యాసం తరువాత, రైల్వే ఆడిట్ ఆఫీసులో ఆఫీసుబాయిగా జీవితాన్ని ప్రారంభించి పలురకాల ఉద్యోగాలు చేశాడు.

ఆయనకు చిన్నతనం నుండి ఆధ్యాత్మిక చింతన అధికం. 1912లో భూమానంద శ్రీ మందపల్లి హనుమంతరాజ యోగీశ్వరుల ప్రభావానికిలోనై వారి శిష్యుడైనాడు. ఆనాటి నుంచీ సంపూర్ణంగా శాకాహారియై గురువు అడుగుజాడలలో సమాజ కళ్యాణానికి కృషి చేయనారంభించాడు. గురువు ఆశీస్సులతో 'సునీత బాల సమాజం' పేరిట ఒక సంస్థను నెలకొల్పి, సికింద్రాబాదు, కుమ్మరిగూడా మొదలైన బస్తీలలో సంఘ సంస్కరణకు పూనుకొన్నాడు. ఈ సమాజం ముఖ్య ఉద్దేశ్యాలలో : ప్రజలలో బాగా వ్యాపించి ఉన్న త్రాగుడు దురభ్యాసాన్ని మాన్పించడం, నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి చేయడం, హరిజనులలో ఉన్న ఉపతెగలు మాల, మాదిగ, మాల దాసరి మొదలైనవాటిని తొలగించి వారిలో సమైక్యతను పెంపొందించడం, మూఢాచారాలను, మూఢ విశ్వాసాలను, ఎక్కువ తక్కువలనే భావాలను పోగొట్టటానికి కృషిచేయడం, సాంఘిక న్యాయాన్ని సాధించడం, జంతుబలిని నిషేధించడం ముఖ్యమైనవి. రామస్వామి హరిజనులలోను, ఇతర వెనుకబడిన తరగతులవారిలోనూ ఈ ఉద్దేశాలను బాగా ప్రచారం చేసి, కొద్దిరోజులలోనే సికింద్రాబాదులో అన్ని వర్గాల వారి మన్ననలను పొందాడు.



SCERT TELANGANA

ప్రతి బస్తీలోనూ సభలు సమావేశాలు ఏర్పాటుచేసి, ప్రజలకు మద్యపానం వల్ల కలిగే దుష్ఫలితాలను గురించి ఉపన్యాసాలు ఇప్పిస్తూ ఉండేవాడు. పారిశుద్ధ్యము, దేహారోగ్యానికి సంబంధించిన విషయాల మీద కూడా ఉపన్యాసాలు ఇస్తుండేవాడు. నగరంలో హరిజనులు, తదితర వెనుకబడిన తరగతుల ప్రజల అభ్యున్నతికోసం కృషి చేసే సాంఘిక సంస్థలయిన జాతీయోన్నత సభ, ఆది హిందూమహాసభ, ఆది హిందూ సోషల్ సర్వీస్‌లీగ్ మొదలైనవాటి కార్యకలాపాలలో కూడా రామస్వామి ప్రముఖంగా పాల్గొనేవారు. ఈ సంస్థల ప్రముఖ కార్యకర్తలు భాగ్యరెడ్డివర్మ, ఆర్.లక్ష్మయ్య, ఎం.ఎల్.ఆదయ్య, సి.ఎస్.యతిరాజులు మొదలైన వారితో కలిసి, రామస్వామి ప్రతి సంఘసేవా కార్యక్రమంలోనూ ప్రధానపాత్రవహిస్తుండేవాడు. వీరందరూ హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో హరిజనాభ్యుదయానికి ఎంతో కృషి చేశాడు.

ఆనాటి నిజాం ప్రభుత్వం అరిగె రామస్వామిని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులుగా నియమించింది. ఆ రోజులలో ఈ పదవికి నామినేట్ అయిన ప్రథమ హరిజన అభ్యర్థి ఇతడే. రామస్వామి మునిసిపల్ కౌన్సిలర్‌గా నగర పౌరపరిపాలనా కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో నిర్వహించాడు.

తెలంగాణాలో గ్రంథాలయోద్యమానికి ఒక ప్రత్యేకత ఉన్నది. రామస్వామి గ్రంథాలయోద్యమంలో పాల్గొని గ్రామాలలో గ్రంథాలయాలు నెలకొల్పటంతోనూ వాటి ఆధ్వర్యంలో నిరక్షరాస్యతా నిర్మూలనలోను ఎంతో కృషి చేశాడు. నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ స్థాపనకాలం నుంచీ దానిలో సభ్యులుగా ఉండి ఆంధ్రమహాసభ కార్యక్రమాలలో పాల్గొనేవాడు. నాటి ఆంధ్రమహాసభ ద్వారా ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమైనది. ఆనాటి హైదరాబాదు రాష్ట్రంలో ఆంధ్రమహాసభ నాయకులైన శ్రీయుతులు బూర్గుల, మాడపాటి, సురవరం, కొండా, మందుమల, డా॥ చెన్నారెడ్డి వంటివారి సాహచర్యంలో ఉండి జాతీయోద్యమంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఆంధ్రమహాసభలో చీలికలు వచ్చినప్పుడు ఆయన జాతీయ (కాంగ్రెసు) ఆంధ్రమహాసభలోనే కొనసాగాడు.

రామస్వామి నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభలో కార్యవర్గ సభ్యుడుగా, ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యుడుగా, నిజాం రాష్ట్ర ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యవర్గంలోనూ చాలా కాలం సభ్యుడుగా ఉన్నాడు. 1950–1952లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సంయుక్త కార్యదర్శిగా పనిచేశాడు. సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడుగా, హైదరాబాదు జిల్లా బోర్డు సభ్యుడుగానూ ఎంతో సేవచేశాడు. పోలీసు చర్య తరువాత కేంద్ర ప్రభుత్వం భారత పార్లమెంటుకు హైదరాబాదు సంస్థానం నుంచి నామినేట్ చేసిన పార్లమెంటు సభ్యులలో రామస్వామి ఒకడు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో వికారాబాదు ద్విసభ్య నియోజకవర్గం నుంచి జరిగిన ఎన్నికలలో డా॥ చెన్నారెడ్డిగారితో పాటుగా హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనాడు. డా॥ బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో 1954 నుంచి 1956 వరకు ఉపమంత్రిగా పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత కూడా శాసనసభకు ఎన్నికై, కొంతకాలం కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో ఉపమంత్రిగా ఉండి సేవ చేశాడు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా నియుక్తుడై కొంతకాలం పనిచేశాడు.

ప్రసిద్ధ గాంధేయవాది, నిరాడంబరుడు, నిస్వార్థ సేవాపరాయణుడు తాను విశ్వసించిన సిద్ధాంతాలను, విశ్వాసాలను, చిత్తశుద్ధితో ఆచరించిన స్థిరచిత్తుడు, తాడిత పీడిత జననాయకుడు అరిగె రామస్వామి. ఆదర్శాల విషయంలో ఆయన ఎన్నడూ రాజీపడలేదు. 1973 జనవరి 26వ తేదీన రామస్వామి మరణించాడు. తెలంగాణ ప్రాంతపు హరిజనోద్యమంలోనూ, శ్రామిక జనావళి విమోచనోద్యమ చరిత్రలోనూ రామస్వామికి గల స్థానం మహోన్నతమైనది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19



## స్ఫూర్తిప్రదాతలు

# 4. డా॥ కొత్తపల్లి జయశంకర్

హైదరాబాదు సంస్థానం నిజాం చెరనుండి విడుదలై స్వేచ్ఛావాయువులు పీలుస్తున్న సందర్భం. ఇంతలో విశాలాంధ్ర రాష్ట్రఏర్పాటు ఆలోచనలు మొదలయ్యాయి. వెంటనే దానికి వ్యతిరేకంగా పోరాటం మొదలయింది.

ఈ సందర్భంగా హైదరాబాదులో ఓ సమావేశం ఏర్పాటుచేశారు. "వరంగల్ నుంచి నేను కూడా బయలుదేరినా... మా బస్సు భువనగిరిలో ఫెయిలయ్యింది. ఈ లోపు అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిగి ఏడుగురు విద్యార్థులు చనిపోయారు. ఒకవేళ ఆ సమయానికి నేను కూడా అక్కడికి చేరుంటే అమరవీరుల జాబితాలో చేరేవాణ్ణి. ఆ అదృష్టం నాకు దక్కలేదు. బతికి ఏం చేశానయ్యా అంటే... ఈ ఘోరాలన్నీ చూడాల్సివచ్చింది." ఈ మాటలు తెలంగాణ జాతిపితగా ప్రసిద్ధిపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌వి.

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగస్టు 6, 1934న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ సమీపంలోని అక్కంపేటలో పుట్టాడు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంతరావు. ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్ళలో జయశంకర్ రెండో సంతానం.

వరంగల్‌లో తన పాఠశాల, కళాశాల విద్యను పూర్తిచేసి బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాల నుంచి అర్థికశాస్త్రంలో పట్టా అందుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. చేసాడు. 1975 నుండి 1979 వరకు వరంగల్‌లోని సి.కె.ఎం. కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసాడు. 1979 నుండి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1982 నుండి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా 1991 నుండి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పనిచేసాడు.

ఒక అధ్యాపకుడిని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సాధారణమే కానీ ఒక అధ్యాపకుడు తన విద్యార్థులను గుర్తుపెట్టుకొని, పేరుపెట్టి పిలవడం జయశంకర్ సార్‌కే సాధ్యం. అనేకులకు ఆదర్శ గురువు జయశంకర్.

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

SCERT TELANGANA

అధ్యాపకునిగా, పరిశోధకునిగా ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించే, ఆచరించే ఉద్యమశీలి. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుండి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతిరోజూ రచనలు చేసాడు. తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని వివరిస్తూ – తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్, తెలంగాణలో ఏం జరుగుతోంది. వక్రీకరణలు – వాస్తవాలు, తల్లడిల్లుతున్న తెలంగాణ (వ్యాససంపుటి), తెలంగాణ (ఆంగ్లం)... మొదలైన ఎన్నో పుస్తకాలను రాశాడు.

తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వివరిస్తూ ప్రసంగాలు చేశాడు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ దాకా, ఢిల్లీ నుండి అమెరికా దాకా వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది.

"తెలంగాణ ఏర్పాటుతో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుంది. జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. తెలంగాణ ప్రాంతంలో గొలుసు చెరువులు చాలా ఉండేవి. ఉద్దేశపూర్వకంగానే వాటిని నాశనం చేసారు. తెలంగాణ వస్తే మొదటగా ఈ చెరువులను పునరుద్ధరించాలి. వీటిని బాగుచేస్తే గ్రామ వ్యవస్థ సస్యశ్యామలం అవుతుంది. తెలంగాణ ఏర్పడితే అన్నిటికన్నా ముఖ్యంగా ధ్వంసం చేయబడిన ప్రజాస్వామిక సంస్కృతిని తిరిగి స్థాపించుకుంటాం. తెలంగాణలో ఇవన్నీ సాధ్యమే ఎందుకంటే తెలంగాణ ప్రజల్లో ఆ చైతన్యం ఉంది కనుక" అంటాడు జయశంకర్.

ఒక విలేఖరి జయశంకర్ ఇంటర్వ్యూ కోసం వెళ్ళగా ఆయన ఉండే అపార్టుమెంటు మీది నుండి ఉస్మానియా యూనివర్సిటీ గొప్పగా కనిపించింది. అదేమాట జయశంకర్‌తో అంటే – "ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది? అందరికీ ఉస్మానియా వర్సిటీ అంటే చెట్లు కనిపిస్తయి. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేకులు విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్ళముందే కదులుతు కనిపిస్తరు. దుఃఖమొస్తది... అయితే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే అదృష్టం ఎంతమందికి దక్కుతుంది. వాళ్ళకు మరణం లేదు... అదే ఉస్మానియాలో 2009, డిసెంబర్ 9 ప్రకటన తర్వాత పిల్లలు జరుపుకున్న సంబరం నా జీవితంలో మర్చిపోలేని గొప్ప జ్ఞాపకం"... అన్నాడట...

జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసాడు. 'అబ్‌తో ఏక్ హీ ఖ్వాయిష్‌హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి) అని అనేవాడు.

"మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. మా తెలంగాణ మాగ్గావాలి..." యాభై ఏళ్ళుగా ఇదే ఆకాంక్ష... ఇదే శ్వాస... ఇదే లక్ష్యం... ఇదే జీవితం. ఉద్యమాన్ని శ్వాసించిన మహామహోపాధ్యాయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్.

జయశంకర్ గొంతు కాన్సర్‌తో రెండేళ్ళు బాధపడ్డాడు. కాన్సర్‌తో యుద్ధం సాగిస్తూ ఆఖరుదశలో ఉండగా "మీరు చేయాల్సింది మీరు చేసారు. ఈ సమయంలో ఇక్కడ ఇక ఉండలేను. నేను వరంగల్‌కే పోతాను. నన్ను పంపండి" అంటూ పుట్టిన గడ్డమీది మమకారంతో హైద్రాబాద్ ఆసుపత్రి నుండి వరంగల్ చేరాడు. వారం రోజులు ఇంట్లోనే వైద్యులు అన్ని రకాల వైద్యసేవలు అందించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి పల్స్‌రేట్ పడిపోవడంతో ఆక్సిజన్ అందించారు. అయినా ఫలితం లేకపోయింది. 21-06-2011 మంగళవారం ఉదయం 11-30 నిముషాలకు జయశంకర్ అమరుడయ్యాడు.


SCERT TELANGANA

# పదవిజ్ఞానం

## అర్థాలు

**అ**

అంగవస్త్రం = కొల్లాయి, గుడ్డ, చిన్నబట్ట
అజ్ఞుడు = తెలియనివాడు
అతీతం = మీరినది, అతిక్రమించినది, అన్నింటికీ మించినది
అనఘుడు = పాపం చేయనివాడు, పుణ్యాత్ముడు
అమితం = మితం లేని, ఎక్కువ
అయాచితం = అడుగకున్నా లభించేది
అర్హత = యోగ్యత, తగిన
అరిష్టం = అపాయం, కీడు
అసురేంద్రుడు = రాక్షసులకు రాజు
అక్షరాస్యులు = అక్షరజ్ఞానం కలవారు

**ఆ**

ఆటంకం = అడ్డంకి, అడ్డు
ఆండ్రు = భార్యలు
ఆసక్తి = ఇష్టం, ఆశ
ఆస్వాద్యం = అనుభవించుటకు తగినది, రుచిచూచుటకు తగినది
ఆర్యులు = మంచివాళ్ళు, పూజ్యులు

**ఇ**

ఇమాం = మసీదులో ప్రార్థన చేయించేవాడు

**ఉ**

ఉచితం = తగినది, యోగ్యమైనది, వెలలేనిది
ఉట్టిపడు = బయటికి కనిపించు
ఉద్వేగము = భయము
ఉన్నతి = గొప్పగా, అభివృద్ధి
ఉద్దేశ్యం = గురి, లక్ష్యం
ఉరుము = గర్జన

**ఏ**

ఏలు = పాలించు

**ఓ**

ఓము = దయతో రక్షించు, కాపాడు

**క**

కచేరి = సంగీత సభ
కలహం = కొట్లాట
కవాటం = తలుపు
కసాయివాడు = దయలేనివాడు
కాలక్షేపం = సమయాన్ని గడపడం
కీడు = ఆపద, చెడు, అపకారం
కుతూహలం = కోరిక, కాంక్ష
కుదించి = తగ్గించి
కుసుమం = పువ్వు
కృతజ్ఞత = చేసిన మేలు తలుచుకొనుట
క్లేశం = కష్టం, బాధ
కోడెనాగు = వయస్సులో ఉన్న పాము

**ఖ**

ఖలుడు = చెడ్డవాడు

**గ**

గడించు = సంపాదించు



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

SCERT TELANGANA

గత్యంతరం = వేరేదారి, మరోదారి
గండశిల = పెద్దరాయి
గిట్ట = పశువుకాలిగోరు
గుర్తింపు = గుర్తుపట్టు, పేరు, కీర్తి
గౌణం = ముఖ్యముకానిది, తక్కువ ప్రాముఖ్యత కలది

ఙ

జ్ఞాపకం = తలపు, గుర్తుంచుకోవడం

చ

చతురత = నేర్పు, నైపుణ్యం
చరమదశ = చివరిదశ
చిమ్ము = చుట్టుపక్కలగానీ, పైకి గానీ వెదజల్లడం
చిర్రెత్తు = చిరాకుపడు
చిహ్నం = గుర్తు
చూతము = మామిడి

ఛ

ఛత్రపతి = రారాజు, చక్రవర్తి

జ

జనబాహుళ్యం = జనసమూహము
జలం = నీరు
జీవులు = ప్రాణులు
జోక్యం = మధ్యలో కల్పించుకోవడం
జైత్రుడు = జయించినవాడు

ఠ

ఠికాణా = ఉండేచోటు
ఠీవి = దర్జా, దర్పం

త

తక్రము = మజ్జిగ, చల్ల
తనుపు = తృప్తిపరుచు
తివిరి = ప్రయత్నించి
తుండు = చిన్న గుడ్డ
తెప్పలుగా = సమూహంగా, గుంపులుగా
తెరువరి = బాటసారి
తోగులు = వంకలు
తోయం = నీరు

ద

దానము = తనకు ఉన్నదాంట్లో ఎదుటివాడికి కొంత ఇవ్వడం
దిగ్భ్రాంతి = ఏమీ అర్థంకాని స్థితి
దీవి = చుట్టూనీరున్న ప్రదేశం
ద్యుతి = ప్రకాశం, కాంతి
దుర్బలులు = బలములేనివారు
దృక్పథం = ఆలోచనావిధానం
దృష్టి = చూపు

ధ

ధనము = డబ్బు, సంపద
ధరణి = భూమి
ధర్మం = పుణ్యము, మంచి నడవడిక

న

నవ = కొత్త, తొమ్మిది
నారికేళం = కొబ్బరికాయ, టెంకాయ
నాణ్యమైన = మెరుగైన
నిరసన = అయిష్టత, తిరస్కరించడం
నిర్లక్ష్యం = చులకనగా చూడడం, పట్టించుకోకపోవడం
నిష్కర్ష = నిశ్చయము, ఖచ్చితము
నిష్ణాతులు = నేర్పరులు, ప్రవీణులు
నిష్ఫలం = ఫలితం లేకపోవడం


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19
SCERT TELANGANA

## ప

పరమ = గొప్పనైన, చివరిదైన, ముఖ్యమైన
పరంపరాగతం = క్రమంగా వచ్చినది
పరహితము = ఇతరులకు మేలు చేయుట
పర్వము = పండుగ
పర్యాటకులు = ఆయాప్రదేశాలను చూడడానికి వచ్చేవారు, సందర్శకులు
పరిణామము = మార్పు
పరోపకారం = ఇతరులకు మేలు చేయడం
పశుపతి = శివుడు
పసిగట్టు = గమనించు
ప్రఖ్యాతి = ప్రసిద్ధి
ప్రత్యక్షము = కళ్ళముందు
ప్రథమం = మొదటిది
ప్రమాణం = మాటివ్వడం, శాస్త్రము
పాఠకులు = చదివేవారు
పాలితులు = పాలింపబడేవారు (ప్రజలు)
ప్రాంగణం = ముంగిలి, ఇంటికి / ఆలయానికి ముందు ఉన్న ప్రాంతం, వాకిలి
ప్రాతిపదిక = ఆధారం, మూలం
ప్రాయికం = సామాన్యం
ప్రాశస్త్యము = ప్రసిద్ధి
ప్రియం = ఇష్టం
పుణ్యతీర్థము = పవిత్ర ప్రదేశము, పవిత్రమైన జలముండే చోటు, (ఉదా : గంగానది)
పూత = పూయు (పూలు పూయడం)
పూతము = పవిత్రమైనది
పైతృకం = తండ్రి నుండి వారసత్వంగా సంక్రమించినది
పొందిక = కూర్పు
పొటకరించు = అతిశయించు, వర్ధిల్లు
పొరపొచ్చాలు = అభిప్రాయభేదాలు
పోగేయు = జమచేయు

## ఫ

ఫణి = పాము

## బ

బంధనం = కట్టివేయడం
బంధువులు = చుట్టాలు
బలయుతుడు = బలము కలవాడు
బాల్యం = చిన్నవయస్సు
బింకము = పొగరు, గర్వము
బొంకు = అబద్ధము
బ్రోచు = దయతో రక్షించు

## భ

భంగము = ఆటంకము, అడ్డుపడు, అవమానం, అల
భంగి = వలె, విధము
భాస్కరుడు = సూర్యుడు
భీతి = భయము
భువనము = జగము, ప్రపంచము, లోకము
భూతపంచకము = పంచభూతాలు (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము)

## మ

మంజులము = కోమలము, సుకుమారము, మెత్తన
మయూరము = మగనెమలి
మర్యాద = గౌరవము
మాధుర్యం = తీయదనం
మార్గదర్శి = దారిచూపువాడు
ముంజేయి = మోచేయి నుండి మణికట్టు వరకు గల చేతి భాగం


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19
SCERT TELANGANA

| | | |
|---|---|---|
| ముచ్చటపడు | = | ఇష్టపడు |
| ముదిత | = | ఆనందించిన |
| ముభావం | = | ఏ భావమూ లేకపోవడం, మౌనం వహించడం |
| మృగతృష్ణ | = | ఎండమావి |
| మేలిమి | = | స్వచ్ఛమైన |
| మోర | = | మొహం |

**ర**

| | | |
|---|---|---|
| రంభ | = | అరటి, ఒక అప్సరస పేరు |
| రాజి | = | వరుస, గుంపు |
| రాణించు | = | ఒప్పు |

**ల**

| | | |
|---|---|---|
| లెస్స | = | ఎక్కువ, గొప్ప, మంచి, బాగు |
| లేమ | = | స్త్రీ |
| లేమి | = | పేదరికము |
| లొంగిపోవు | = | ఒప్పుకొను, చెప్పినట్లు విను, శరణువేడు |

**వ**

| | | |
|---|---|---|
| వదంతులు | = | అసత్యప్రచారం |
| వసుధ | = | భూమి |
| వాంఛ | = | కోరిక |
| వ్యాప్తి | = | వ్యాపించుట |
| విద్వాంసుడు | = | ఎరుకగలవాడు, పండితుడు |
| విభుడు | = | ప్రభువు, రాజు |
| విరామం | = | విశ్రాంతి |
| విరుద్ధం | = | ప్రతికూలం, వ్యతిరేకం |
| విలసిల్లు | = | ప్రకాశించు |
| వివక్ష | = | భేదభావము |
| వివేకము | = | తెలివి |
| వృశ్చికము | = | తేలు |
| వృషభం | = | ఎద్దు |
| వేమరు | = | ఎల్లప్పుడు, మాటిమాటికి |

**శ**

| | | |
|---|---|---|
| శాకము | = | కూర |
| శాశ్వతము | = | స్థిరమైనది, ఎప్పుడూ ఉండేది |
| శ్రోత | = | వినువాడు |

**స**

| | | |
|---|---|---|
| సంపద | = | ధనం |
| సంభ్రమం | = | భయం, ఉత్సాహము, హర్షం |
| సత్-అసత్ | = | మంచి, చెడు |
| సతతము | = | ఎల్లప్పుడు |
| సత్కవనము | = | మంచికవిత |
| సత్కారము | = | సన్మానము |
| సమీక్ష | = | చక్కగా చూచుట, వెదకుట |
| సాంప్రదాయం | = | ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించే ఆచార వ్యవహారాలు |
| సాధ్యం | = | సాధించదగినది |
| సామరస్యం | = | కలిసిమెలిసి, ఐకమత్యం |
| సాహిత్యం | = | హితమును కల్గించేది |
| సౌకర్యం | = | సులభము, అనుకూలము |

**క్ష**

| | | |
|---|---|---|
| క్షీరం | = | పాలు |

**అ**

| | | |
|---|---|---|
| అంకె | = | ఎద్దు అరుపు |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

## పర్యాయపదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అధికం | – | ఎక్కువ, చాలా, మిక్కిలి | ప్రథమం | – | ఆది, ముఖ్యం, మొదలు |
| ఆకాశం | – | గగనం, అంబరం, నింగి | భాస్కరుడు | – | సూర్యుడు, రవి |
| ఆసక్తి | – | ఇష్టం, మక్కువ, ప్రీతి | బాల్యం | – | చిన్నతనం, శైశవం, పసితనం |
| కీడు | – | ఆపద, అపకారం, అశుభం | మేలిమి | – | స్వచ్ఛమైనది, మంచి, ఉత్తమం |
| క్లేశం | – | కష్టం, బాధ | లెస్స | – | మంచి, బాగు |
| ఖ్యాతి | – | కీర్తి, ప్రసిద్ధి | లేమ | – | స్త్రీ, వనిత, మహిళ |
| చేప | – | మీనం, మత్స్యం | విరుద్ధం | – | విరోధం, సరిపడనిది, ప్రతికూలం |
| జలం | – | నీరు, ఉదకం, సలిలం | వాంఛ | – | ఇష్టం, కోరిక, మక్కువ |
| ఠికాణా | – | ఆశ్రయం, ఉండేచోటు | వ్రాతము | – | సమూహం, శ్రేణి, గుంపు |
| దృష్టి | – | చూపు, వీక్షణం, లోచనం | వృషభం | – | ఎద్దు, ఆంబోతు, గిత్త |
| ధనం | – | సంపద, డబ్బు, నిధి | శ్రేయస్సు | – | మంచి, మేలు, హితం |
| ధరణి | – | భూమి, అవని, నేల | సతతం | – | ఎల్లప్పుడు, నిత్యం, నిరంతరం |
| నాగలి | – | పొలందున్నే పరికరం, హలం, అరక | సముద్రం | – | సాగరం, అంబుధి, జలధి |
| పర్వతం | – | కొండ, గుట్ట, గిరి | | | |

## నానార్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| కమ్మ | – | కాగితం, రుచిభేదం, చెవికి పెట్టుకొనే నగ | ప్రియం | – | స్నేహం, ఇష్టం |
| | | | భూతం | – | ప్రాణి, జరిగిపోయినది |
| కాపు | – | పాలికుడు, రక్షణ | మర్యాద | – | పొలిమేర, తీరం, సన్మానం |
| కొమ్మ | – | చెట్టు కొమ్మ, స్త్రీ | మిత్రుడు | – | స్నేహితుడు, సూర్యుడు |
| కోడె | – | కోడెదూడ, తరుణం | విభుడు | – | ప్రభువు, బ్రహ్మ, భర్త |
| క్షీరము | – | పాలు, నీరు, పాలపిట్ట | వృషభం | – | ఎద్దు, ఒకరాశి |
| తోయం | – | విధం, పరివారం, సమయం, బలం | సాధనము | – | సాధించుట, ఉపకరణము, ఉపాయం |
| ధర్మం | – | పుణ్యం, స్వభావం, న్యాయం | | | |
| నవ | – | తొమ్మిది, కొత్త | | | |

SCERT TELANGANA

## వ్యుత్పత్త్యర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అతిథి | – | తిథి నియమం లేకుండా భోజనానికి వచ్చేవాడు | పయోనిధి | – | నీటికి నిధివంటిది (సముద్రం) |
| | | | ఫణి | – | ఫణము (పడగ) కలది (పాము) |
| తనూభవుడు | – | తనువు నుండి పుట్టినవాడు (కొడుకు) | మయూరం | – | పాములను హింసించునది (నెమలి) |
| దాశరథి | – | దశరథుని కుమారుడు (శ్రీరాముడు) | భూపాలుడు | – | భూమిని పాలించేవాడు (రాజు) |
| ధరణి | – | సమస్తమును ధరించునది (భూమి) | వసుధ | – | సంపదలను ధరించేది (భూమి) |

## ప్రకృతి – వికృతి

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆర్య | – | అయ్య | పర్వం | – | పబ్బం |
| ఆసక్తి | – | ఆసత్తి | పింఛం | – | పింఛెం |
| కథ | – | కత | పుణ్యం | – | పున్నెం |
| కార్యం | – | కర్జం | పశువు | – | పసరం |
| కీర్తి | – | కీరితి | బంధము | – | బందము |
| గౌరవం | – | గారవం | బ్రహ్మ | – | బమ్మ |
| చిహ్నం | – | చిన్నె | భాష | – | బాస |
| జ్యోతి | – | జోతి | ముక్తా | – | ముత్తెము |
| దిశ | – | దెస | ముఖము | – | మొగము |
| దీపం | – | దివ్వె | మతి | – | మది |
| ధర్మం | – | దమ్మం | మర్యాద | – | మరియాద |
| దృష్టి | – | దిష్టి | విద్య | – | విద్దె |
| నాట్యం | – | నట్టువ | విషం | – | విసం |
| నిజం | – | నిక్కం | సముద్రం | – | సంద్రం |
| నిర్భయం | – | నిబ్బరం | స్నానం | – | తానం |
| పద్యము | – | పద్దెము | సుఖం | – | సుకం |
| పట్టణం | – | పట్నం | శక్తి | – | సత్తి |





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2018-19

SCERT TELANGANA